తాతలనాటి కథలు
రూ॥70/-
పేజీలు:64

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 220 | బుధవారం | 29-01-2025 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

తెలుగు రాష్ట్రాలలో... 'కుర్చీలాట!'

పోరాటాల్లో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిది

నక్సల్ అణిచివేతపై నేడు సిపిఐ సదస్సు

లోపలి పేజీల్లో

రాష్ట్ర ఆర్థిక మూలాలు దెబ్బతీసే

కుట్రలు తిప్పికొట్టాం

అక్రమ నిధులతో, తమ అనుచరులతో తెలంగాణపై విషప్రచారం

గత పాలకులు ప్రజల సొమ్మును కొల్లగొట్టి విదేశాలకు తరలించారు

మేము విదేశాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చాం

దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్‌రెడ్డి

ఓ ప్రతిపక్ష నాయకుడికి 'అటెన్షన్ సీకింగ్ డిజార్డర్ వ్యాధి' అంటూ ఎద్దేవా

ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం

12

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ,హైదరాబాద్,ప్రభుత్వంపైన అపోహాలను, అనుమానాలను సృష్టిస్తూ, అక్రమ నిధులతో కొందరు తమ అనుచరులతో విష ప్రచారం చేసి, తెలంగాణ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలన్న కుట్రలను తిప్పికొట్టామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై విశ్వాసంతో అంతర్జాతీయ దిగ్గజాలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావడాన్ని కొందరు జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ, ప్రజల సొమ్మును కొల్లగొట్టి విదేశాలకు తరలించారని, ఇక్కడి డబ్బులను తీసుకెళ్లి, లండన్‌లో పెట్టుబడులు పెట్టారని విమర్శించారు. తాము మాత్రం విదేశీ, ఇతర రాష్ట్రాలకు చెందిన సంస్థల నుంచి తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించాలని,తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయనే తాము దావోస్‌కు వెళ్లామని సిఎం వివరించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎంరేవంత్ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడులు తీసుకురావడంలో తాము విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారని, కానీ తాము గొప్పగా పెట్టుబడులు సాధించామనే అసూయతోనే వారి కడుపు మండుతుందని చెప్పారు.ప్రతిపక్షంలోని ఒక నాయకునికి 'అటెన్షన్ సీకింగ్ డిజార్డర్ వ్యాధి'తో బాధపడుతున్నారని కెటిఆర్‌నుద్దేశించి సిఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఈస్థాయిలో పెట్టుబడులు తరువాయి 2లో

నాలుగు రెట్లు పెరిగిన పెట్టుబడులు

మంత్రి శ్రీధర్ బాబు

దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించామని పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ప్రజలకు, యువతకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై అంశాలపైన దృష్టి పెట్టామన్నారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామని, హైదరాబాద్ అంటేనే, బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని వివరించారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 2022–23లో గత ప్రభుత్వం ర. 20వేల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తే, తాము ఆ మరుసటి సంవత్సరం రూ.40వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామన్నారు. గత ఏడాదిలో వచ్చిన 18 ప్రాజెక్ట్‌లలో పది నిర్మాణ దశలోఉన్నాయని, మరో ఏడు అతి త్వరలోనే రానున్నాయని వివరించారు.

హైదరాబాద్ శివారులో..

2 ఐటి పార్కులు

హైటెక్ సిటీ తరహాలో కొత్తగా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం

ఐటి ఉద్యోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

రూ.100కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ శివారులలో కొత్తగా రెండు ఐటి పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ' సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఐటి రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని, అందుకే హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి?, నగర శివారులోని ఏ ప్రాంతాల్లో ఇందుకు అనుకూలమో సంబంధిత అధికార యంత్రాంగం అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఐటి పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, రవాణా సౌకర్యాలు కల్పిస్తామని, ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామని, ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటీ వరకు ప్రత్యేక పాలసీ అంటూ ఏదీ లేదని, తద్వారా పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రభుత్వం ప్రత్యేక పాలసీని రూపొందించాలని నిర్ణయించామని తెలిపారు. ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తామన్నారు. పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన సంస్థలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహకరిస్తామని, రాబోయే అయిదేళ్లలో ఈ సంస్థ 900 తరువాయి 2లో

31 నుంచి పార్లమెంట్

బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం (31న) ప్రారంభం కానున్నాయి. ముందుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చను లోక్‌సభ, రాజ్యసభ సోమవారం (ఫిబ్రవరి 3న) చేపట్టనున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం సాధారణ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం తరువాత కొద్ది సేపటికి శుక్రవారం లోక్‌సభ, రాజ్యసభ తిరిగి సమావేశం అయినప్పుడు ఆర్థిక శాఖ మంత్రి ఆర్థిక సర్వేను సమర్పిస్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు లోక్‌సభ తాత్కాలికంగా రెండు రోజులు (3, 4 తేదీలను) కేటాయించింది. ఆ చర్చకు రాజ్యసభ మూడు రోజులు కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోడీ 6న రాజ్యసభలో తరువాయి 2లో

ఎసిబికి చిక్కిన ఖాకీలు

రూ.70వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

ప్రజాపక్షం/తిరుమలగిరి

అవినీతి అక్రమాలకు అలవాటుపడ్డ ఆ ఖాకీలు రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి వలకు చిక్కిన వైనం మంగళవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా వడ్డేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ఈనెల 12న పిడిఎస్ బియ్యం డిసిఎంలో తరలిస్తుండగా తరువాయి 2లో

ఆమరణ నిరాహారదీక్ష విరమించను!

కేంద్రానికి పంజాబ్ రైతునేత డల్లేవాల్ హెచ్చరిక

ఫిబ్రవరి 12న రైతులందరూ నిరసన స్థలానికి తరలిరావాలని పిలుపు

ఛండీగఢ్ : రైతుల ఆందోళన ఉధృతి నానాటికీ తీవ్రరూపం దాలుస్తోంది. సద్దుమణిగే పరిస్థితి కానరావడంలేదు. పంజాబ్ రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ డల్లేవాల్ మంగవారం ఇక్కడ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టబద్ధమైన హామీ సహా పలు డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించేంతవరకూ తాను ఆమరణ నిరాహారదీక్షను ఎట్టిపరిస్థితుల్లోనూ విరమించే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. ఖనౌరీ నిరసన తరువాయి 2లో

శ్రీహరికోట నుండి నేడు

ఇస్రో 100వ అంతరిక్ష ప్రయోగం

శ్రీహరికోట : శ్రీహరికోట వేదిక నుండి చరిత్రాత్మకమైన 100వ ప్రయోగానికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సిద్ధమైంది. బుధవారం సాయంత్రం 6.23 గంటలకు ఎన్‌విఎస్–02 ఉపగ్రహాన్ని నిర్ణీత ప్రకారం జిఎస్‌ఎల్‌వి వాహకనౌక మోసుకువెళుతుంది. ఈ ఉపగ్రహ ప్రయోగానికి 27.30 గంటల కౌంట్‌డౌన్ మంగళవారంనాడు ప్రారంభమైంది. 2,250 కేజీలు బరువుగల ఎన్‌విఎస్–02 ఉపగ్రహాన్ని యు.ఆర్. ఉపగ్రహ కేంద్రం అభివృద్ధి చేసింది. ఈ ఉపగ్రహం ద్వారా భూమ్మీద ఉన్న జీవరాశుల కదలికలను కచ్చితత్వంతో చూడటం, గగనతల, సముద్రతలంపై వాణిజ్య వాహనాల కదలికలను గమనించడం, వ్యవసాయ పరిస్థితులను ఖచ్చితత్వంతో అంచనావేసేందుకు, నౌకాల నిర్వహణకు, మొబైల్ ద్వారా సరైన స్థలాలను గుర్తించేందుకు, ఉపగ్రహాలను నిర్ణయాత్మక కక్ష్యలో ఉంచేందుకు, ఇంటర్నెట్ ఆధారిత అప్లికేషన్లకు, అత్యవసర, కాలనియత సేవలకు తరువాయి 2లో

బిఆర్ఎస్ హయాంలో

సాగేతరాలకూ 'బంధు'

కోల్డ్ స్టోరేజీలు, ఫంక్షన్‌హాల్‌లకు పెట్టుబడి సాయం

వరంగల్‌లో రూ.168 కోట్లు వారి ఖాతాల్లోకే

అధికారుల సర్వేలో వెల్లడైన వాస్తవాలు

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

సాగుభూమలకు మాత్రమే కాదు సాగేతర భూములకూ రైతు బంధు ఇచ్చారు. గుట్టలు, చెట్లకే కాదు కోల్డ్ స్టోరేజ్ లు, ఫంక్షన్ హాల్ లకు పెట్టుబడి సాయం అందింది. అవన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు బంధు పేరుతో సాగిన లీలలు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగేతర భూములకు సైతం రూ.167.79 కోట్లను అప్పనంగా చెల్లించింది గత ప్రభుత్వం. రైతులకు పెట్టుబడి సాయం కింద వారిని ఆదుకునేందుకు గత ప్రభుత్వం 2018లో రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది తెలిసిందే. పథకం మంచిదే అయినా అమలులో చోటు చేసుకున్న అవకతవల వల్ల ప్రజాధనం దారుణంగా దుర్వినియోగం అయినట్టు గత వారం రోజుల క్రితం ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఈ పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తరువాయి 2లో

స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే

రైతు భరోసా బంద్

కెసిఆర్ కంటే రెట్టింపు ఇస్తామని రేవంత్ మాటతప్పారు

నల్లగొండలో ఐటి టవర్ కళతప్పింది

వరిసాగులో నెంబర్‌వన్‌గా నల్లగొండ.. కెసిఆర్ ఘనతే

రైతు మహాధర్నాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి

వ్యవసాయం చేస్తే దండుగనే రోజుల నుంచి వ్యవసాయం చేస్తే పండుగ అనే విధంగా రైతులకు పెట్టుబడి సాయం రైతుబంధు ఇచ్చిన కెసిఆర్‌కు రెట్టింపు రైతు భరోసా ఇస్తామని అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారు, రైతులను నిలువునా మోసం చేశారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ చేపట్టిన రైతు మహాధర్నాకు కెటిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నల్లగొండలో బిఆర్ఎస్ జోష్ చూస్తుంటే సంతోషంగా ఉంది. మా ప్రభుత్వం హయాంలో నల్లగొండలో నిర్మించిన ఐటి టవర్ కళ తప్పింది. తాగుబోతులకు అడ్డాగా తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ భారత దేశానికి నంబర్ వన్ అయితే కృష్ణ, తరువాయి 2లో

భారత మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు

శ్రీలంక రాయబారికి సమన్లు

న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు జరపడంపై విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు మత్స్యకారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ శ్రీలంక రాయబారికి భారత్ సమన్లు జారీ చేసింది. అటు కొలంబోలోని భారత హైకమిషన్ కూడా ఈ విషయాన్ని శ్రీలంక విదేశాంగశాఖ ముందు లేవనెత్తినట్లు తెలిపింది. మంగళవారం తెల్లవారుజామున భారత్‌కు చెందిన 13 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లారు. వారు డెఫ్ (నెడున్ దీవి) ద్వీపం సమీపంలోని అంతర్జాతీయ సముద్ర జలాల సరిహద్దును దాటగానే శ్రీలంక నౌకాదళం చుట్టుముట్టి అరెస్టు చేసేందుకు యత్నించింది. ఈ క్రమంలో తప్పించుకునేందుకు యత్నించిన తరువాయి 12లో

ఢిల్లీ మద్యం విధానంలో

భారీ అవినీతి

ఎన్నికల ప్రచార బహిరంగసభలో కేజ్రీవాల్ సర్కార్‌పై రాహుల్‌గాంధీ ధ్వజం

న్యూఢిల్లీ : అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్ర మద్యం విధానంలో అతిపెద్ద అవినీతి జరిగిందని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విమర్శించారు. న్యూఢిల్లీలోని పత్‌పర్‌గంజ్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ పనితీరుతోపాటు బిజెపి విధానాలను కూడా ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు పార్టీలపై రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం నేడు భయ–ద్వేషాలతో నిండిపోయిందనీ, అలాంటి దేశాన్ని ప్రజలు కోరుకోవడంలేదన్నారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాటం కొనసాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. మీడియా ప్రజల సమస్యలు చూపించడంలేదనీ, అంబానీ ఇంట్లో పెళ్ళి వేడుకలను చూపించడానికే మీడియా ఉత్సాహం చూపిస్తోందనీ విమర్శించారు. ''దేశంలో యువకులకు ఉద్యోగాలు లేవు, ఢిల్లీలో గాలి కూడా పీల్చుకోలేక పోతున్నాం, కానీ మీడియా మాత్రం ఈ విషయాలు చెప్పకుండా మోదీ ముఖాన్ని, అంబానీ ఇంట పెళ్ళివేడుకలను చూపిస్తోందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామనీ, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని చెప్పారు. రాజకీయాలను ప్రక్షాళనచేసి దోషరహితంగా తీర్చిదిద్దుతామని ప్రకటించి రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ భారీ తన పాలనలో మద్యం అవినీతి చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. అదేవిధంగా ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన మరోనాయకుడు, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను కూడా తీవ్రంగా దుయ్యబట్టారు. మద్యం అవినీతి రూపకల్పలో సిసోడియానే తరువాయి 12లో

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ

సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర మహాసభలో ఎన్నిక

ప్రజాపక్షం / హైదరాబాద్

సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో నాలుగు రోజుల పాటు జరిగిన సిపిఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభల్లో చివరి రోజైన మంగళవారం నాడు ఆయన ఎన్నిక జరిగింది. దళితవర్గానికి చెందిన జాన్ వెస్లీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అమరచింత ప్రాంతానికి చెందిన వారు. విద్యార్థి ఉద్యమం నుంచి ఎదిగిన ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుంచి పదేళ్ళు రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన తమ్మినేని వీరభద్రం ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా జి.నాగయ్య, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, టి.జ్యోతి, మల్లు లక్ష్మి , ఎం.డి.అబ్బాస్, చుక్క రాములు, పాలడుగు భాస్కర్, టి.సాగర్, పి.ప్రభాకర్, బి.రవికుమార్, నున్నా నాగేశ్వరరావు, ఎం.డి. జహంగీర్ లను మహాసభ ఎన్నుకుంది. మొత్తం 60 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికైంది.

కాంగో నగరం గోమా నుండి లక్షలమంది వలస

ఎం–23 దాడుల్లో 17 మంది మృతి

గోమా : డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో మరోసారి ఎం–23 (మార్చి 23 ఉద్యమ తిరుగుబాటుదారులు) రెచ్చిపోయి దాడులు ప్రారంభించి గోమా నగరాన్ని స్వాధీనం చేసుకోవడంతో యుద్ధ వాతావరణం ఏర్పడింది. రువాండాకు సరిహద్దుల్లో ఉన్న తూర్పు డి.ఆర్.కాంగోలోని గోమానగరంలో 17మందిని రెబల్స్ హతమార్చారు. ఈ దాడుల్లో మరో 370 మంది గాయపడ్డారు. 20 లక్షలమంది జనాభాగల గోమా నగరం నుండి లక్షలాదిమంది ప్రజలు రెబల్స్ భయంతో ఇళ్ళు వదలిపోతున్నారు. గోమా నగరం తమ అదుపులో ఉందని, కాంగో ప్రభుత్వ సైన్యం లొంగిపోవాలని ఎం–23 రెబల్స్ ఒక తుది హెచ్చరిక జారీ చేశారు. ఎం–23 రెబల్స్‌కు రువాండా ప్రభుత్వ సైన్యం మద్దతు ఇస్తున్నది. దీంతో కాంగో ప్రభుత్వ సైన్యానికి చాలాపెద్ద దెబ్బ తగిలింది. అంతర్జాతీయ మీడియా సమాచారం ప్రకారం, కాంగోకు చెందిన ప్రభుత్వ సైనిక బలగాల్లో చాలా మంది ఎం–23 రెబల్ గ్రూపునకు లొంగిపోయారు. గోమా నగరంలో 80 శాతాన్ని రెబల్స్ స్వాధీనం చేసుకున్నారని కాంగో గ్రామీణాభివృద్ధి మంత్రి ముహిందో ఎన్‌జాంగీ కూడా ధృవీకరించారు. ఒకవైపు పశ్చిమాసియాలో గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక గూడు చెదిరి వలసవెళ్ళిన లక్షలాదిమంది పాలస్తీనియన్లు తిరిగి గాజాకు చేరుకుంటున్న తరుణంలో గోమాలో లక్షలాదిమంది ప్రజలు ఎం–23 రెబల్స్‌కు భయపడి ఇళ్ళువదలి వెళ్ళిపోతున్న పరిణామం సంభవించింది. డి.ఆర్.కాంగోలో ఏర్పడిన సంక్షోభ పరిస్థితులపై ఐక్యరాజ్య సమితి భద్రతామండలి ఒకవైపు అంత్యవసర సమావేశం నిర్వహించగా, మరోవైపు ఆఫ్రికన్ శాంతి–ఐక్యతా మండలి కూడా అత్యవసర సమావేశం నిర్వహించింది. చారిత్రకంగా వెనుదిరిగి చూస్తే డి.ఆర్.కాంగోకు పొరుగున ఉన్న రువాండాలోని మూడు కీలకమైన జాతుల్లో తీవ్ర అణచివేతకు గురైన ''టుట్సీ'' తెగలవారు 1959–62 మధ్యకాలంలో రాజ్యాధికారాన్ని కోల్పోయారు. హుటు తెగలు టుట్సీ, త్వా తెగలవారిని ఊచకోత కోసి రాజ్యాధికారం చేజిక్కించుకున్నారు. దాంతో లక్షలాదిమంది టుట్సీ తెగలవారు ప్రధానంగా కాంగో, బురుండీ, ఉగాండా, టాంజానియా వంటి పొరుగుదేశాలకు వెళ్ళి స్థిరపడ్డారు. వీరిలో ఉగాండాలో స్థిరపడిన టుట్సీ తెగలవారు ''రువాంగా పేట్రియాట్రిక్ ఫ్రంట్'' ఏర్పాటు చేసి పోరాటం ప్రారంభించారు. అప్పటినుండీ ఈ పోరాటం అనేక మలుపులు తీసుకుంటూ సరికొత్త ఆలోచనలతో అనంతంగా కొనసాగుతున్నది. అందులో భాగంగానే ప్రస్తుత రువాండా ప్రభుత్వ సహాయంతో ఆనాటి టుట్సీ తెగలకు చెందిన ఈనాటి ఎం–23 గ్రూపు కాంగోలో అనేక ప్రాంతాలను ఆక్రమించుకుంటున్నది. ఈ పోరు కొనసాగింపులో భాగంగా కాంగోలోని గోమా ప్రధాన నగరాన్ని స్వాధీనం చేసుకుంది. ఎం–23 తిరుగుబాటు గ్రూపునకు రువాండా ప్రభుత్వం మద్దతు ఇచ్చి రెచ్చగొడుతోందని, తమ దేశంలో కల్లోలం సృష్టిస్తోందని పేర్కొంటూ డి.ఆర్.కాంగో ప్రభుత్వం రువాండాతో ఇటీవల సంబంధాలు తెంచుకుంది. ఎం–23 గ్రూపునకు రువాండాదేశ ప్రత్యక్ష మద్దతు ఉందని ఐక్యరాజ్యసమితి కూడా సాక్ష్యాలు చూపించి విమర్శించింది.

రష్యాలో లెనిన్‌గ్రాడ్ ముట్టడి 81వ విముక్తి ఉత్సవం

10 లక్షలమందిని పొట్టనపెట్టుకున్న నాజీలు

సెయింట్ పీటర్స్‌బర్గ్ : రష్యాలో ఒకనాటి సెయింట్ పీటర్స్ బర్గ్ నగరం నాజీ జర్మనీ సైనికమూకల చెర నుండి బయటపడిన 81వ విముక్తి దినోత్సవం రష్యాలో ఘనంగా జరిగింది. ఈనాడు లెనిన్‌గ్రాడ్‌గా పిలుస్తున్న రష్యా నగరం సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను రెండవ ప్రపంచ యుద్ధకాలంలో హిట్లర్ సైన్యాలు స్వాధీనం చేసుకున్నాయి. జనవరి 27వ తేదీన ఆ నగరం తిరిగి విముక్తి పొందింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ సమక్షంలో మరణించిన అమరవీరులకు లెనిన్‌గ్రాడ్‌లోని సైనికుల స్మారకకేంద్రంవద్ద ఘన నివాళులు అర్పించారు. పెద్దసంఖ్యలో సైనికులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలను నిర్వహించారు. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో రష్యాపై దాడిచేసిన నాజీ సైనికులు లెనిన్‌గ్రాడ్‌ను స్వాధీనం చేసుకుని 872 రోజులపాటు (రెండున్నర సంవత్సరాలు) తమ అధీనంలో ఉంచుకున్నారు. ఆహారం లేక ఆనాటి సెయింట్ పీటర్స్‌బర్గ్ ప్రజలు నాజీలకు లొంగిపోకుండా చెప్పులను ఉడకబెట్టుకుని తిని బతికారని అనేక కథనాలు వ్యాప్తిలో ఉన్నాయి. యుద్ధంలో జర్మనీని రష్యా ఓడించడంతో లెనిన్‌గ్రాడ్ నాజీ సైనికుల నుండి విముక్తి పొందింది. 1941 సెప్టెంబరు 8న నాజీలు సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను ఆక్రమించగా తిరిగి 1944 జనవరి 27న ఆ నగరానికి వారి చెర నుండి విముక్తి కలిగింది. ఈ రెండున్నరేళ్ళకాలంలో ఆకలితో అలమటించి సుమారు 10 లక్షలమంది ఆ నగరంలోని ప్రజలు మరణించారు. సాటి మనుషులను కూడా చంపుకుని తిన్నారన్న కారణంతో 2000మంది ఆనాడు శిక్షలు అనుభవించారు. అనేకమంది రహస్యంగా ఆ నగరం నుండి పారిపోయారు. ఈ సందర్భంగా గవర్నర్ అలెగ్జాండర్ బెగలోవ్ ఆన్‌లైన్ ద్వారా తన సందేశం ఇస్తూ ఆనాటి ప్రజలకు, మరణించిన సైనికులకు నివాళులు అర్పించారు.

అమెరికా కృత్రిమ మేధ పరిశ్రమకు చైనా బిగ్ షాక్

అతి తక్కువ ధరకే స్టార్టప్ 'డీప్‌సీక్' సేవలు

జాగ్రత్తపడాలని హెచ్చరించిన ట్రంప్

వాషింగ్టన్ : చైనా స్టార్టప్ కంపెనీ ఆవిష్కరించిన అతి తక్కువ ధరకే కృత్రిమ మేధ అంకురసంస్థ ''డీప్‌సీక్'' కొత్త మోడల్‌ను ను అందుబాటులోకి తెచ్చిన తర్వాత మంగళవారంనాడు మరో అడ్వాన్స్‌డ్ మల్టీ మోడల్ డీప్‌సీక్–ఆర్ 1 ను అందుబాటులోకి తెచ్చింది. కృత్రిమ మేధ పరిశ్రమలో ఈ అంకుర సంస్థ ఈనెల 20వ తేదీన చైనా అంకురసంస్థ డీప్‌సీక్ తెచ్చిన ఎఐ మోడల్ వి 3 కంటే అప్ డేటెడ్ మోడల్ జానస్ కంటే జానస్ ప్రో అతి తక్కువ ధరకే సేవలు అందించేందుకు సిద్ధపడింది. దీంతో టెక్‌స్టాక్స్ కుదేలవుతున్నాయి. అమెరికా బహుళజాతి సంస్థ ఎన్‌విడియా చిప్ మేకర్ సప్లయి చైన్ 500 బిలియన్ డాలర్ల మేరకు మార్కెట్ విలువను కోల్పోయింది. దీంతో ఆ కంపెనీ ఒక ప్రకటన చేస్తూ 'డీప్ సీక్'కు దీటుగా భవిష్యత్‌లో మరిన్ని సమర్థవంతమైన నమూనా చిప్‌లను అందుబాటులోకి తెస్తామని పేర్కొంది. ఈ ఆర్1 కొత్త మోడల్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతి పరుస్తోందని, ఒకరకంగా ఉచితంగా కృత్రిమ మేధ సేవలు అందించబూనడం ఆశ్చర్యం కలిగిస్తోందనీ ఓపెన్ ఎఐ అధినేత శామ్ అల్ట్‌మన్ కూడా అన్నారు. తాము కూడా గట్టి పోటీ ఇచ్చేందుకు కృత్రిమ మేధ రంగంలో కొత్త ఆవిష్కరణలకు తెరతీస్తామన్నారు. అదేవిధంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా ఈ ''డీప్‌సీక్'' అంకురసంస్థ విడుదల చేసిన నమూనాలపై తీవ్రంగా స్పందించారు. టెక్ మార్కెట్‌లో అతి తక్కువ ధరకు శరవేగమైన ఎ ఐ సేవలు అందించేందుకు చైనా అంకుర సంస్థ ముందుకు రావడం ఆహ్వానించదగినదే అనీ, ఐతే అమెరికా సాంకేతిక కంపెనీలకు ఒక మేల్కొలుపు కావాలని హెచ్చరించారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఈ డీప్‌సీక్ మోడల్స్ గురించే చర్చ కొనసాగుతోంది. ఓపెన్ ఎఐ, చాట్ జిపిటి, గూగుల్ జెమినీ సహా ఇతర కంపెనీలకు చైనా అంకుర సంస్థ ''డీప్ సీక్'' పెద్ద సవాలుగా మారింది.

భావ ప్రకటనాస్వేచ్ఛపై పాక్ ఉక్కుపాదం!

దేశవ్యాప్తంగా మీడియా నిరసన ప్రదర్శనలు

ఇస్లామాబాద్ : ఎవరైనా కట్టుకథలు, తప్పుడు ప్రచారాలు చేస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.20 లక్షలు జరిమానా విధించాలని తీర్మానిస్తూ పాకిస్థాన్ పార్లమెంటు (ఎగువసభ) ఒక చట్టానికి కొత్త సవరణను ఆమోదించింది. పాకిస్థాన్ సైబర్ క్రైమ్ చట్టం ''పెకా–2016''కు కొత్త సవరణ తెచ్చింది. తప్పుడు ప్రచారం చేయడాన్ని పాకిస్థాన్ నేరంగా పరిగణించి అందుకు పార్లమెంటు తీర్మానం ద్వారా శిక్షను నిర్దేశించింది. ప్రివెన్షన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ క్రైమ్స్ సవరణ బిల్లు (పెకా)కు అదనంగా సెక్షన్ 26(ఎ)ను జోడించి తప్పుడు ప్రచారం చేయడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పాకిస్థాన్‌లో మీడియా,పత్రికారంగం తిరగబడింది. మంగళవారంనాడు మీడియారంగంలోనివారంతా నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సవరణను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది దేశంలో అసమ్మతిని, ప్రభుత్వ వ్యతిరేకతను, భావ ప్రకటనాస్వేచ్ఛను అణచివేయడమేనని మీడియా సంస్థలు విమర్శించాయి. అదేవిధంగా పిటిఐ పార్టీ కూడా ఈ బిల్లు ఆమోదాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. దేశంలో భావ ప్రకటనాస్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిందని అధికార కూటమిని విమర్శించింది. వారం రోజులుగా పాకిస్థాన్‌లో ఈ చట్ట సవరణపై మీడియా రంగం తీవ్ర విమర్శలు చేస్తోంది.

ఎసిబికి చిక్కిన ఖాకీలు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు పట్టుకున్నారు. డిసిఎంతో పాటు అతనిని అదుపులో తీసుకొని విచారణ పేరుతో క్రైం నెంబర్ 12/2025 నమోదు చేశారు. బిఎస్ఎస్ ఎస్ అండర్ సెక్షన్ 35 కింద నోటీసు మాత్రమే ఇచ్చి రిమాండ్ చేయకుండా ఉంచడానికి గానూ స్థానిక ఎస్ఐ సురేష్ అతడితో బేరానికి దిగాడు. కానిస్టేబుల్ నాగరాజును ముందు పెట్టి రూ.3లక్షల రూపాయలు డిమాండ్ చేయించి చివరకు రూ. 1లక్షల 40వేలకు బేరం కుదిరింది. మొదటి విడతగా రూ.30వేలు ఫోన్ పే ద్వారా సూర్యాపేట లక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ అకౌంట్‌కు బదిలి చేయించారు. మరో రోజు కానిస్టేబుల్ తన ఖాతాకు ఆన్ లైన్ ద్వారా రూ.10వేలు, మరోసారి రూ.30వేలు తీసుకున్నాడు. బాధితుడు ఎస్ఐ బ్యాంకు ఖాతాకు కూడా నేరుగా రూ.30వేలు బదిలీ చేయించుకున్నాడు. మిగతా రూ.30వేలు ఇవ్వాల్సి ఉండగా మంగళవారం ప్రత్యేక్షంగా అందిస్తుండగా ఎసిబి అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ నాగరాజులను అదుపులో తీసుకొని నాంపల్లి ఎసిబి కోర్టులో ప్రవేశ పెట్టన్నునట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్లకు

ఇసుక సరఫరాపై అధ్యయన కమిటీ

వారంలో విధివిధానాలతో నివేదిక సమర్పించాలి : సిఎం

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా చేసే విషయంలో అధ్యయనం చేసేందుకు అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ అధ్యయన కమిటీలో సభ్యులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, టిజి ఎండిసి మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్‌ను నియమించారు. 'ఇసుక అధ్యయన కమిటీ' వారంలోపు తమ అధ్యయనాన్ని పూర్తి చేసి, సమగ్ర విధివిధానాలతో నివేదిక సమర్పించాలని సిఎం ఆదేశించారు. 'ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా' విషయంలో గనుల శాఖపై హైదరాబాద్‌లోని సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు ఇసుక ఏవిధంగా సరఫరా చేయాలనే అంశంపైన సమగ్రంగా అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఏటా నిర్మాణాలు పెరుగుతున్నప్పటికీ ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఆశించినంత రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక అందడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరిగేలా చూడాలని సూచించారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపట్టాలని ఆదేశించారు. మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు ఎందుకు వసూళ్లు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, రెండు వారాల్లో నివేదికను సమర్పించాలని అధ్యయన కమిటీని ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్ పాల్గొన్నారు.

భరోసా బంద్

(మొదటి పేజీ తరువాయి)

గోదావరి, కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా చివరి మడి వరకు సాగు అందించి, తెలంగాణకు నల్లగొండ వరిసాగులో నెంబర్ వన్ చేసిన ఘనత మాజీముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధు ఆగిపోద్ది అన్నాము, అన్నట్లే జరిగింది. గత పార్లమెంట్ ఓట్లప్పుడు మాత్రమే ఒక్కసారి రైతు బంధు వేశాడు. మళ్ళీ ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయి అందుకే మళ్ళీ డబ్బులు వేస్తాం అని మాట మార్చారు. స్థానిక సంస్థలు ఎన్నికలు అయిపోగానే రైతు భరోసా బందు చేయడం ఖాయం అన్నారు. రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని కేవలం 40 శాతం మందికి మాత్రమే చేసి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు 15 వేలు భరోసా అని, ఇప్పుడు 12 వేలు ఇచ్చి మోసం చేస్తుండు. జనవరి 26 నుంచి మార్చి 31వరకు రైతుల ఖాతాలో టింగ్.. టింగ్‌మని డబ్బులు పడుతాయి అని చెపి ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క రైతుల ఖాతాలో డబ్బులు పడలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు ఎకరాకు రూ.17.500వేలు చొప్పున బాకీపడ్డారని, ఆ పూర్తి మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను నిలదీయడం కోసం నల్లగొండలో మహాధర్నా పెడితే అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో ఇప్పటికీ న్యాయస్థానం, ధర్మం బతుకుంది కాబట్టి నల్లగొండ మహాధర్నాకు అనుమతి ఇచ్చిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు.

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డితోనే మాపోటీ : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

రాష్ట్రం వచ్చాక కెసిఆర్ ప్రజల కోరిక మేరకు అధికారం చేపట్టారని, రైతులను రాజులను చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి బిఆర్ఎస్ చేస్తున్న పోరాటం నల్లగొండ జిల్లా చిల్లర రాజకీయ నాయకులతో కాదని హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ సిఎం రేవంత్ రెడ్డితోనే పోటీ అన్నారు. తెలంగాణలో కరెంట్ ధరల పెంపును ఒప్పుకోను అని చెప్పి కెసిఆర్ చంద్రబాబు ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కెసిఆర్‌కు రైతులే మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. అయినా భయపడం, సాయుధ పోరాట స్ఫూర్తితో రేవంత్ ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. ఈ మహాధర్న కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్రకుమార్, మాజీ మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్,మాజీ స్పీకర్ మధుసూదనాచారి, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి రమావత్ గాదరి కిషోర్ చిరుమర్తి లింగయ్య, ఎన్ భాస్కర్ రావు, పైళ్ల శేఖర్ రెడ్డి, నోముల భగత్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మధుసూదనాచారి. చాడ కిషన్ రెడ్డి, బండ నరేందర్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, భువనగిరి దేవేందర్, ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆ చర్చకు సమాధానం ఇస్తారు. బడ్జెట్ సమావేశాలు సాఫీగా సాగేలా చూసేందుకు పార్లమెంట్‌లోని రాజకీయ పార్టీల సభా నాయకుల సమావేశాన్ని గురువారం (30న) పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏర్పాటు చేశారు. బడ్జెట్ సెషన్ ప్రథమార్ధంలో 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొమ్మిది సమావేశాలుంటాయి. బడ్జెట్ ప్రతిపాదనల పరిశీలన నిమిత్తం పార్లమెంట్ 13న విరామం తీసుకుంటుంది. వివిధ మంత్రిత్వశాఖల బడ్జెట్ పద్దులపై చర్చించేందుకు, బడ్జెటరీ ప్రక్రియను పూర్తి చేసేందుకు పార్లమెంట్ తిరిగి మార్చి 10న సమావేశమవుతుంది. సమావేశాలు ఏప్రిల్ 4న ముగుస్తాయి. మొత్తం బడ్జెట్ సెషన్‌లో 27 సిట్టింగ్‌లు ఉంటాయి.

అంతరిక్ష ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉపగ్రహ సేవలను ఉపయోగించుకోవచ్చు. 50.9 మీటర్లు పొడుగు ఉన్న జిఎస్ఎల్‌వి–ఎఫ్ 15 ద్వారా దీనిపి పంపుతున్నారు. ఇంతకుముందు ఎన్‌విఎస్–01ను జిఎస్ఎల్‌వి–12 వాహకనౌక ద్వారా పంపారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఈనెల 13న బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న మొదటి ప్రయోగం ఇదే.

కుట్రలు తిప్పికొట్టాం

(మొదటి పేజీ తరువాయి)

రాలేదనే అక్కసుతో వారు ఉన్నారన్నారు. దుష్ప్రచారం చేసినప్పటికీ పెట్టుబడిదారులు తమపై పూర్తి విశ్వాసంతో ముందుకొచ్చారని, అనుమానాలను, అపోహలను, పటాపంచలు చేశారని తెలిపారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని ఆయన హితవు పలికారు.

ఆకర్షించిన 'ఎనర్జీ పాలసీ'

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎనర్జీ పాలసీతో పాటు, ప్రభుత్వ విధానాల కారణంగానే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చారని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దావోస్ పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, ఇది తమ ప్రభుత్వం సాధించిన కీలక విజయమని అన్నారు. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్‌కు వెళ్లామని,ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వంపై విశ్వాసంతో అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని, హైదరాబాద్ నగరాభివృద్ధి అందరిదని భావిస్తున్నందుకు సిఎం ధన్యవాదాలు తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదన్నారు. దావోస్ పర్యటన మరో సంవత్సరం వరకు పయోగపడుతుందని భవిష్యత్‌లో పెట్టుబులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఆలోచించే అవకాశాలు ఉంటాయని వివరించారు. ప్రపంచ పరిణామాలపై అవగాహన పెంచుకునేందుకు తమకు దావోస్ పర్యటన ఎంతగానో దోహపడిందన్నారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి, అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామని సిఎం భరోసనిచ్చారు. మనమందరమూ కలిసి కష్టపడితేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ పునర్‌నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సిఎం ధన్యవాదాలు తెలిపారు. దావోస్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వ వేదిక వద్దకే అంతర్జాతీయ సంస్థలు వచ్చి ఒప్పందం చేసుకున్నాయన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో 'సింగపూర్ ఐటిఇ'తో ఒప్పందం

సింగపూర్‌లో పదవ తరగతి చదివిన వారికి నైపుణ్యశిక్షణ ఇవ్వడంతో వారు ఎంతో నిష్ణాతులుగా మారుతున్నారని, ఇదే తరహా తెలంగాణ రాష్ట్రంలో కూడా నైపుణ్య శిక్షణ ఇచ్చేలా సింగపూర్‌లోని ఐటిఇతో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నదని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ పరస్పర ఒప్పందం ద్వారా అక్కడి విద్యార్థులు ఇక్కడికి, ఇక్కడి విద్యార్థులు అక్కడికి వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్లో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. విదేశీ, ఇతర రాష్ట్రాలకు చెందిన సంస్థల నుంచి తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించాలని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయనే తాము దావోస్‌కు వెళ్లామని వివరించారు. కానీ గత రాష్ట్ర ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టి విదేశాలకు తరలించారని, ఇక్కడి డబ్బులను తీసుకెళ్లి, వారి కోసం లండన్‌లో పెట్టుబడులు పెట్టారని, ప్రజల సొమ్మును కొల్లగొట్టి విదేశాలలో పెట్టుబడి పెట్టారని విమర్శించారు.

ఆ వ్యక్తి ఏడాదిన్నర క్రితం ఏం మాట్లాడారో అందరికీ తెలుసు...

ఫార్ములా ఈ కార్ రేసు విషయంలో తనపై ఫిర్యాదు చేసిన వ్యక్తి, బానీసమనసత్త్వం, ఆ ఆలోచన విధానం నుంచి ఏదో ఒక రోజు ఆ బానీస సంకెళ్లను తెంచుకోవాలని కోరుకుంటున్నానని సిఎం రేవంత్ రెడ్డి ప్రవీణ్‌కుమార్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర క్రితం ఆ వ్యక్తి (ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్) ఏం మాట్లాడారు?, ఇప్పుడు ఏం మాట్లాడారో వారు ఎవరి కోసం తాపత్రయ పడున్నారో.అందరూ చూస్తున్నారని, ఇలాంటి చర్యలతో అసలు విషయాన్ని పక్కదారి పట్టించాలనుకుంటే వారి భ్రమనే అని సిఎం ఎద్దేవా చేశారు. ప్రభుత్వ, ప్రజల సొమ్మును కొల్లగొట్టిన అంశాలపై కార్ రేస్‌లో కేసు నమోదైన విషయాన్ని సిఎం గుర్తు చేశారు.దావోస్ పెట్టుబుల విషయంలో శ్వేతపత్రం విడుదల చేయాలనడం అజ్ఞానానికి నిదర్శనమని కెటిఆర్‌ను ఉద్దేశించి సిఎం అన్నారు. శ్వేతపత్రం అంటే కూడా తెలియదా?అని ఎద్దేవా చేశారు. దావోస్ లో జరిగిన ఒప్పందాలపై తాము ఎప్పటికప్పుడు మీడియాకు పూర్తి వివరాలను వెల్లడించామని, కంపెనీ పేర్లను కూడా ప్రకటించామని వివరించారు. దీనిపైన నిజనిర్ధారణ కమిటీగా ఏర్పడి వాస్తవాలను తెలుసుకోవచ్చని సిఎం మీడియాను కోరారు.

చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణ

కరోనా తర్వాత చైనాకు ప్రత్యామ్నాయ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రం చైనాకు ప్రత్యామ్నాయ ప్రదేశమని, తమ వద్దకు రావాలని విదేశీ సంస్థలను కూడా తాము ఆహ్వానిస్తున్నామని సిఎం వివరించారు. పారిశ్రామిక వేత్తలు కూడా తమకు అనుకూలమైన వాతావరణం ఉన్న నగరాలవైపే చూస్తాయని అన్నారు.ఈ మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ధనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు తదితరులు

ఎరువుల పంపిణీలో..

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రబీ సీజన్‌కు సరిపోను ఎరువుల నిల్వలు ఉన్ననేపథ్యంలో ఎరువుల పంపిణీలో రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను అదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మార్క్ ఫెడ్, హాక్కా అధికారులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎరువుల సరఫరాలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు.

డిమాండుకు అనుగుణంగా ఎరువుల నిల్వలు ఉన్నాయని, పంపిణీలో జాగ్రత్త వహించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ వారు వివిధ జిల్లాలలో 76 కొనుగోలు కేంద్రాలకు గాను 21 కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, వాటి ద్వారా రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్ధతు ధర రూ.7550కి తమ కందిపంటను అమ్ముకోవాలని కోరారు. మార్క్‌ఫెడ్ ద్వారా 79,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణం జరిగిందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే అవసరమైన చోట గోదాములపై సౌరవిద్యుత్ ఉత్పత్తి ఏర్పాటుకి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ఎరువుల సరఫరా, అన్ని రకాల పంటల కొనుగోళ్లకు అవసరమైన అన్ని చర్యలు ముందస్తుగానే తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం చేపట్టే పనులకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. . రైతాంగ వృద్ధికి పాటుపడే ఎఫ్‌పిడిలను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అంతకు ముందు 42 కేంద్రాల ద్వారా 48133 మంది రైతుల నుండి 83075 మెట్రిక్ టన్నుల సోయాబీన్, 14 కేంద్రాల ద్వారా 1607 మంది రైతుల నుండి 990 మెట్రిక్ టన్నుల పెసళ్లను సేకరించడం జరిగిందని మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాసరెడ్డి మంత్రికి వివరించారు. అలాగే ప్రస్తుతం ఎన్ఎఎఫ్ఎఫ్‌డి, ఎన్‌సిసిఎఫ్ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా రాష్ట్రంలో కందుల కొనుగోలు చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. మార్కుఫెడ్ ద్వారా 903 ప్రాథమిక సహకార సంఘాలు 416 ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు 55 హాకా సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువుల సరఫరా నిరంతరంగా జరుగుతుందని తెలిపారు.

హాకా ఎండి చంద్ర శేఖర్ రెడ్డి ఈ సంవత్సరం సంస్థ తరఫున చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. దీంతో హాకా తమ కార్యకలాపాల పరిధిని పెంచాలని, వ్యవసాయశాఖ ద్వారా చేప్ట కార్యక్రమాలకు సంస్థ తరఫున తోడ్పాటు అందించాల్సిందిగా మంత్రి ఆదేశించారు. అవసరమైతే కొత్తగా సిబ్బందిని తీసుకొని, రైతాంగం సంక్షేమంలో భాగస్వాములు కావాలని సూచించారు. రెండు ప్రభుత్వరంగ సంస్థలు వాటి నిరర్థక ఆస్తులను వినియోగంలోకి తెచ్చేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. సంస్థల వృద్ధితో పాటు రైతాంగ సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయశాఖ సంచాలకులు గోపి, హాకా ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పోరాటాల్లో కమ్యూనిస్టుల పాత్ర..

ఎనలేనిది

కార్మికులకు, పేదలకు ఏకష్టం వచ్చినా గుర్తుకువచ్చేది ఎర్రజెండానే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి/షాబాద్ : భూమి, ఆకాశం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేవెళ్లలో మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చేవెళ్ళ నియోజకవర్గ స్థాయి జనరల్‌బాడీ సమావేశం ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కె.రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారిలతో కలిసి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ముందుగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో గాని, తెలంగాణ సాయుధ పోరాటం గాని.. ఇలా ఏ పోరాటం తీసుకున్నా కమ్యూనిస్టుల పాత్రలేని పోరాటం లేదని, ఈరోజు కార్మికుడికి ఏ కష్టం కలిగినా, పేదవాడికి కష్టం కలిగినా గుర్తొచ్చేది ఒక ఎర్రజెండా మాత్రమేనని, వారి కోసం పోరాటం చేసేది సైతం ఎర్రజెండానేనని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ చార్జీలు పెంచినా, నిత్యావసర సరుకులు ధరలు పెరిగినా, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగినా ఏ ప్రభుత్వమైనా సరే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారం చేకూర్చే చట్టాలకు వ్యతిరేకంగా, వివిధ సందర్భాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవిధంగా పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీయేనని కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. అధికారమే కావాలనుకుంటే ఎప్పుడో దేశాన్ని శాసించే వాళ్ళమని, కానీ మా లక్ష్యం అదికాదని, సోషలిస్టు సమాజం ఏర్పాటుకు ప్రజల్ని చైతన్యవంతం చేయడం, ప్రశ్నించే తత్వాన్ని ప్రజలకు అలవాటు చేయడం మా పాత్ర అని, మా పోరాటం దోపిడీ వ్యవస్థకు, వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, ఎం.ప్రభు లింగం, టి.రామకృష్ణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి సిపిఐ మండల కార్యదర్శులు సత్తిరెడ్డి, కె.శ్రీనివాస్, ఎన్.జంగయ్య, పి.సుధీర్, రైతు సంఘం నాయకుడు సుధాకర్ గౌడ్, ప్రజానాట్య మండలి నాయకుడు సుభాన్ రెడ్డి,మహిళా సంఘం జిల్లా కార్యవర్గ నిర్వాహక అధ్యక్షులు మంజుల, ఇన్సాబ్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు మక్బూల్, ఎఐటియుసి మండల అధ్యక్షుడు శివ, బిఎసి జిల్లా నాయకుడు ప్రభాకర్, గీత పనివారల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'బండి' వ్యాఖ్యలు సిగ్గుచేటు : సహదేవ్

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రజాకళాకారుడు గద్దర్‌కు పద్మభూషణ్ అవార్డు ఎలా ఇస్తారు అని బిజెపి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని ఆల్ ఇండియా దళితుల ఉద్యమ హక్కుల సమితి జాతీయ కౌన్సిల్ సభ్యుడు కె.సహదేవ్ అన్నారు. బిజెపి నేతలు ఒప్పుకోకపోయినా గద్దర్ పేరు చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. గద్దర్ ఒక రాష్ట్రానికి నాయకుడు కాదని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప కళాకారుడన్నారు. గద్దర్ తన పాటలు, మాటలతో సకల జనుల సమస్యలపై గళమెత్తి ప్రజలను ఎంతో చైతన్యపర్చారని, అలాంటి గొప్ప వ్యక్తి గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు గర్హనీయమన్నారు.

బండివి దిగజారుడు వ్యాఖ్యలు

టిపిసిసి మహేష్‌కుమార్

ప్రజాపక్షం/హైదరాబాద్ : కేంద్ర మంత్రి బండి సంజయ్ తన ఉనికి కోసం దిగజారి మాట్లాడుతున్నారని, ప్రజా గాయకుడు గద్దర్ త్యాగం గురించి మర్చిపోయి కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్‌ను కించపరచడమంటే ప్రతి ఒక్క ఉద్యమకారుడినీ కించపరిచినట్లేనని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ వామపక్ష భావజాలం గురించి మాట్లాడుతున్నారని, ఎంతోమంది కర సేవకులను కాల్చి చంపిన వారికి అవార్డు ఇచ్చారని, అలాంటి భావజాలం ఉన్న వారిని బిజెపిలో ఎంతో మందిని చేర్చుకున్నారని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన స్థాయికి తగినట్లు మాట్లాడాలన్నారు.

హుస్సేన్‌సాగర్ పడవ ప్రమాదంలో ఇద్దరి మృతి

చికిత్స పొందుతూ ఒకరు, సాగర్‌లో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాపక్షం/హైదరాబాద్ : హుస్సేన్‌సాగర్‌లో రెండు రోజుల క్రితం పడవలో చోటుచేసుకున్న బాణాసంచా పేలుళ్ల ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన రాజమండ్రికి చెందిన గణపతి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. అదే రోజు ప్రమాదం సంభవించిన సమయంలో ప్రాణాలు కాపాడుకోడానికి నీళ్లలో దూకి గల్లంతైన నాగారంకు చెందిన అజయ్ (25) మృదేహం లభించింది. వీరిద్దరూ మృత్యువాత పడగా, మరో ఆరుగురు వివిధ ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26న సాయంత్రం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్యాంక్ బండ్ సమీపంలోని పీపుల్స్ ప్లాజాలో భారత మాతకు హారతి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా రాత్రి సమయంలో బాణాసంచా కాలుస్తుండగా.. హుస్సేన్‌సాగర్‌లో టూరిజం శాఖకు చెందిన పడవల్లో బాణాసంచా కాల్చుతుండగా ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ బోటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గణపతి అనే వ్యక్తి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గణపతి ప్రమాదంలో 80 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరాడు. అయితే నీళ్లలో దూకిన అజయ్‌కి ఈత రాకపోవడంతో మృతి చెందాడు. అతని మృతదేహం నీటిపై తేలడంతో గుర్తించి బయటకు తీశారు. అయితే భారత మాతకు హారతి కార్యక్రమం కోసం పటాసులు కాల్చేందుకు గణపతి పలువురు యువకులతో పశ్చిమగోదావరి జిల్లా నుంచి వచ్చినట్లు తెలుస్తుంది.

గాయపడిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి: ఎఐటియుసి నేత వివిఎస్.బోస్

హుస్సేన్‌సాగర్ పడవ ప్రమాదంలో తీవ్ర కాలిన గాయాలకు గురైన బాధితులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్.బోస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాయపడి ఔట్‌పేషంట్‌గా ఆసుపత్రి నుంచి డిస్‌చార్జీ అయిన బాధితులను వివిఎస్.బోస్ పరామర్శించారు. ఘటన జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారికి ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న ఎలాంటి ఈవెంట్స్ అయినా వాటిలో ఫైర్ వర్క్స్ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని వివిఎస్.బోస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో సకాలంలో స్పందించి, పలువురు బాధితులను కాపాడిన మహేందర్ అనే కార్మికుడిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రానున్న బడ్జెట్‌లో గీత వృత్తిదారుల సంక్షేమానికి..

రూ.5వేల కోట్లు కేటాయించాలి

ప్రజాపక్షం/సరూర్‌నగర్ (హైదరాబాద్) : రానున్న బడ్జెట్‌లో గీత వృత్తిదారుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గీత పనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, వృత్తి పెన్షన్‌ను రూ.5వేలు చేయాలని, ఆర్థిక కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం బిసిలు, కల్లు గీత వృత్తిదారులకు ఆర్థిక సహకారం చేసే పథకాలను పునరుద్ధరించాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీలో గీత వృత్తిదారులకు ఆధునిక శిక్షణ, ఉపాధి కల్పనకు అవకాశాలు కల్పించాలని అన్నారు.

నాగోల్ కల్లు గీత సహకార సంఘం అధ్యక్షుడు, ప్రముఖ గౌడ సంఘం నాయకుడు రావుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం నాగోలులోని కాత్యాయని గార్డెన్‌లో జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొమ్మగాని ప్రభాకర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ 1957లో గీత పనివారల సంఘాన్ని మాజీ పార్లమెంటు సభ్యులు ధర్మ భిక్షం ప్రారంభించి, రాజకీయాలకు అతీతంగా గీత వృత్తిదారులను సంఘటితపరిచి సమస్యలపై పోరాటాలు చేసి, అనేక విజయాలు సాధించారని గుర్తు చేశారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ నాయకత్వంలో తాటి, ఈత వనం ఏర్పాటుకు జిఒ తీసుకువచ్చారని అన్నారు.

60 ఏండ్ల చరిత్రలో ఎన్నో ఉద్యమాలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాములు, జిల్లా కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, యట్టేశ్ గౌడ్, కట్ట ఈశ్వరయ్యగౌడ్, కొలను చంద్రశేఖర్ ఆజాద్, చెరుకు శ్రీనివాస్‌గౌడ్, జంగయ్యగౌడ్, బద్దం రామకృష్ణగౌడ్, కందికంటి శ్రీధర్‌గౌడ్, కొత్త మహేశ్, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పోటీ

సీట్ల కేటాయింపులో యువతకు అధిక ప్రాధాన్యం

పార్టీ ఆశయాలు, లక్ష్యాలపై విస్తృత ప్రచారం

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ వెల్లడి

ప్రజాపక్షం/ఖైరతాబాద్ (హైదరాబాద్): త్వరలో జరిగే గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ తరఫున అభ్యర్థులను పోటీలో దింపుతామని పార్టీ (టిపిఆర్‌పి) రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ తెలిపారు. యువత రాజకీయాల్లోకి వస్తేనే అవినీతి లేని ప్రభుత్వం సాధ్యమవుతుందని, టికెట్ల కేటాయింపులో తమ పార్టీ వారికే అధిక ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో పార్టీ ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు, 5817 ఎంపిటిసి స్థానాలకు, 539 జడ్‌పిటిసి స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో కూడా తమ పార్టీ బరిలో ఉంటుందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, 2028లో అధికారం కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు ఆయన తెలిపారు. పార్టీ బలోపేతానికి గ్రామ, మండల, జిల్లా స్థాయి, రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కమిటీలలో కూడా యువతకే ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే జిల్లా స్థాయిలలో సమావేశాలు ఏర్పాటుచేసి, తమ పార్టీ ఆశయాలు, లక్ష్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్‌ను, రాష్ట్రాన్ని అవినీతి, కుంభకోణాలలో ముంచిన బిఆర్ఎస్‌ను, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడించి.. సామాజిక తెలంగాణ సాధించడమే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో పార్టీ ప్రతినిధులు చెరుకూరి రత్నరాజు, దాసరి శ్యామ్‌రావు, మేకల సారయ్య, ఉప్పుగల్ల సోమన్న, మీదింటి సురేందర్, భక్తుల ఉదయ్‌కుమార్, కె.ఎన్.స్వామి ఇమ్మాన్యుయేల్, జి.సామేల్, కమ్మం స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

'వాగ్దేవి'లో బి ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య

చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సమాచారం

మరణం వెనుక మిస్టరీ ఏమైనా ఉందా అనే అనుమానాలు

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : హనుమకొండ నయీంనగర్ "వాగ్దేవి"లో బి ఫార్మసీ చదువుతున్న విద్యార్థిని జనవరి 26వ తేదీ (రిపబ్లిక్ డే)న ఫార్మసీ హాస్టల్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాశాల యాజమాన్యం మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు ప్రచారం సాగుతోంది. మృతురాలు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన సాయిచంద్రిక అనే విద్యార్థినిగా తెలుస్తోంది. విషయం బయటకు పొక్కడంతో విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళనకు దిగాయి. మెడికవర్ ఆసుపత్రిలో విషయం సేకరించేందుకు మీడియా ప్రయత్నం చేయగా మీడియాను అనుమతించకుండా అడ్డుకునేందుకు ప్రయత్నం చేయడం అనుమానాలకు తావిస్తోంది. కళాశాల యాజమాన్యం ఇట్టి ఘటనను గుట్టుగా ఉంచేందుకు ప్రయత్నాలు, మంతనాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మరణం వెనుక మిస్టరీ..!?

బి ఫార్మసీ చదువుతున్న విద్యార్థిని కళాశాల హాస్టల్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సమగ్రమైన విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు. నగరంలో ఇలాంటి ఘటనలు పలు సందర్భాల్లో చోటుచేసుకోవడం పట్ల పలువురు కలవరపడుతున్నారు. సాయిచంద్రిక అనే విద్యార్థి మరణం వెనుక మిస్టరీ ఏమైనా ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అసలు విషయం బట్టబయలు చేసేలా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

కళాశాల ముందు వివిధ విద్యార్థి సంఘాల ధర్నా

చనిపోయిన సాయిచంద్రిక కుటుంబానికి న్యాయం చేయాలని కళాశాల ముందు వివిధ విద్యార్థి సంఘాల ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దేవేందర్ రెడ్డిని అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. వాగ్దేవి విద్యా సంస్థలను మూసివేయాలని కళాశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ హనమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయదర్శి కాసరబోయిన రవితేజ, ఇతరులు పాల్గొన్నారు.

'నక్సలైట్ల పట్ల కేంద్ర ప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం – ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం'పై

నేడు సిపిఐ సదస్సు

ప్రజాపక్షం/హైదరాబాద్ : 'నక్సలైట్ల పట్ల కేంద్ర ప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం – ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సును ఈనెల 29న ఉదయం 11 గంటలకు హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ సదస్సుకు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, మాజీ ఎంఎల్‌సి ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్, కె.రామచంద్రమూర్తి, పాశం యాదగిరి, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజు, ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, వామపక్ష నాయకులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నారు.

ఫోన్ ట్యాపింగ్ నిందితుడు తిరుపతన్న విడుదల

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అదనపు ఎస్‌పి తిరుపతన్న మంగళవారం విడుదలయ్యాడు. తిరుపతన్నకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చంచల్‌గూడ జైలు అధికారులు అతన్ని విడుదల చేశారు. తిరుపతన్న పది నెలల నుంచి జైలులోనే ఉన్నాడు. నాంపల్లి కోర్టు, హైకోర్టు ఇతని బెయిల్ తిరస్కరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఇదే కేసులో నిందితులైన అదనపు ఎస్‌పి భుజంగరావు, మాజీ టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు, ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్‌రావులు ఇంకా చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగానే ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
ఎక్స్‌ట్రా ఆర్డినరి
పబ్లిషడ్ అథారిటీ

G2/1080/2024 Dt: 16.12.2024
Gaz. No. 45/2024

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII, (Declaration) రూడీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా **ఉప్పునుంతల** మండలములోని **తాడురు** గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 అచ్చంపేట బ్రాంచి కెనాల్ డి1 యొక్క మైనర్ 8ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.24 గుంటలు / సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **ప్యాకేజి నెం.30 అచ్చంపేట బ్రాంచి కెనాల్ డి1 యొక్క మైనర్ 8ఆర్** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ) యం.జి.ఎల్.ఐ.యన్.పి** నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ.లు 1.24 గు.** భూమి అచ్చంపేట బ్రాంచి కెనాల్ డి1 యొక్క మైనర్ 8ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ణారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము: తాడురు మండలం: ఉప్పునుంతల జిల్లా: నాగర్‌కర్నూల్

సం. క్ర.	సర్వే నెం./సబ్ డివిజన్ నెం./బ్లాక్ నెం./టౌన్ సర్వే నెం.	పట్టా/ఇనామ్/ఖాస్రా పహాణీ/ఆసామి/ఖరీదు పత్రం/ఆధీనపత్రం/పట్టా సర్టిఫికేట్ నెం.	విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు	సరిహద్దులు ఉ	సరిహద్దులు ద	సరిహద్దులు తూ	సరిహద్దులు ప	చెట్లు కొబ్బరి	చెట్లు ఈత	నిర్మాణములు ఇళ్ళు	నిర్మాణములు పశువుల కొట్టాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	81/2	పట్టా	మెట్ట	0.11	నంది సుధాకర్ తండ్రి కృష్ణయ్య (0.11)	361/3	82	81/1	359	లేవు	లేవు	లేవు	లేవు
					వెంకటయ్య తండ్రి (0.16) సతీష్ తండ్రి వెంకటయ్య (0.12) మాయని శ్రీను తండ్రి (0.03) పి.శ్రీను తండ్రి (0.07) జె.తిరుపతయ్య తండ్రి (0.15) వెంకటమ్మ భర్త శ్రీను యం.వెంకటయ్య తండ్రి నారాయణ చాపల శివలీల భర్త స్వామి యం.లక్ష్మ మ్మ భర్త వెంకటయ్య యం. వెంకటయ్య తండ్రి లింగయ్య పి.శ్యామలయ్య తండ్రి పి. మల్లయ్య కె.ఆంజనేయులు తండ్రి వెంకటయ్య	

ప్రజాపక్షం
బుధవారం, జనవరి 29

భారత్, చైనా : మరో ముందడుగు

చెదిరిన ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణలో భారత్, చైనా ప్రభుత్వాలు సరైన దిశలో మరో అడుగు ముందుకు వేశాయి. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి విక్రం మిస్రి, చైనా విదేశాంగశాఖ ఉపమంత్రి సన్ వీడాంగ్‌తో బీజింగ్‌లో జరిపిన సంభాషణల్లో పరస్పరం అపనమ్మకాలు విడనాడి పూర్తిస్థాయిలో సంబంధాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ రెండు ఆసియా మహాదేశాల మధ్య దౌత్య సంబంధాల వ్యవస్థాపన 75వ వార్షికోత్సవ సంవత్సరం ఇది. విదేశాంగమంత్రి వాంగ్ యి ని కూడా మిస్రి కలుసుకున్నారు. సరిహద్దు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి)పై సైనిక మోహరింపు ముగిసిన మూడు నెలల తదుపరి భారత్, చైనాలు – ఇరుదేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు, వీసాలు, ప్రజల మధ్య ఆదానప్రదానాలు, ఈ వేసవిలో మానస సరోవర్ యాత్రకు యాత్రికులను అనుమతించటం వంటి అంశాలపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని బీజింగ్ చర్చల్లో నిర్ణయించారు. గత సంవత్సరం అక్టోబర్‌లో కజాన్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ప్రెసిడెంట్ జిన్‌పింగ్ మధ్య అంగీకారం మేరకు ఇరుపక్షాలు భారత–చైనా ద్వైపాక్షిక సంబంధాల స్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఇరుదేశాల మధ్య నేరుగా విమానయాన సంబంధాలు, 2025 వేసవిలో మానస సరోవర్ తీర్థయాత్ర పునఃప్రారంభం కార్యక్రమాలను ముందుకుగొనిపోయేందుకు అధికారులు సమావేశమవుతారు. ఇరుదేశాలగుండా ప్రవహించే నదుల్లో జలవనరుల ప్రవాహ సమాచారం, ఇతర సహకారం గూర్చి నిపుణులు చర్చిస్తారు. దక్షిణ టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మించతలట్టిన అతి భారీ జలవిద్యుత్కేంద్రం మన ప్రభుత్వంలో ఆందోళనకు హేతువైన నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యత ఉంది.

> ఉభయ దేశాల మధ్య పరిఢవిల్లిన స్నేహం, వాణిజ్య సంబంధాలు ఎంతగా దిగజారాయో, ఎందుకు దిగజారాయో గుర్తు చేసుకుంటే, ఇప్పుడు జరుగుతున్న పునరుద్ధరణ ప్రయత్నాల ప్రాధాన్యత అవగతమవుతుంది.

ఉభయ దేశాల మధ్య పరిఢవిల్లిన స్నేహం, వాణిజ్య సంబంధాలు ఎంతగా దిగజారాయో, ఎందుకు దిగజారాయో గుర్తు చేసుకుంటే, ఇప్పుడు జరుగుతున్న పునరుద్ధరణ ప్రయత్నాల ప్రాధాన్యత అవగతమవుతుంది. ప్రధాని మోదీ, ప్రెసిడెంట్ జిన్‌పింగ్ మధ్య 2018లో ఉహాన్(చైనా)లో, 2020లో మామల్లాపురం (తమిళనాడు–భారత్) రోజుల తరబడి ఇష్టాగోష్టి చర్చలు జరిగాయి. ఈ వ్యక్తిగత సంబంధాలు దేశాలమధ్య సంబంధాలను ఏ స్థాయికో తీసుకెళ్లాలి. కాని దురదృష్టం వెన్నంటినట్లు, 2020లో కోవిడ్ మహమ్మారి వ్యాప్తితో మానస సరోవర్ యాత్ర నిలుపు చేయబడింది. తర్వాత చైనా ప్రజావిముక్తి సైన్యం దళాలు లఢాక్ రీజియన్‌లో ఎల్ఒసిని అతిక్రమించి మన భూభాగంలో తిష్టవేశాయి. గల్వాన్‌లో ఎదురుపడిన గస్తీ సైనికుల మధ్య ముష్టియుద్ధంలో మన సైనికులు 20మంది మృతి చెందారు; కొందరు చైనీయులూ మరణించారు. ఈ సంఘటనల అనంతరం సరిహద్దు వెంట ఇరువైపులా సైనిక మోహరింపు పెరిగి ఎప్పుడు ఏమి జరుగుతుందా అనే ఉద్రిక్తత నెలకొంది. ఇరు ప్రభుత్వాలు కనబరిచిన సంయమనం, విజ్ఞత వల్ల సైనిక ఘర్షణ నివారించబడింది.

ఉచ్ఛస్థాయిలో సాగుతున్న వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. చైనా, ఇతర భూ సరిహద్దు దేశాలనుంచి వచ్చే పెట్టుబడి ప్రతిపాదనలకు హోంమంత్రిత్వశాఖ క్లియరెన్స్‌ను భారత ప్రభుత్వం విధించింది. వ్యాపార వీసాలు బంద్ అయినాయి. చైనీయుల టెలీకం కంపెనీలపై భారత్ దాడులు జరిపింది. భారత్‌కు ఫార్మస్యూటికల్ ఉపకరణలు (ఎపిఐలు), హైటెక్నాలజీ ఎగుమతులు, బదిలీలు, టన్నెల్ బోరింగ్ మెషిన్స్ వంటి ఎగుమతుల నిలుపుదల భారత్‌కు ఎంతో ఆందోళన కలిగించాయి. సరిహద్దు కమాండర్‌ల స్థాయిలో, విదేశాంగమంత్రులు, రక్షణమంత్రులు, ప్రత్యేక ప్రతినిధుల స్థాయిల్లో ఇరుదేశాల మధ్య పలు దఫాలు జరిగిన చర్చలు ఫలితమిచ్చాయి. మోదీ–జిన్‌పింగ్ బ్రిక్స్, జి.20 సమావేశాల సందర్భంలో సంభాషించుకున్నారు. అన్ని స్థాయిల్లో సంభాషణల యంత్రాంగాలను క్రియాశీలమొనర్చాలని ఇప్పుడు నిర్ణయించినందున, మోదీ–జిన్‌పింగ్ 'ఇష్టాగోష్టి' సమావేశం ఈ సంవత్సరంలో జరుగుతుందా? అనే చర్చ జరుగుతోంది.

అమెరికాలో 98.5 శాతం మంది వలసదారులేనా!

అసలైన అమెరికన్లు ఎవరు? అమెరికాలో మానవ మనుగడ ఎప్పుడు మొదలైంది? అమెరికాలో ఉన్న అందరూ వలసదారులేనా? ఇలాంటి విచిత్ర ప్రశ్నలు ఎన్నో పుట్టుకొస్తున్నాయి. గత 20,000 ఏండ్ల క్రితం వరకు అమెరికానో మ్యాన్స్ ల్యాండ్ లేదా మానవజాతి లేని ప్రదేశంగా ఉండేది. కొలంబస్ (క్రీ.శ 1451–1506)అమెరికాను కనుగొనక పూర్వమే దాదాపు 20,000 సంవత్సరాల క్రితం 'పాలియో ఇండియన్స్' అనే ఆదివాసీ ఆసియా తెగలు ఉత్తర అమెరికాను కనుగొని ఆ ప్రాంతాలను ఆక్రమించి జీవించడం ప్రారంభించారు. ఆసియా, సైబీరియా ప్రాంతాల నుంచి ఆదివాసీ లేదా గిరిజన తెగ లు ఉత్తర పసిఫిక్ తీర ప్రాంతాల నుంచి తమ సాధు జంతువుల మందలను తోలుకొని సైబీరియా, అలస్కా (ఆసియా, ఉత్తర అమెరికాలో మధ్య) మధ్య ఉన్న 'బెరింజియా' అనే భూ వారధి గుండా ఉత్తర అమెరికా ప్రాంతాలకు వలసవచ్చి అసలైన తొలితరం అమెరికన్లుగా మానవ మనుగడను ప్రారంభించారని చరిత్ర చెబుతున్నది. 20,000 ఏండ్ల క్రితం నుంచి 12,000 ఏండ్ల క్రితం వరకు ఆదివాసీ తెగలు ఉత్తర అమెరికాకు వలసలు రావడం కొనసాగిందని తెలుస్తున్నది.

'క్లోవిస్ తెగ'కు చెందిన తొలితరం ఒరిజినల్ అమెరికన్లు:

తొలితరం ఉత్తర అమెరికన్లను 'క్లోవిస్ తెగ' గా నామకరణం చేశారు. ఒరిజినల్ అమెరికన్లను 'స్వదేశీ', 'ఫస్ట్ నేషన్స్', 'స్వదేశీ అమెరికన్లు' లేదా 'అమెరికన్ ఇండియన్స్' అనే పేర్లతో కూడా పిలుస్తున్నారు. అసలైన అమెరికన్లు నేటికీ నవ్య అమెరికన్ సమాజానికి దూరంగా తమతమ గిరిజన అటవీ ప్రాంతాల్లో ఆనాటి ఆచార వ్యవహారాలతోనే జీవితాలు గడుపుతున్నారని, వీరే అసలైన లేదా ఒరిజినల్ అమెరికన్లు అని రుజువు చేయబడింది. ఒరిజినల్ అమెరికన్లు అయిన 'పాలియో ఇండియన్' స్వదేశీ తెగలో 'క్లోవిస్', 'ఫోల్సమ్' అనే ముఖ్య జాతులుగా కూడా పిలవడం జరిగింది.

నేటికీ అసలైన అమెరికన్లు 51లక్షలే ఉన్నారా !

ఇండియన్ అనే పదాన్ని క్రిస్టాఫర్ కొలంబస్ వాడాడని, 1492లో ఆసియా ప్రాంతాన్ని చేరాలనుకొని అమెరిలో కాలు మోపారని, అందువల్లనే అమెరికా అనే కొత్త ప్రపంచాన్ని కనుగొన్న వ్యక్తిగా కొలంబస్‌కు పేరుంది. నేటి నవ్య అమెరికాలోని 34కోట్ల జనాభాలో కేవలం దాదాపు 51లక్షల వరకు (1.5శాతం) మాత్రమే ఒరిజినల్ అమెరికన్లు (ఇండిజీనస్ పీపుల్) ఉన్నారు. వీరు నేటికీ ఆధునిక సమాజానికి దూరంగా గిరిజనులుగా తమ ప్రాచీన సరళిలోనే జీవితాలను గడుపుతున్నారు. దీనినిబట్టి నేటి అమెరికన్లలో 33.5కోట్లమంది వలసదారులే అని భావించాలి. నేటికీ అసలైన అమెరికన్లను ఆదివాసులు లేదా గిరిజన తెగలుగానే పిలవడం జరుగుతున్నది. కాలక్రమంలో గత కొన్ని శతాబ్దాలుగా అమెరికాకు జీవనభృతి వెతుక్కుంటూ వచ్చిన వలసదారుల్లో యూరోపియన్, ఏసియన్, లాటిన్ అమెరికన్, గుర్తింపులేని వలసదారులు అనేకులు అమెరికాలోకి ప్రవేశించి తామే అసలైన అమెరికన్లమని ఫోజులు కొట్టడం విచిత్రంగా ఉన్నది.

బ్రిటీష్ పాలనతో అమెరికాలో ఆంగ్ల భాష:

1600–1700కాలంలో బ్రిటీష్ రాజు అమెరికాలో 1607లో తొలి వర్జీనియా ఇంగ్లీష్ కాలనీని ఏర్పరచి, అలాంటివే మరో 12 కాలనీలను ఆక్రమించి పాలన కొనసాగించారు. 1600 నుంచి 1776 వరకు అమెరికాలోని కాలనీలను బ్రిటన్ పాలించడంతో ఆ ప్రాంత భాషగా ఇంగ్లీషు స్థిరపడిందని తెలుసుకోవాలి. 04 జూలై 1776 రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించడం జరిగిందని మనకు తెలుసు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం పొందిన తర్వాత దాదాపు 10 కోట్లమంది ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చి అమెరికన్లుగా స్థిరపడ్డారు.

తనదంటూ ఏ ప్రత్యేక చరిత్ర, వారసత్వం లేని అమెరికన్లు నేడు వలసదారుల సమస్యను బూచిగా చూపుతూ, వలసదారుల సంతానానికి పౌరసత్వం రద్దు చేస్తున్నామని ట్రంపరితనం చూపడం ఆశ్చర్యకరం. ప్రపంచ నలుమూలల నుంచి మేధో వలసలతో అభివృద్ధి చెందిన అమెరికా 'సొమ్మొకడిది సోకొకడిది' అనే చందంగా వ్యవహరిస్తూ కాలర్ ఎగిరేయడం హాస్యాస్పదం, ఆక్షేపణీయం. ఇప్పటికైనా అమెరికా ట్రంప్‌కు సద్బుద్ధి కలగాలని కోరుకుం దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

తెలుగు రాష్ట్రాలలో...'కుర్చీలాట'!

సురవరం సుధాకర రెడ్డి
సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి

ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల కూటమిలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడుతున్నట్లు కనపడుతుంది.

టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమిలో బయటకు కనపడని అసంతృప్తి ముఖ్యంగా టిడిపిలో ఒక అంతర్లీన భయం కనపడుతుంది. అసాధారణమైన మెజారిటీ సంపాదించిన కూటమిలో ఇంత త్వరగా ఈ సమస్యలు రావటం విచిత్రంగా వుంది.

జనసేన నాయకుడు పవన్ కల్యాణ్, బిజెపి దత్త కుమారుడిగా చెలామణి అవుతున్నాడు. పత్రికా ప్రకటనలు, ఉపన్యాసాలు, ''సనాతన ధర్మం'' తరఫున ఘాటైన దాడులు, ఉపముఖ్యమంత్రిగా ప్రచార ఆర్భాటంతో కూడిన విధాన ప్రకటనలు, పార్టీని బలోపేతం చేసుకునేందుకు రిక్రూట్‌మెంట్ కార్యక్రమాలు, టిడిపి శాసన సభ్యులకు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. టిడిపిలో స్థానం దక్కనివారు జనసేన వైపు చూస్తున్నారు. బిజెపి తన పార్టీని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. బిజెపితో జతగట్టిన ప్రాంతీయ పార్టీలను మింగెయ్యటం వారికి అలవాటే. పంజాబ్‌లో అకాలీదళ్, హర్యానాలో దేవీ లాల్ కుటుంబ పార్టీలు, తమిళనాడులో ఆలిండియా అన్నా డి.ఎం.కె. అలా విధ్వంసం అవుతున్న ప్రాంతీయ పార్టీలే. మహారాష్ట్రలో శివసేనను, నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీలను చీల్చి, చీలిన శివసేనకు తాత్కాలికంగా ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఇప్పుడు మళ్లీ తామే అధికారంలోకి వచ్చారు. పాండిచ్చేరిలో రంగస్వామి కాంగ్రెస్‌ను నామమాత్రం చేసారు.

జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబును దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టి, టిడిపి నాయకులను ఇబ్బందులు పెట్టడంతో, చంద్రబాబు దిక్కుతోచక పవన్‌కల్యాణ్ ఒత్తిడి మీద బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎలో చేరాడు. చంద్రబాబు, నితీష్‌కుమార్‌లాగా రాజకీయ అవకాశవాది. కాని ఆయన బిజెపిని నమ్మడు. బిజెపి ఆయనను నమ్మదు. బిజెపిలో చేరడమంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనని ఆయన కు తెలుసు.

''బూర్జువా రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలుండవని''సామెత వుంది. జగన్ స్వయం కృతాపరాధంతోనే టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఏర్పడి అధికారాన్ని కైవసం చేసుకుంది. నలబై శాతం ఓట్లు వచ్చిన పదకొండు సీట్లే గెలిచినందున ప్రస్తుతం ప్రకటనలకే పరిమితం. ఈ నేపథ్యంలో ''లోకేశ్''ను ఉపముఖ్యమంత్రిగా చేయాలని టిడిపి మంత్రులు, ఎం.ఎల్.ఎ.ల ప్రకటనతో జనసేన టిడిపిల రాజకీయ చదరంగం ప్రారంభమైంది.

పవన్‌కల్యాణ్ తదుపరి ముఖ్యమంత్రి పదవికోసం ప్రయత్నిస్తున్నాడన్న భయంతోనే టిడిపి నాయకులు లోకేశ్‌ను ఉపముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్‌కు సమఉజ్జీగా నిలబెడదామని వారి ప్రయత్నం. ఇది జనసేనకు ఆగ్రహం కలిగిస్తున్నది. పవన్‌కల్యాణ్‌కు ఇంకా రాజకీయ పరిపక్వత వచ్చినట్లు లేదు. ఆయన సినిమా గ్లామర్ నిదానంగా తగ్గుతుంది. వీరాభిమానులు మిగులుతారు. కుల సమీకరణ ఆయనకు ప్రమాదకరం. ఇతర కులాల వ్యతిరేకత ముంచుతుంది. సందట్లో సడేమియాగా బిజెపి జనసేనను కలిపేసుకొని, చంద్రబాబుకు చెక్ పెట్టవచ్చు. ఈలోగా వామపక్షాలు పెరిగిన విద్యుత్ చార్జీల మీద పోరాటం ప్రారంభించడం మంచి పరిణామం. శాసనసభలో సీట్లు లేకపోయినా ప్రజాసమస్యలపై పోరాటాలు వామపక్షాల క్రెడిబిలిటీని నిలబెడుతాయి.

తెలంగాణ : తెలంగాణలో మూడు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య యుద్ధం జరుగుతున్నది. కాంగ్రెసు బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలతో రాజకీయ పోరాటం చేస్తున్నా, బిఆర్ఎస్ నుండి మరికొన్ని ఫిరాయింపుల మీద ప్రధాన కేంద్రీకరణ పెట్టింది. ఫిరాయించిన 10మంది శాసనసభ్యులకు, చట్టబద్ధత కల్పించాలంటే మరికొన్ని ఫిరాయింపులు అవసరం.

బిజెపి, బిఆర్ఎస్‌ను రాష్ట్రంలో బలహీనపరిస్తే, తామే ప్రధాన ప్రతిపక్షంగా, తర్వాత అధికార పార్టీగా వుండవచ్చని, ఆ పార్టీపైనే విమర్శలు, దాడులు ఎక్కుపెడుతుంది.

బిఆర్ఎస్ రెండు పార్టీల దాడిని తట్టుకుంటూ ఆత్మరక్షణలో పడింది. అడపాదడపా బిజెపి మీద విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ మీదనే ప్రధాన పోరాటం చేస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయి ఒక్క సీటు కూడా పొందలేకపోయినా కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోలేదని, ఎదురుదాడి చేస్తోంది. రైతు భరోసా, రైతులకు రెండులక్షల రుణమాఫీ చేయలేదని విమర్శలే గాక, రైతులు ధర్నాలు, ఆందోళనలు సాగిస్తున్నారు. కెసిఆర్ ఇప్పటికీ నిశ్శబ్దాన్ని పాటిస్తూ కెటిఆర్, హరీశ్‌రావులను రంగంలోకి వదలిపెట్టాడు. కెసిఆర్ స్థబ్తత దిక్కుతోచక చేస్తున్నాడా, లేక వ్యూహాత్మక నిశ్శబ్దం పాటిస్తున్నాడా అర్థంకాక, బిఆర్ఎస్ శ్రేణులు గందరగోళంలో ఉన్నా, ఇద్దరు రెండవ స్థాయి నాయకులు. కెటిఆర్, హరీశ్‌రావుల ఎదురుదాడిలో తమ శాసనసభ్యులను క్యాడర్‌ను నిలబెట్టుకుంటున్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు తప్పుడు డిజైన్‌లపైన, రేసింగ్ కార్ల విషయంలో జరిగిన అవినీతి సమస్యలపైన విచారణలు, కేసులు పెట్టడం ద్వారా బిఆర్ఎస్‌ను భయభ్రాంతులకు లోనుచేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. కెటిఆర్ అరెస్టయితే బిఆర్ఎస్ శ్రేణుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. కాళేశ్వరం కేసు హరీశ్‌రావు మెడకు చుట్టుకోవచ్చు. కెటిఆర్ విమర్శలు, కొంతమేరకు ఉక్రోశంతో చేస్తున్నట్లు కనపడితే, హరీశ్‌రావు విమర్శలు కొంతమేరకు రాజకీయంగా ఉంటున్నట్లు కనపడుతుంది. శాసన సభ్యుల్లో కౌశిక్‌రెడ్డి దూకుడుగా వున్నాడు. మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపి. వినోద్‌కుమార్ తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారు.

బిఆర్ఎస్ ఎంఎల్ఎల్లో మరికొంతమంది ఫిరాయింపులకు సిద్ధంగా వున్నా స్థానికంగా వారి చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అభ్యంతర పెడుతున్నారు. మరిన్ని ఫిరాయింపులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బలం చేకూరుస్తుంది. కాంగ్రెస్‌లో ఇప్పటికే చేరిన దానం నాగేందర్, మహిపాల్‌రెడ్డి, రెండు గుర్రాల మీద స్వారీ చేస్తున్నట్లు కనపడుతుంది. మహిపాల్‌రెడ్డి కార్యాలయం మీద ఒరిజనల్ కాంగ్రెస్‌వారు దాడి చేయడంతో కొత్తగా చేరేవారు ఆందోళనతో వుంటారు.

విదేశీ పెట్టుబడులకోసం ముఖ్యమంత్రుల వేట

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విదేశీ పెట్టుబడులకోసం యావచ్ఛక్తితో ప్రయత్నం చేసారు. తెలంగాణకు లక్షా డెబ్బై ఎనిమిదివేల కోట్ల పెట్టుబడివస్తే, ఎపికి ఏమీ రాలేదంటున్నారు.

అమెరికాలో, యూరోపులో పారిశ్రామిక కార్మికుల, నిపుణత్వం ఉన్న కార్మికుల వేతనాలు ఎక్కువ. ట్రక్ డ్రైవర్ల వేతనాలు డాక్టర్ల వేతనాల కంటే ఎక్కువ. మన దేశంలో వేతనాలు చాలా చౌక. ఉచితంగా వందల కోట్ల విలువైన భూమిలిచ్చి, విద్యుత్ సప్లయి చేసి, రోడ్డు వేసి, నీరిచ్చి, చవకగా లేబర్ ఇస్తే వారు పెట్టుబడులు పెట్టి, పదింత లు లాభం సంపాదించుకొని వెళ్తారు. కేంద్రం కక్షవైఖరి వల్ల రాష్ట్రాలకు పెట్టుబడి లేక విదేశీ పెట్టుబడులకు వెళ్తామంటున్నారు. ఈ అంశం పునరాలోచించాలి. హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ హాస్పటల్స్‌లో మెజారిటీ విదేశీయుల చేతుల్లో వున్నాయి. ఆక్స్‌ఫామ్ అంచ నా ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి గంటకు 3కోట్లు విదేశాలకు పోతున్నది.

ట్రంప్ తెంపరితనం

ఇక అమెరికా తాజా పరిణామాలు గమనిస్తే ట్రంప్ విదేశీ వలసలను ఆపేందుకు, కొత్త చట్టాలు, నిబంధనల తో కొన్నివేలమంది నిరుద్యోగ భారతీయులు వెనక్కు తిరిగి వస్తారు. ఇక్కడ బ్రతుకుతెరువు లేక అక్కడకు వెళ్లారు. మెక్సికన్ల లాంటి వలస కార్మికులు లేకుండా, అమెరికాలో చిన్న పరిశ్రమలు, మధ్యతరగతి వారు చాలా సమస్యలు ఎదుర్కొంటారు. అమెరికాలో ఇప్పుడు కనీస వేతనం గంటకు 10డాలర్లు అంటే భారతీయ రూపాయలు రూ.850/–. ఆరుగంటలు పనిచేస్తే రూ.5000/–లపై చిలుకు వస్తుంది. దాంట్లో సగం వేతనానికే వలస కార్మికులు పనిచేస్తారు. ఇళ్ల అద్దెలు ఎక్కువ. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదు. మురికివాడల లాంటి తమ ప్రాంతాల నుండి పనికి పోవడానికి చాలా ఇబ్బంది. బ్రతుకు తెరువుకోసం అన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కార్మికుల మీద ట్రంప్ యుద్ధానికి దిగుతున్నాడు. ట్రంప్ కుటుంబం కూడా రెండుతరాల క్రింద వలస వచ్చినవారే. ఐతే వర్ణవివక్ష తలకెక్కిన ఉన్మాది ట్రంప్. రాబోయే కాలంలో ఈ వలసల సమస్య యూరోపులో కూడా తీవ్రమయ్యే అవకాశం వుంది.

డొనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలి తెలిసిన వారికి కూడా, ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి గంటలో చేసి న నిర్ణయాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. కెనడాను 51వ రాష్ట్రంగా చేరమని చెప్పడం, గ్రీన్‌లాండ్‌ను ఆక్రమించుకుంటామనడం, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటామనడం, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నుండి ఉపసంహరిచుకోవటం, పారిస్ ప్రపంచ పర్యావరణ ఒప్పందం నుండి వైదొలగడం, యూరోపులోని నాటో సభ్య దేశాలను ఎక్కువ శాతం రక్షణవ్యయం చెల్లించమనటం యూరోపియన్ దేశాలకు కూడా నచ్చడం లేదు. పాలస్తీనీయన్లను బెదిరించడం, రష్యాను బెదిరించడం, క్యూబాపై టెర్రరిస్టు ముద్ర వేయటం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. అమెరికాకు ప్రపంచంలోకెల్లా అత్యంత బలవంతమైన సైనిక, నావిక, వైమానిక బలమున్న మాట నిజమే. కాని ఈ బలవత్తరమైన దేశం వియత్నాంలో సుదీర్ఘ దురాక్రమణ యుద్ధంలో ఓడిపోయిన విషయం గుర్తుంచుకోవాలి.

ఐక్యరాజ్యసమితి నుండి కూడా వైదొలగుతానని ట్రంప్ ప్రకటించినా ఆశ్చర్యం లేదు. గత పర్యాయం ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఐక్యరాజ్యసమితికి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వకుండా చాలా అప్పు పెట్టాడు. ''మేము అందరికంటే ఎక్కువ చెల్లిస్తున్నామని సాకు చెప్పాడు''. ఇది నిజమే.

ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పుడే ఆయా దేశాల జిడిపిని బట్టి అందులో కొంతభాగం ఐక్యరాజ్యసమితికి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు చెల్లించాలని నిర్ణయించారు. దానికి ట్రంప్ ససేమిరా అంటున్నాడు. ఇలాంటి అధ్యక్షుడిని ఎన్నుకున్నందుకు అమెరికన్ సమాజం తెలివితేటలపట్ల ఆశ్చర్యం కలుగుతుంది.

ఈ సందర్భంలో ఒక జోక్ తో కూడిన ఉత్తరం గుర్తొస్తుంది. గ్రేట్ బ్రిటన్‌లో రెగ్యులర్‌గా సరదా ఉత్తరాలు సెలిబ్రెటీలకు రాసే పెద్ద మనిషి ఒకాయన ఉండేవాడు.

జార్జిబుష్(జూనియర్)ను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకున్నప్పుడు (ఆయన ట్రంప్‌ను మించినవాడు) ఆయన అమెరికన్లనుద్దేశించి ఒక బహిరంగ లేఖ వ్రాసాడుః ''మీరు ఇలాంటి దేశాధ్యక్షుడిని ఎన్నుకున్నందుకు, అమెరికా ఇంకా ఒక స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా పరిపక్వత చెందలేదని నేను నమ్ముతున్నాను. అందువల్ల మీకిచ్చిన స్వాతంత్రాన్ని రద్దు చేస్తున్నానని ప్రకటిస్తున్నాను''.

ఈ లేఖ అమెరికన్ పత్రికల్లో కూడా ప్రచురించారు.

> ఈ సందర్భంలో ఒక జోక్‌తో కూడిన ఉత్తరం గుర్తొస్తుంది. గ్రేట్ బ్రిటన్‌లో రెగ్యులర్‌గా సరదా ఉత్తరాలు సెలిబ్రెటీలకు రాసే పెద్దమనిషి ఒకాయన ఉండేవాడు. జార్జిబుష్(జూనియర్)ను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకున్నప్పుడు (ఆయన ట్రంప్‌ను మించినవాడు) ఆయన అమెరికన్లనుద్దేశించి ఒక బహిరంగ లేఖ వ్రాసాడుః ''మీరు ఇలాంటి దేశాధ్యక్షుడిని ఎన్నుకున్నందుకు, అమెరికా ఇంకా ఒక స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా పరిపక్వత చెందలేదని నేను నమ్ముతున్నాను. అందువల్ల మీకిచ్చిన స్వాతంత్రాన్ని రద్దు చేస్తున్నానని ప్రకటిస్తున్నాను''. ఈ లేఖ అమెరికన్ పత్రికల్లో కూడా ప్రచురించారు.

ఆర్‌టిసిలోకి దొడ్డిదోవన ఎలక్ట్రిక్ బస్సులు!

పెండింగ్ కోర్కెలపై పోరాటానికి సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు

ఉజ్జిని రత్నాకరరావు
9490952646

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్యం నివారణ, క్లీన్ అండ్ గ్రీన్ పెంపుదలకు మెట్రోపాలిటన్ నగరాలలో డీజిల్ కార్బన్ యంత్రాలను తగ్గించి.. ఎలక్ట్రిక్ యంత్రాలు, బస్సులను ప్రవేశపెట్టాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది.. ఆ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కొరకు ప్రైవేట్ యజమానులను ప్రోత్సహించే విధంగా సబ్సిడీలు ప్రకటించింది. అందుకు అనుగుణంగానే ఢిల్లీ, ముంబై, కలకత్తా, అహ్మదాబాద్ తదితర నగరాలలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుకునే టందుకు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుంది. అందుకు అనుగుణంగానే జిహెచ్ఎంసి హైదరాబాద్ పరిధిలో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను నడిపించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో 100 కు పైగా ఎలక్ట్రిక్ అద్దె బస్సులు(మెయింటెనెన్స్ ప్రైవేట్ యాజమాన్యం)నడుస్తున్నాయి. ఇందులో కండక్టర్ మాత్రమే ఆర్టీసీ ఉద్యోగి. డ్రైవరు, మెయింటెనెన్స్, చార్జింగ్‌తో పాటు కిలోమీటర్ల వారీగా అద్దె చెల్లించాలి. ఈ విధానాన్ని ఆర్టీసీ ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఒకవైపు కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ రాష్ట్రంలో 2,800 బస్సులను నడిపించుటకు ఆర్టీసీ.. ప్రైవేట్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నదని తెలిసిన వెంటనే.. ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకొని ఆర్టీసీ సంస్థ ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి పూర్తి నిర్వహణ బాధ్యత చేపట్టాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మోదీ మాయాజాలంలో రేవంత్ రెడ్డి సర్కార్!

ప్రభుత్వరంగ సంస్థల జోలికి వస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని గ్రహించి, వాటిని అలాగే వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్లకు అనుకూలంగా విధాన నిర్ణయాలు మోదీ తీసుకుంటున్నారు. దేశంలో ఆర్టీసీలను అలాగే ఉంచేసి, వాటిలోకి విద్యుత్ అద్దె బస్సులను ప్రవేశపెట్టి, కోట్ల రూపాయల సర్కార్ సబ్సిడీలు ఇస్తూ దొడ్డి త్రోవలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు మోదీ అప్పగించేస్తున్నారు. విద్యుత్ సంస్థల జోలికి వస్తే ఉద్యోగుల మెరుపు దాడి తప్పదని గ్రహించి, వాటిని అలాగే ఉంచేసి క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధనం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పొరేట్ పరుస్తున్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తందానా అంటుంది. రాష్ట్రంలో ఆర్టీసీలకు విద్యుత్ బస్సులను తయారు చేసుకునే అవకాశం ఇవ్వలేదు. టిజి జెన్కో వంటి ప్రభ

వృద్ధుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం

ఆర్థికమంత్రి సీతారామన్‌కు స్వచ్ఛందసంస్థ లేఖ

న్యూఢిల్లీ: భారతదేశంలో వృద్ధులు ఎదుర్కొంటున్న పరిష్కరించేలా కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని వద్ధుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడే ఓస్వచ్ఛంద సంస్థ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు 'ఏజ్‌వెల్ ఫౌండేషన్ ఆమెకు లేఖ రాసింది. వృద్ధుల సంక్షే మం, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర సిఫార్సులను సమర్పించింది, దేశ జ నాభాలో దాదాపు 20 శాతంగా ఉన్న 32 కోట్లకు పైగా భారతీయులు 2050 నాటికి 60 ఏళ్లు పైబడిన వారు అవుతారని ఏజ్‌వెల్ ఫౌండేషన్ పేర్కొం ది. ఈ జ నాభాకు వద్ధాప్యంలో గౌరవం, శ్రేయస్సును నిర్ధా రించడానికి ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక భద్రత, సామాజిక మద్దతు నిమిత్తం సంబంధిత వ్యవస్థలలో తక్షణ, బలమైన విధాన సంస్కరణల ను కోరుతుందని అది లేఖలో పేర్కొంది. 60 ఏళ్లు... అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారికి ప్ర స్తుత ఆరోగ్య సంరక్షణ విధానాలలో వైద్య సంప్రదింపులు, రోగ నిర్ధారణ పరీక్షలను చేర్చడం ఈ సంస్థ చేసిన ముఖ్య సూచనలలో ఒకటి. వద్ధ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకునే వ్యక్తులకు ప్రత్యేక ఆదాయపు పన్ను మినహాయింపులు ఇవ్వాలని కూడా ఇది కోరింది. ఇక తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ పౌరులకు ఆర్థిక సహాయం ఇవ్వాలని కూడా తెలిపింది. సీనియర్ సిటిజన్లకు వైద్య ఉపకరణాలు కొనుగోలు చేయడానికి డిస్కౌంట్ కార్డులను జారీ చేయాలని, పదవీ విరమణలో పెరుగుతున్న జీవన వ్య యాన్ని ప్రతిబింబించేలా ఆదాయపు పన్ను స్లాబ్‌లను సవరించాలని ప్రభుత్వాన్ని కోరింది. వయోజన డైపర్లు, వీల్‌చైర్లు, ఆరోగ్య సంరక్షణ పరికరాలు వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్‌టి రేట్లను తగ్గించాలని కూడా ఇది పిలుపునిచ్చింది. సీనియర్ సిటిజన్లలో నైపుణ్యాభివద్ధి పెపొందించాలని కోరు తూ... డిజిటల్ అక్షరాస్యత, వత్తి శిక్షణ కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని ఏజ్‌వెల్ ఫౌండేషన్ ప్రతిపాదించింది. వద్ధాప్య పెన్షన్ పథకాలను విస్తరించడం, సకాలంలో పం పిణీని నిర్ధారించడం, పెరుగుతున్న వైద్య, జీవన ఖర్చులను తీర్చడానికి పెన్షన్ మొత్తాలను పెంచాలని ఇది సిఫార్సు చేసి ంది. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజనలో చేరే ందుకు అర్హత వయస్సును 70 నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని విజ్ఞప్తి చేసింది.

బడ్జెట్ రూపకల్పనలో వారిదే కీలకపాత్ర

న్యూఢిల్లీ: ఆర్థిక వృద్ధి వేగం మందగమనం నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల తర్వాత మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 'కేంద్ర వార్షిక బడ్జెట్2025–26' ప్రతిపాదనలపై ఆసక్తి నెలకొంది. ఓ పక్క వాణిజ్య యుద్ధాలు మొదలయ్యే పరిస్థితి.మరోవైపు మందగించిన ఆర్థిక వ్యవస్థ వేగం వంటి సవాళ్ల మధ్య 2025 బడ్జెట్ సిద్ధమవుతోంది. దీని తయారీలో కొందరు అధికారులు,ఆర్థికవేత్తలు కీలకంగామారారు. బడ్జెట్ రూపకల్పనలో ఆమె సహాయ బృందం ఇప్పటికే ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. ఈ బృందంలోని కొందరు ముఖ్య అధికారులు బడ్జెట్ రూపకల్పనలో కీలక భూమిక వహిస్తున్నారు. వారిలో తుహిన్ కాంత పాండే...ప్రస్తుతం ఈయన దేశ ఫైనాన్స్ అండ్ రెవెన్యూ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఆయన 1987 ఒడిశా కేడర్ ఐఏఎస్ అధికారి. పన్ను రాయితీలను సమతుల్యం చేస్తూ ఆదాయాలు తగ్గకుండా చూసుకోవడమే ఆయన ప్రధాన విధి. బడ్జెట్‌కు కొన్ని నెలల ముందే ఆయన ఈ బాధ్యత స్వీకరించారు. ఆదాయపు పన్ను చట్టాల పునర్వ్యవస్థీకరణకు ఈ సారి బడ్జెట్‌లో ప్రతిపాదనలు ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. మరొకరు అనంత్ నాగేశ్వరన్.. ప్రస్తుతం ప్రధాన ఆర్థికవేత్తగా పనిచేస్తున్న నాగేశ్వరన్ బందం ఆర్థిక సర్వేను తయారుచేస్తుంది. ఆయన గతంలో ప్రధాని ఆర్థిక సలహా మండలిలో తాత్కాలిక సభ్యుడిగా పనిచేశారు. వద్ధిని ప్రోత్సహించడం, సంస్కరణల ఫలితాలను అంచనావేయడం,తిరోగమనంలో ఉన్న ప్రపంచీకరణను ఎదుర్కొవడానికి సిద్ధపడే మార్గాలను ఆయన బందం సిద్ధం చేయనుంది. అజేయ్ సేథ్... ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజేయ్ సేథ్ ఈ సారి బడ్జెట్‌కు తుదిరూపు ఇవ్వనున్నారు. 1987 కర్నాటక బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. బడ్జెట్ ప్రతిపాదనల తుది కాపీని ఫైనల్ చేసేది ఇక్కడే. వద్ధిని, ఆర్థిక వనరులను జాగ్రత్తగా నిర్వహించడం, వ్యయాల నియంత్రణ వంటి అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. మనోజ్ గోవిల్... ఆయన 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆయన గతంలో కార్పొరేట్ వ్యహారాల శాఖలో పనిచేశారు. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సబ్సిడీలు, కేంద్ర ప్రభుత్వ పథకాల నిర్వహణ వంటివి చూస్తారు. ప్రభుత్వ వ్యయాలు సద్వినియోగం అయ్యేలా మనోజ్ బందం పని. మరొకరు ఎం. నాగరాజు... ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగానికి కార్యదర్శి. ఈ శాఖే రుణాల జారీ, డిపాజిట్ల మొబిలైజేషన్, ఫిన్‌టెక్‌లను నియంత్రించడం, బీమా కవరేజీలను పెంచడం, డిజిటల్ ఇన్ఫ్రామెరుగు పర్చడం వంటివి ఉన్నాయి.నాగరాజు 1993 త్రిపుర కేడర్ ఐఏఎస్ అధికారి. అరుణిష్ చావ్లా...ఆయన 1992 బ్యాచ్ బిహార్ కేడర్ ఐఏఎస్ అధికారి. గతంలో ఫార్మాస్యూటికల్స్ విభాగంలో పనిచేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్తుల నిర్వహణ, పెట్టుబడుల ఉపసంహరణ వంటి అంశాలను ఆయన పర్యవేక్షించనున్నారు.

ఆప్‌కు మద్దతుగా అఖిలేష్ ఎన్నికల ప్రచారం

న్యూఢిల్లీ : మరికొద్ది రోజుల్లో న్యూఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. ఆయితే అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు మద్దతుగా సమాజ వాదీ పార్టీ అధినేత, మాజీ సిఎం అఖిలేష్ యాదవ్‌తోపాటు ఆ పార్టీ ఎంపిలు ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈనెల 30వ తేదీన తాను రితాలలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్ షోలో ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్ పాల్గొంటారని చెప్పారు. అలాగే ఆ పార్టీకి చెందిన పలువురు ఎంపిలు.. ఈ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతుగా ప్రచారం చేస్తారని వివరించారు. మరోవైపు ఆమ్ ఆద్మీ, సమాజ వాదీ, కాంగ్రెస్‌లు ఇండియా కూటమిలో భాగస్వామి పార్టీలుగా ఉన్నాయి. కానీ బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా ఎస్‌పి నేతలు ఆప్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గతేడాది లోక్ సభ ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 7 లోక్ సభ స్థానాల్లో ఆప్ నలుగురు, కాంగ్రెస్ పార్టీ ముగ్గురు అభ్యర్థులను బరిలో నిలిపింది. అయితే ఈ ఎన్నికల్లో ఈ మొత్తం స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందారు. ఈ నేపథ్యంలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు వేర్వేరుగా పోటీ చేస్తూ.. అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఇండియా కూటమికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ నేతృత్వం వహించాలని ఆ భాగస్వామ్యంలోని పలు పార్టీల నేతలు సూచించారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిలో చీలికలు ఏర్పడ్డిన సంగతి తెలిసిందే. మమతా బెనర్జీకి అరవింద్ కేజ్రీవాల్ తన మద్దతు తెలుప లేదు. అయితే చర్చల అనంతరం ఇండియా బ్లాక్ నాయకులు ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకోవచ్చని కేజ్రీవాల్ గతంలో అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ఇక ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు శత్రుఘ్న సిన్హా ప్రచారం చేయనున్నారు. ఫిబ్రవరి 1, 2వ తేదీల్లో ఆప్ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ సిన్హా ప్రచారం నిర్వహించనున్నారు.

బిలియనీర్ల రుణమాఫీ నిషేధ చట్టం

అప్పుడే ఆదాయపు పన్ను... జిఎస్‌టి రేట్లు తగ్గుతాయి
రైతులు...మధ్యతరగతి ప్రజల రుణాలు మాఫీ చేయాలి
కేజ్రీవాల్ డిమాండ్

న్యూఢిల్లీ: బిలియనీర్లకు ఇచ్చిన రుణాల మాఫీని నిషేధించడానికి దేశవ్యాప్తంగా చట్టం తీసుకురావాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రూ.10 లక్షల కోట్ల రుణమాఫీని ఉటంకిస్తూ, ఢిల్లీ ఎన్నికలకు ముందు బీజేపీ పాలనను విమర్శించారు. బిలియనీర్ల రుణ మాఫీలను నిలిపివేయడం వల్ల ఆదాయపు పన్ను, జీఎస్‌టీ రేట్లు తగ్గుతాయని అన్నారు. రైతులు, మధ్యతరగతికి రుణాలు మాఫీ చేయాలని పునరుద్ఘాటించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ వేల కోట్ల విలువైన కార్పొరేట్ రుణాలను మాఫీ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సంపన్నుల పట్ల అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇటువంటి పద్ధతులు సాధారణ పౌరులపై అధిక పన్నుల భారాన్ని మోపుతున్నాయని, సంపన్నులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని ఆయన తెలిపారు. 'సాధారణ ప్రజలు తమ జీతాలలో సగం పన్నులు చెల్లిస్తున్నారు. అయితే ధనవంతుల రుణాలు మాఫీ చేయబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గహ రుణాలు, కారు రుణాలు లేదా సాధారణ పౌరుల ఇతర ఆర్థిక భారాలను ఎందుకు మాఫీ చేయదు?' కేజ్రీవాల్ ప్రశ్నించారు. బిలియనీర్లకు రుణ మాఫీని నిలిపివేయడం వల్ల ప్రభుత్వం ఆదాయపు పన్ను, జీఎస్‌టీ రేట్లను సగానికి తగ్గించవచ్చు. పన్ను విధించదగిన ఆదాయ పరిమితిని రెట్టింపు చేయవచ్చు, అవసరమైన వస్తువులపై జీఎస్‌టీ తొలగించవచ్చు అని ఆయన నొక్కి చెప్పారు. 'ఇది ఒక పెద్ద కుంభకోణం, దీనిని అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది' అని అన్నారు. బీజేపీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం పౌరుల కంటే బిలియనీర్లకు ప్రాధాన్యత ఇస్తోందని, ఎంపిక చేసిన కొద్దిమంది ప్రయోజనం కోసం ప్రజా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని దిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆరోపించారు. 'వారు కొంతమంది బిలియనీర్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బును దోచుకుంటున్నారు. వారిని సంతోషపెట్టాలనుకున్నప్పుడల్లా వారు రుణాలు మంజూరు చేసి, కొన్ని సంవత్సరాల తర్వాత వాటిని మాఫీ చేస్తారు. ప్రజా ధనం ఇలాగే బిలియనీర్ల చేతుల్లోకి వెళుతుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 400 నుంచి 500 మంది బిలియనీర్లకు రూ.10 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. 'పేదలు, మధ్యతరగతి ప్రజలు ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో సతమతమవుతుండగా, ప్రభుత్వం బిలియనీర్ల కోసం ఖజానాను తెరుస్తుంది' ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అసమానతలను నొక్కి చెబుతూ, దిల్లీ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకానికి కేవలం రూ.400 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. 'మేము మహిళలకు ఉచిత ప్రయాణాన్ని 400 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయి. కానీ వారు కేవలం ఒక స్నేహితుడి కోసం చాలా రుణాన్ని మాఫీ చేశారు. రూ.12 లక్షలు సంపాదించే మధ్యతరగతి వ్యక్తి 6 లక్షల పన్నులు చెల్లిస్తాడు. కానీ ప్రతిఫలంగా అతనికి ఏమీ లభించదు' అని అన్నారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ గిల్ ఈ కార్యక్రమంలో అరవింద్ కేజ్రీవాల్, సంజయ్ సింగ్, ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో ఆప్‌లో చేరారు. ఆయనను స్వాగతిస్తూ కేజ్రీవాల్ మాట్లాడుతూ 'వాల్మీకి చౌపాల్ చైర్మన్ ఉదయ్ గిల్ 40 సంవత్సరాలుగా అణగారిన వర్గాల సంక్షేమం కోసం కషి చేశారు. ఆయన ఆప్‌లో చేరడం నాకు సంతోషంగా ఉంది' అని అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ, రాజకీయ పార్టీలు ఒకరినొకరు లక్ష్యంగా చేసుకుని ప్రచారాలను ముమ్మరం చేశాయి. ప్రజా మద్దతు కోసం పోటీ పడుతున్నాయి. ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు ప్రకటిస్తారు. 2020లో 70 స్థానాలకు గాను 62 స్థానాలను గెలుచుకున్న ఆప్ అఖండ విజయం తర్వాత, కేజ్రీవాల్ వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు.

విషపూరిత నీటితో ఢిల్లీ ప్రజలను చనిపోనివ్వను

బిజెపి పాలిత హర్యానా యమునా నదిలో 'విషం' కలిపిందని ఆరోపించిన ఒక రోజు తర్వాత అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం తాను చట్టపరమైన చర్యలకు భయపడనని, 'మురికి, విషపూరిత నీరు' కారణంగా ఢిల్లీలో ప్రజలను చనిపోనివ్వనని చెప్పారు. ఢిల్లీజల్ బోర్డు (డిజెబి) సీఈవో సోమవారం ఒక లేఖలో పొరుగు రాష్ట్రం నుంచి సరఫరా చేయబడిన నీటిలో అమ్మోనియా అనే 'విషం' కలిపినట్లు ధ్రువీకరించారని కేజ్రీవాల్ తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఈ అంశంపై చర్చించడానికి ఎన్నికల సంఘాన్ని కలుస్తారని అన్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీపై విమర్శలు చేస్తూ, హర్యానా ముఖ్యమంత్రి ఈ అంశంపై రాజకీయాలు చేయకూడదని అన్నారు. 'ఇది పాపం, మీరు ప్రజల శాపానికి గురవుతారు' అని తెలిపారు. 'నాపై కేసు పెడతామని బెదిరిస్తున్నారు. నన్ను జైలుకు పంపారు. ఇప్పుడు నన్ను ఉరితీస్తారా?' అని ఆయన ప్రశ్నించారు. దిల్లీ ప్రజలు 'విషపూరిత నీరు' తాగి చనిపోనివ్వబోనని మాజీ ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. బీజేపీ తన 'మురికి రాజకీయాల' నుంచి దూరంగా ఉండాలి. యమునా నదిలో శుభ్రమైన నీటిని విడుదల చేయాలని ఆయన హర్యానా ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

లడ్డూ మహోత్సవంలో కూలిన వేదిక..

ఏడుగురు మృతి

లక్నో: ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. బాగ్‌పత్‌లో ఆదినాథుడి ఆలయంలో లడ్డూ వేడుక నిర్వహిస్తుండగా చెక్కతో నిర్మించిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. బరౌత్ లోని జైన్ కమ్యూనిటీ ఇవాళ 'లడ్డూ మహోత్సవ్' నిర్వహించింది. ఈ కార్యక్ర మంలో పాల్గొనేందుకు ఉత్తరప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆదినాథుడి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం నిర్వాహకులు చెక్కతో వేదికను నిర్మించారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో బరువు ఎక్కువై వేదిక ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది గాయపడ్డారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. స్వల్ప గాయాలైన వారికి ప్రథమ చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. తీవ్ర గాయాలతో పలువురు చికిత్స పొందుతున్నట్లు బాగ్‌పత్ పోలీస్ చీఫ్ అర్పిత్ విజయవర్గియా తెలిపారు. మరోవైపు ఈ ప్రమాదంపై సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రమాదం గురించి అధికారులను ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

కుంభమేళా రైళ్లపై రాళ్ల దాడి

భోపాల్:మహాకుంభమేళాకు వెళ్తున్న ప్రత్యేక రైళ్లపై మధ్యప్రదేశ్‌లో రాళ్ల దాడి జరిగింది. మహాకుంభ్ వెళ్లేందుకు ప్లాట్‌ఫాం మీద సిద్ధంగా ఉన్న ప్రయాణికులు ఆగ్రహంతో రాళ్లు రువ్వుతూ విధ్వంసం సష్టించే ప్రయత్నం చేశారు. ఛాతర్‌పూర్ జిల్లాలోని రెండు రైల్వే స్టేషన్లలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రయాణికులతో రైళ్లు కిక్కిరిసి పోవడం, తలుపులు మూసేసి కనిపించడం, డోర్లు ఎవరూ తెరవకపోవడంతో అప్పటికే ప్లాట్‌ఫాం మీద వేచిచూస్తున్న ప్రయాణికులు కొందరు ఆగ్రహావేశాలకు లోనైనట్టు వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఛాతర్‌పూర్, హర్పల్‌పూర్ రైల్వే స్టేషన్లలో ఈఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరు రాళ్లు రువ్వగా, మరికొందరు బోగీల తలుపులు బాదుతూ విధ్వంసం సష్టించారు. కాగా, ఛాతర్‌పూర్, హర్పల్‌పూర్ రైల్వే స్టేషన్లలో జరిగిన ఘటనలపై అధికారులు వెంటనే స్పందించారు. ప్రయాణికుల భద్రతకు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 29న మౌన అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు ప్రయాణికుల రద్దీ బాగా పెరిగిందని, డిమాండ్‌కు తగ్గట్టుగా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని తెలి పారు. రైళ్ల కిటికీలు, డోర్లు మూసేయడంతో ప్రయాగ్‌రాజ్ వెళ్లే రైలు ఎక్కలేకపోయినట్టు ఒక ప్రయాణికుడు తెలిపాడు. ఛాతర్‌పూర్ స్టేషన్ వద్ద ప్రయాణికులు ఆందోళనకు దిగడం, రాళ్లు రువ్వడంతో ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ) వెంటనే జోక్యం చేసుకుని, రైలు తలుపులు తెరిపించినట్టు చెప్పాడు. అప్పటికే రైలు కిటకిటలాడుతుండటంతో చాలామంది బోగీల్లోకి అడుకుపెట్టలేకపో యినట్టు తెలిపాడు. కాగా, ఛాతర్‌పూర్, హర్పల్‌పూర్ స్టేషన్ల వద్ద బోర్డింగ్‌కు సంబంధించి గొడవ చెలరేగడం తమ దష్టికి వచ్చినట్టు ఝాన్సీ రైల్వే డివిజన్ ప్రజాసంబంధాల అధికారి మనోజ్ కుమార్ సింగ్ తెలిపారు. సిబ్బంది సమన్వయంతోఘటనలు పునరావృతం కా కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రయాగ్‌రాజ్‌కు నిరంతరాయంగా రైళ్లు నడుపుతున్నామని, రద్దీకి తగ్గట్టుగా ప్రత్యే క రైళ్లు వేశామని తెలిపారు. ప్రయాణికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

30 రోజుల పెరోల్‌పై గుర్మీత్ రామ్ రహీమ్ విడుదల

చండీగఢ్ : డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ హర్యానాలోని రోహతక్ జైలు నుంచి విడుదలయ్యాడు. అతనికి 30 రోజుల పెరోల్ మంజూరీ చేశారు. సిర్సాలో ఉన్న డేరా ప్రధాన కార్యా లయానికి ఆయన వెళ్లిపోయారు. రోహతక్‌లోని సునరియా జైలులో గుర్మీత్ శిక్ష అనుభవిస్తున్నారు. రేప్ కేసులో నిందితుడైన గుర్మీత్ 2017లో జైలుకు వెళ్లాడు. అయితే జైలు నుంచి బయటకు వచ్చి.. సిర్సాలోని కార్యాలయానికి ఆయన మొదటిసారి వెళ్లారు. గతంలో పేరోల్ తీసుకున్నప్పుడు అతను యుపిలోని భాగ్‌పాత్‌లో ఉన్న ఆశ్రమంలో ఉండేవారు. ఈసారి 10 రోజులు సిర్సాలో ఆ తర్వాత మిగితా రోజులన్నీ భాగ్‌పాత్‌లో ఉండనున్నట్లు తెలుస్తోంది. డేరాను విజిట్ చేయరాదు అని ఆయన ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఇద్దరు భక్తుల్ని రేప్ చేసిన కేసులో గుర్మీత్ 20 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత ఏడాది అక్టోబర్‌లో ఆయనకు 20 రోజుల పాటు పెరోల్ ఇచ్చారు. అప్పుడు హర్యానా అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ ఇవ్వగా, ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ మంజూరీ చేశారు.

నితీశ్, లాలుపై అసభ్య పాటలు... గాయకుడి అరెస్టు

పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి లాలు ప్రసాద్ యాదవ్‌ను అసభ్యకరంగా వర్ణిస్తూ పాటలు పాడిన భోజ్‌పురి గాయకుడు సూరజ్ సింగ్‌ను నవాడ పోలీసులు అరెస్టు చేశారు. నితీశ్ కుమార్, లాలుపై సూరజ్ సింగ్ అభ్యంతరకరమైన రీతిలో పాటలు పాడిన విషయమై సీనియర్ అధికారులకు ఫిర్యాదు అందిన దరిమిలా వారి ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. భోజ్‌పురి పాటలు బీహార్‌లో ఎంతో ఆదరణ పొందుతుంటాయి. అయితే ఈ పాటలు అశ్లీలంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. కాగా భోజ్‌పురి సింగర్ సూరజ్ సింగ్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, లాలూపై అభ్యంతరకరంగా పాడిన పాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వైరల్ వీడియోను పోలీసులు గుర్తించారు. ప్రముఖ నేతలను అవమానించిన ఆ గాయకుడిపై చర్యలు తీసుకోవాలని కొంతమంది డిమాండ్ చేశారు. ఈ పాటపై జేడీయూ, ఆర్జేడీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ కేసు గురించి సైబర్ డీఎస్పీ ప్రియా జ్యోతి మాట్లాడుతూ ఈ కేసులో సూరజ్ సింగ్ అనే గాయకుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పోలీసులు అతనిని విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

ఐదుగురికి గాయాలు

రాయ్‌బరేలి : ఎస్‌యువి, ట్రాక్టర్ ట్రాలీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మహిళలు సహా నలుగురు మరణించగా, ఐదుగురు గాయపడ్డారని పోలీసులు మంగళవారం తెలిపారు. బాధితులు లక్నోలోని తెలిబాగ్‌లోని బల్దు బీహార్ దుర్గా మందిర్ ప్రాంతానికి చెందిన వారని తెలిపారు. మహాకుంభ ఉత్సవంలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి ప్రయాగ్‌రాజ్‌కు వెళుతుండగా బడోహర్ ప్రాంతంలోని మున్నిగంజ్ బైపాస్‌లోని కన్హా ధాబా సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని ఒక పోలీసు అధికారి తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు రజనీ దేవి (70), ఆశిష్ ద్వివేది (42), దీపేంద్ర రావత్ (40), మాయా దేవి (45) మరణించినట్లు ప్రకటించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గాయపడిన శుభం (28), లలితా నేగి (47), కవితా రావత్ (40), రజనీ దేవి (50), అనుజ్ కుమార్ త్రిపాఠి (30)లు చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని తదుపరి చికిత్స కోసం రాయ్‌బరేలిలోని ఎయిమ్స్‌కు తరలించారు. ప్రమాదానికి కారణమైన రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

పులిదాడిలో మృతురాలు రాధ కుటుంబాన్ని.. పరామర్శించిన వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ

వయనాడ్(కేరళ) : హైరేంజ్ జిల్లాలో గతవారం పులిదాడి కేసులో మృతిచెందిన రాధ కుటుంబాన్ని వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా మంగళవారం నాడు పరామర్శించారు. 2024డిసెంబరులో తన కుమారుడితో సహా ఆత్మహత్యకు పాల్పడిన కాంగ్రెస్ మాజీ జిల్లా ఆఫీస్ బేరర్ విజయన్ కుటుంబాన్ని కూడా ఆమె ఈ సందర్భంగా పరామర్శించారు.పులి దాడి బాధితురాలి ఇంటికి బయలుదేరే మార్గమధ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ప్రియాంకని చూసిన సిపిఐ(ఎం) పార్టీ కార్యకర్తలు 'గోబ్యాక్'అంటూ గట్టిగా నినాదాలు చేశారు.ఆమె మృతురాలు రాధ ఇంటికి చేరుకున్నారు. జనవరి 24న మనంథవాడీ గ్రామంలోని ప్రియదర్శినీ ఎస్టేట్‌లోని కాఫీ బీన్స్‌ను సేకరిస్తుండగా రాధపై పులిదాడి చేసి చంపిన విషయం సంచలనం సృష్టించింది. ఆ కుటుంబాన్ని ప్రియాంకగాంధీ ఓదార్చినట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి. రాధను చంపిన మ్యాన్‌ఈటర్ టైగర్ చచ్చిపోయి ఉండటంతో దానికి శవపరీక్షనిర్వహించారు. పుల

రోగుల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సాగర్ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నందికొండ: సాగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేట్ ఆస్పత్రులకు పోటీపడే విధంగా వైద్య సౌకర్యాలు, ఆధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని ఎమర్జెన్సీ ,క్యాజువాలిటీ, ప్రసవాలకు సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ సాగర్ ఏరియాస్పత్రిని వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అత్యవసర సేవలు, క్యాజువాలిటీ, సాధారణ ప్రసవాలకు సాగర్ ఏరియా ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మంగళవారం ఆమె సాగర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి, క్యాజువాలిటీ , ఎమర్జెన్సీ, ఎం సి హెచ్ , లేబర్ తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎం. హరి కృష్ణ ,ఆస్పత్రి డాక్టర్లతో మాత, శిశు సంరక్షణ, ప్రసవాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రసవాలతో పాటు , మాత, శిశు సంరక్షణకు డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ఎమర్జెన్సీ ,క్యాజువాలిటీ సేవలతో పాటు, సాధారణ ప్రసవాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ఆసుపత్రికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని దివంగత ప్రధాని నెహ్రూ హయాంలో శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అలాగే ఇక్కడి డాక్టర్లు సైతం ప్రతిభావంతులు ఉన్నారని, మంచి వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె అభినందించారు . ఆస్పత్రికి కావాల్సిన ఏ ఎన్ ఎం లు,ఆశ వర్కర్లు ,102 అంబులెన్స్ వాహనం డ్రైవర్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాత ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆస్పత్రి ఆర్ఎంవో, గైనకాలజిస్ట్, ఇతర డాక్టర్లు ఉన్నారు.

పెద్దవూరలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/నల్లగొండ(పెద్దవూర) : సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిలు,రెసిడెన్షియల్ పాఠశాలలోని స్టోర్ రూములతో పాటు, కిచెన్ ,డైనింగ్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె పెద్దవూర మండల కేంద్రంలోని బాలికల గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలోని సౌకర్యాలు, టాయిలెట్స్, డార్మెటరీ అన్నిటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ ను తనిఖీ చేయగా స్టోర్ రూమ్ లో పరిశుభ్రత లేక పోవడం పై స్టోర్ ఇన్చార్జి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డార్మెంటరీ తనిఖీ సందర్భంగా విద్యార్థులకు కేవలం మంచాలు మాత్రమే ఉండగా,ఎలాంటి పరుపులు లేకపోవడంపై తన దృష్టికి ఎందుకు తెలేదని వార్డెన్ ను ప్రశ్నించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య కేంద్రంలోని అన్ని రిజిస్టర్లను, వార్డులను తనిఖీ చేశారు. నూతనంగా నిర్మాణం చేపట్టిన పీహెచ్ సి భవన నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు.పెద్దవూర తహసిల్దార్ సరోజిని, గిరిజన సంక్షేమ హాస్టల్ సంక్షేమ అధికారి తదితరులు ఉన్నారు .

కనగల్ లో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .మంగళవారం నల్గొండ జిల్లా, కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జడ్పీహెచ్ ఎస్ లో చేపట్టిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను ఆమె తనిఖీ చేసిన అనంతరం తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నూతన భవనం నిర్మాణంతోపాటు, కేజీబీవీ పాఠశాల నూతన భవనాన్ని సైతం పూర్తి చేయాలని, త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందని ఆమె తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వైద్య ఆరోగ్య కేంద్రానికి పంపించిన సామాగ్రిని అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పద్మ ఉన్నారు.

పాఠశాలకు ఐడిబిఐ చేయూత హర్షణీయం

ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు డ్యూయల్ బెంచీల కోసం ఐడిబిఐ వారు రూ1.50లక్షల చెక్కును ఐడిబిఐ బ్యాంక్ రీజనల్ కోఆర్డినేటర్ రవికాంత్,శెట్టిమిర్యాలగూడ బ్రాంచ్‌హెడ్ సూర్య, అన్నపూర్ణ, సూర్యపేట బ్యాంక్ మేనేజర్ కాటన్ నాగ రాజు,మిర్యాలగూడ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ రమేష్ బొడ్డుపల్లి లతో కలిసి ప్రధానోపాధ్యాయులు నీలం సత్యనారాయణకు అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంతఓఓ భూక్య లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల కు చేయూతనిచ్చే ఐడిబిఐ బ్యాంక్ వారికి విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కరువై నందువల్ల విద్యార్థిని విద్యార్థులు అసౌకర్యాలకు గురవుతున్నారని గ్రహించిన ఐడిబిఐ బ్యాంక్ 30 డ్యూయల్ బెస్ట్ బెంచీలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం వెంకట రెడ్డి,ఎం తిరుపతి సతీష్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,హేమ,రషీదా బేగం ,సుమన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డికి చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఆహ్వానం

ప్రజాపక్షం /నార్కట్ పల్లి : ఫిబ్రవరి 2వ తారీఖు నుండి 9వరకు అంగరంగ వైభవంగా జరగనున్న మండలంలోని చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,దేవాలయ సిబ్బందితో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.అదేవిధంగా జిల్లా మంత్రి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో పాటు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను కూడా బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవాదాయ శాఖ ఇఒ నవీన్ కుమార్, దేవాలయ ప్రధాన అర్చకులు పోతులేటి రామలింగేశ్వర శర్మ,స్థానిక నేతలు కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,జర్రిపోతుల భరత్,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, నేతగాని కృష్ణ,వడ్డే భూపాల్ రెడ్డి, చెర్వుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, వరాల రమేష్,గడుసు శశిధర్ రెడ్డి,కిట్టు పాల్గొన్నారు.

ప్రజలకు వారధి 'ప్రజాపక్షం'

ప్రజాపక్షం/కోదాడరూరల్: ప్రజాక్షేత్రంలో జరిగే అన్యాయాలను తెలుపుతూ, ప్రజలకు, అధికారులకు వారధిగా ఉంటూ సమన్వయం చేస్తూ నిజాలు బయటకి తీసేదే ప్రజాపక్షం అని కోదాడ తహసిల్దార్ వాజిద్‌అలీ అన్నారు. మంగళవారం కోదాడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాల అమలు, వాటి పనితీరు, వాటి లోపాలను వెలిబుచ్చుతూ ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని అధికారులకు అందిస్తూ బాధితులకు వెన్నుగా ఉంటూ తోడ్పాటు అందించేది ప్రజాపక్షం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ రిపోర్టర్ గెల్లా పవన్‌కుమార్, అనంతగిరి మండల రిపోర్టర్ మణికంఠ, షేక్ రహీం, అమరబోయిన వీరబాబు, గడ్డం అంజి తదితరులున్నారు.

నా భర్త నాకు కావాలి..

ఎన్‌టిఆర్ కాలనీలో అత్త ఇంటి ఎదుట కోడలు ధర్నా

ప్రజాపక్షం/సూర్యాపేట: నా భర్త నాకు కావాలంటూ ఓ మహిళ జిల్లా కేంద్రంలోని 9వ వార్డు ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన భూపతి సరిత(రాజేశ్వరి) మంగళవారం అత్తగారి ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 ఫిబ్రవరి 10న జిల్లా కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన బూపతి నరేందర్‌తో తన వివాహమైనట్లు తెలిపారు. ఆయన తండ్రి మరణానంతరం ఆర్‌టిసి కండక్టర్‌గా యాదగిరిగుట్టలో డిపోలో గత నాలుగు నెలల క్రితం ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగం రావడంతో మరో వివాహం చేసుకుంటానని నిత్యం వేధిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త కుటుంబ సభ్యులు తనను వ్యక్తిగత దూషణ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రూ. 15లక్షలు కట్నం, 10తులాల బంగారాన్ని తన పుట్టించి వారు పెట్టగా అదనపు కట్నం ఇవ్వాలని లేదంటే ఇంకో వివాహం చేసుకుంటానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 6న విడాకుల కాగితాలు కోర్టు ద్వారా పంపారని, ఈనెల 6న కోర్టులో హాజరైన తాను తన భర్త తనకు కావాలని కోర్టుకు విన్నవించినట్లు పేర్కొన్నారు. తనను వేధిస్తున్న భర్తపై చర్యలు తీసుకోని జిల్లా అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

గోపాల మిత్రలను ఆదుకునే నాథుడే లేడా...

ప్రజాపక్షం/గుండాల: గత 24 సంవత్సరాలుగా పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థలలో విధులు నిర్వహిస్తు, రైతు ఇంటి ముంగిట్లో పశువులకు కృత్రిమ గర్భధారణ సేవలందిస్తూ పశువైద్యానికి, రైతులకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కలిసి పశువులకు సంక్రమించే వివిధ రకాల వ్యాధుల నివారణ మందులు అందజేస్తూ వ్యాధుల నివారణకు కృషి చేస్తూ, అత్యవసర సమయాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా రైతులకు అండగా సేవలందిస్తున్న గోపాల మిత్రల జీవితాల్లో మాత్రం వెలుగులు కరువయ్యాయయన్నారు. గోపాల మిత్రలు వేతనాలు లేక తీవ్ర కష్టాల్లో కూరుకుపోయారని గోపాల మిత్రల జిల్లా గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలలుగా గోపాల మిత్రలకు వేతనాలు అందక పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోపాల మిత్రలకు వేతనాలు అందించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద భీమా, డబుల్ బెడ్రూం, రాయితీపై ప్రత్యేక వాహనాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన గోపాల మిత్రలకు ప్రమోషన్లతో పాటు, వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేశంలో శాంతి భద్రతలు క్షీణించాయి

ప్రజాపక్షం/ ఎర్రవల్లి : దేశంలో శాంతిభద్రతలు క్షీణించాయని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల పై హత్యలు, దాడులు జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండల పరిధిలోని వావిలాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన్ సామాజ్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. హర్యాన రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శి హర్భిలాస్ రజ్జుమజర హత్యను ఖండిస్తూ నిరసనకు చేపట్టారు. దేశంలో బహుజన్ సమాజ్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక హత్యలు, దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. మహనీయుల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకవెళ్లే బహుజన్ నాయకుల పై భారతీయ జనతా పార్టీ కుట్రలన్ని హత్యలు దాడులకు పాల్పడుతుందన్నారు. నిరసన కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ లక్ష్మన్న, ఆకేపోగు వినోద్ కుమార్, దివాకర్, సురేష్, దుబ్బన్న ఉన్నారు.

9 కిలోల గంజాయి పట్టివేత

ముగ్గురు అరెస్టు, రిమాండ్
కేసు వివరాలు వెల్లడించిన కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి

ప్రజాపక్షం/కోదాడ: 9 కిలోల 345 గ్రాముల గంజాయిని మోతె పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కోదాడ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం శివారులోని సింగరేణి టోల్ ప్లాజా సమీపంలో గల బాలభాస్కర విజయరామరాజు వెంచర్‌లో ఉండగా అదే సమయంలో ఖమ్మం వెపు నుండి స్కూటిపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు టోల్ గేటు వద్ద పోలీసులు ఉన్నారా లేదా అని చూడటానికి స్కూటీ ఆపగా అనుమానం కలగడంతో ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. ముగ్గురు వ్యక్తులు ఎ1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన బుర్రం సాయికుమార్, ఏ2 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతరామరాజు కాలనీకి చెందిన గుండి మురళికృష్ణ, భద్రచలం, ఏ3 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజుపేట కాలనీకి చెందిన బాణోతు ఫణికుమార్‌ను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్నటువంటి బ్యాగ్‌ను తనిఖీ చేయగా నాలుగు ప్యాకెట్లను గుర్తించారు. వాటిని తనిఖీ చేయగా తొమ్మిది కేజీల 345 గ్రాముల గంజాయి ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటితో పాటు రెండు సెల్‌ఫోన్లు, ఒక హీరో స్కూటీని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, ఐడిపార్టీ హెడ్ కానిస్టేబుల్ బాల్తో శ్రీనివాస్, సతీష్‌నాయుడు, ఎల్లారెడ్డి, బండి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎంపి బాబుపై దాడికి యత్నం..

డబ్బులు ఇవ్వాలని బెదిరించిన వ్యక్తులు
పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణంలోని మట్టపల్లి రోడ్‌లో ఉన్నటువంటి ఆర్ఎమ్‌పి వైద్యులు ఎస్.కె హుస్సేన్ బాబు పై ముగ్గురు వ్యక్తులు దాడికి యత్నించినట్లు ఆర్ఎమ్‌పి వైద్యులు ఎస్‌కె. బాబు పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు లాగే మంగళవారం కూడా తన క్లినిక్‌లో ఉండగా టిజి 29 0373 ఎర్తిగా కారులో ముగ్గురు వ్యక్తులు వచ్చి తాను వైద్యం చేసేందుకు అనుమతులు ఉన్నాయా అంటూ బెదిరించ సాగారు. మీ క్లినిక్‌పై జిల్లా వైద్యాధికారి దాడి చేస్తారని ఆదాడిని ఆపాలంటే తమకు రూ. 1లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారని,పెద్దగా అరుస్తూ బెదిరిస్తూ భయాభ్రాంతులకు గురి చేయడాన్ని గమనించిన చుట్టుపక్కల ప్రజలు అక్కడికి వచ్చి మీరు ఎవరూ ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని నిలదీయటంతో సదరు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయేందుకు ప్రయత్నించగా స్థానికులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించానని తెలిపారు. పోలీసులు సదరు వ్యక్తులను విచారించగా కోదాడ పట్టణంలోని స్నేహ నర్సింగ్ కళాశాల వాటాదారుడు అయిన షేక్.ఖాసీం,షేక్. ఇమ్రాన్‌లు కలిసి షేక్. అజహర్ బాబాతో పథకం ప్రకారం తనపై దాడి చేసి, హత్యచేయుటకు వచ్చినారని ఆర్ఎమ్‌పి బాబు అనుమానం వ్యక్తం చేశారు. పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు ఇటీవలె బాబు క్లినిక్‌పై డిఎమ్‌అండ్‌హెచ్‌ఓకు పిర్యాదు చేయడం జరిగిందని,గతంలో వివిధ దినపత్రికలల్లో వచ్చిన క్లిప్పింగ్‌లు జిరాక్స్ తీసుకుని తనను బెదిరించినట్లు తెలిపారు. కోదాడలోని స్నేహ కళాశాలకు చెందిన ఖాసీం, ఇమ్రాన్,తారా టీస్టాల్ యజమాని అజార్‌బాబాలు ఎస్.కె బాబును బెదిరించాలని తమను పంపించినట్లు సదరు వ్యక్తులైన వీరబోయిన లింగయ్య, మహేస్,బయ్య రాజేష్‌లు చెబుతున్నారని ఎస్‌కె. బాబు తెలిపారు.

ఎర్రవల్లి ఎంపిడిఒగా సాహిద్ ఖాన్

ప్రజాపక్షం/ ఎర్రవల్లి : ఎర్రవల్లి మండలం నూతన ఎంపీడీవోని ఎర్రవల్లి మండల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసిన అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, ఎర్రవల్లి మండలం ఎంపీడీవో గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నూతన ఎంపీడీవో సాహిద్ ఖాన్ ని వారి ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజి సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి , రంగన్న, అంజి పరశురాం, రాథోడ్ పాల్గొని స్వాగతం చెప్పడం జరిగింది.

యువత నడవడికపైనే దేశ భవిష్యత్

ప్రజాపక్షం/అనంతగిరి: దేశ భవిష్యత్ యువత నడవడికపై ఆధారపడి ఉన్నదని కోదాడ డిఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి లపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు, చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారని, త ద్వారా దేశం యువశక్తిని కోల్పోతుందని, ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బ తిస్తాయని అన్నారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల వారి కుటుంబం వీధి పాలవుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని కోరారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకుని, మంచి నడవడికతో ముందుకు సాగి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సిఐ రజితారెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్, అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ జయపాల్‌రెడ్డి, ఎవో పాండురంగప్రసాద్, భూపతిరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎంవి శివ ప్రసాద్, వెంకటేశ్వరరావు, పోలీస్ కళా బృందం యల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు
జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/నూతనకల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి మౌళిక వసతుల రూపకల్పనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. అనంతరం మండలంలోని గుండ్లసింగారం గ్రామంలోని కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణిస్త్రీలకు ఓపి సేవలు, హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఆయన వెంట ఆర్‌డిఓ వేణుమాధవ రావు, మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపిడిఓ సునీత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ప్రజాపక్షం/కోదాడ: కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూనిటైడ్ పెన్షన్ నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా జనవరి 28న ఉద్యోగ ఉపాధ్యాయులు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత ఉద్యోగ కుటుంబ సామాజిక భద్రతకు ఏకైక పరిష్కార మార్గం పాత పెన్షన్ విధానమేనని తెలిపారు. ఉద్యోగి తన వాటా సొమ్మును చెల్లించి పొందే కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం సిపిఎస్, యూపిఎస్ విధానాల ద్వారా మేలు జరగదని, నష్టదాయకమని, కార్పోరేట్ సంస్థలకే మేలు జరుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వాన్ని యుపిఎస్ విదానంలోఉంటారా, పాత పెన్షన్ విధానానికి వెళ్తారా అని అడిగిన సందర్భంగా ఖచ్చితంగా స్పష్టంగా ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్తార్, వేణుకుమార్, జానకిరామ్, శ్రీనివాస రావు, రవి, జానీమియా, బాలస్వామి, సరిత, పద్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాలకవర్గానికి నేడు సన్మానం

ప్రజాపక్షం/ హాలియా: హాలియా మున్సిపాలిటీ పాలకవర్గం సభ్యులకు నేడు మున్సిపల్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ పాలకవర్గం మొన్నటితో గడువు ముగిసిందని తెలిపారు. గత పాలకవర్గం సభ్యులకు నేడు హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

రేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేతరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతి పత్రం అందజేశారు.గ్రామంలో అరుపులైన వారికి రేషన్ కార్డు రాలేదని కలెక్టర్‌కు వివరించారు. ఇటీవల జరిగిన గ్రామ సభలో కూడా అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో వావిళ్ళ నరసింహా, అయితగోని వెంకటయ్య ప్రసాద్, దామర మల్లేష్ ,వావిళ్ళ దే

కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

ఆధునీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మంజిల్లాలో ఉన్న భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్తరామ దాసు కళాక్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయాలని, సైడ్ ఫ్యాన్లను తొలగించి ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వెనక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. కళాక్షేత్రంలో సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండాలన్నారు. ప్రేక్షకులకు ఇబ్బందులు కలుగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఈఈ వెంకటరెడ్డి, డిఈ మహేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ : మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయనున్న భవనాన్ని పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు వీలుగా మహిళా మార్టును ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంజిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసేవిధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళా స్టోరీని డాక్యూమెంట్ చేస్తూ స్టోరీ రూపంలో ప్రొడక్ట్ పక్కన ప్రదర్శించేవిధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్‌లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళా మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నీచర్ ఇతర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఫిబ్రవరి మూడో వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యేవిధంగా కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మంజిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని సూచించారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, అదనపు డిఆర్‌డివో నూరుద్దీన్, ఇంచార్జి ఎస్సి కార్పోరేషన్ ఈడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను బిచ్చగాళ్లుగా చూడొద్దు

రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్

ప్రజాపక్షం/కొణిజర్ల : రేయనక పగలనక ఎండకు వానకు కష్టపడి పండించి దేశానికి అన్నంపెట్టే రైతులను బిచ్చగాళ్లను చూసినట్లు చూడొద్దని రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిదిలోని రామనర్సయ్యనగర్‌లో మంగళవారం సలీంఖాన్ అధ్యక్షతన జరిగిన రైతుసంఘం గ్రామశాఖ మహాసభలో వారు మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రైతు సంక్షోభంనుంచి రైతులను కాపాడుకోవాలంటే పంటకు గ్యారంటీ మద్దతు ధర కల్పించాలని అన్నారు. కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సోమనాథన్ కమిటి సిఫారసు అమలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అటవీహక్కుల చట్టం ద్వారా పోడుభూములకు పట్టాలు ఉండి వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు జెఎల్‌జి బ్యాంకు రుణాలను మాఫి చేయాలని అన్నారు. ఈ మహాసభలో సంఘం జిల్లా నాయకులు దొబ్బల కృష్ణ, కొండా రామకృష్ణ, కంపసాటి వెంకన్న, గుగులోత్ శ్రీను, మంగీలాల్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, భూక్యా శోభన్, ధర్మసోత్ లక్యా, కృష్ణ, సోనా తదితరులు పాల్గొన్నారు. రైతుసంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా పఠాన్ సలీంఖాన్, ప్రధానకార్యదర్శిగా గుగులోత్ శ్రీనుతోపాటు 11 మందిని కమిటి సబ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సూపర్ బజార్లను అభివృద్ధి పరచాలి

కార్మికులకు మెరుగైన సేవలు అందించాలి ఎఐటియుసి

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :- సింగరేణి కార్మికుల గృహ అవసరాలను తీర్చడానికి సూపర్ బజార్లను అభివృద్ధి పరచాలని ఎఐటియుసి నాయకులు వంగా వెంకట్, ఎస్‌విరమణ మూర్తి మంగళవారం సింగరేణి సిఎండి బలరాం ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాటి సిఅండ్ ఏండి బిఎన్ రామన్ మొదట కొత్తగూడెం లో సూపర్ బజార్ ను స్థాపించి అన్నీ రకాల వస్తువులను ఒకే చోట లభించేలా చేశారని, ఈ సూపర్ బజార్ల నిర్వహణకు ఒక ఏండి ని కూడా నియమించారని, ఈ సూపర్ బజార్లు ఇప్పుడు కార్మికుల అవసరాలకు తగ్గట్టుగా సేవలు అందించలేక పోతున్నాయని, వాటిని అభివృద్ధి పరచి సరైన పాలనాధికారులను నియమించి కార్మికుల కుటుంబాల అవసరాలను తీర్చాలని తెలిపారు. సూపర్ బజార్ కార్మికులకు పే రివిజన్, ఏరియర్స్ చెల్లించాలని, అర్హత కలిగిన సిబ్బందిని నియమించాలని, సూపర్ బజార్లను కంప్యూటరైజేషన్ చేయాలని కోరారు. డిజిటల్ పేమెంట్ సిస్టమ్ ను అమలు చేయాలని, అవినీతిని నిర్మూలించాలని, రామవరం లో పాతబడిన సూపర్ బజార్ స్థానం లో కొత్త కాంప్లెక్స్ నిర్మించాలని, అన్నీ రకాల సరుకులు అందుబాటులో ఉంచడానికి బడ్జెట్ సపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. సానుకూలంగా స్పందించిన సి అండ్ ఏండి సూపర్ బజార్ల అభివృద్ధికి చర్యలు తీసుకొని, కార్మికులకు మెరుగైన సేవలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

నల్ల రిబ్బన్లతో నిరసన

ప్రజాపక్షం/కల్లూరు:మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఉద్యోగులు నిరసన కల్లూరు లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. అచ్చంపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి పై దాడి చేయడంపై ఖండిస్తూ నల్లరిబల్లతో విధులు నిర్వహించారు. రైతుల ముసుగులో కార్యాలయంలోకి వచ్చి చైర్మన్ పై దాడి చేయడం పట్ల ఖండిస్తూ ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. రైతుల ముసుగులో మొన్న పరిగి నేడు అచ్చంపేట కార్యాలయం కార్యదర్శి మరియు చైర్మన్ లపై భౌతిక దాడి చేయడం హేయమైన చర్యని కల్లూరు మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాత్విక, సంపత్, నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.
ఫొటో నెం.28కరకగూడెం01:తనిఖీ చేస్తున్న పిఒ రాహుల్

ఆశ్రమ పాఠశాలను ఐటిడిఎపిఒ రాహుల్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/కరకగూడెం:మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం భద్రాచలం ఐటిడిఎపిఒ రాహుల్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు కావాల్సినవన్నీ పెట్టాలని ,లేని యెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు సక్రమంగా బోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరరావు, వార్డెన్ శేఖర్, ఎ ఐపిఒ కుమార్, ఎంఇఒ మంజుల, ఆర్ఐ పోలేబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.

పెరిగిన దొంగతనాలు-లాకర్లకు డిమాండ్

ప్రజాపక్షం/ఖమ్మం : ఉమ్మడి ఖమ్మంజిల్లాలో దొంగతనాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రెండు రోజుల క్రితం పాల్వంచ పట్టణం నవభారత్ కాలనీలో జరిగిన దొంగతనం సంచలనం సృష్టించింది. పెద్ద మొత్తంలో దోపిడీ జరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సిసి ఫుటేజీలు ఉన్న దొంగలను గుర్తించడానికి వీలు పడటం లేదు. ఎత్తుకు పైఎత్తు అన్నట్లుగా దొంగలు వ్యవహరిస్తున్నారు. ముసుగులతో ఇండ్లలో జొరబడుతుండడంతో సిసి ఫుటేజీ ఏ సమయంలో వచ్చారు, ఎటువైపు వెళ్లారు అనేది తప్ప దొంగలు ఎవరో గుర్తించేందుకు వీలుపడటం లేదు. ఇక దొంగలు ఇంట్లో ఉంటే ఓ రీతిన, లేకుంటే మరో రీతిన దొంగతనాలు జరగడంతో బంగారం, నగదు ఇంట్లో ఉంచుకునేందుకు జంకుతున్నారు. బ్యాంకులో దాచుకుంటే అవసరమైనప్పుడు తెచ్చుకోవచ్చునన్న భావన పెరిగిపోతుంది. దీనితో బ్యాంక్ లాకర్లకు డిమాండ్ పెరుగుతుంది. నవభారత్ కాలనీలో దొంగతనం తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లాకర్ల డిమాండ్ దృష్ట్యా ఓ బ్యాంక్ అత్యవసరంగా ప్రత్యేక లాకర్లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. తరచూ దొంగతనాలు జరుగుతుండటం, దొంగలు స్థానికులు కాదన్న ప్రచారం జరుగుతన్న నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.

తపాలా సేవలు ప్రజల ముంగిట్లో...

170 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర

ఫిబ్రవరి ఒకటిన తపాలా జీవిత బీమా దినోత్సవం

ప్రజాపక్షం/ఖమ్మం : తపాలా సేవలను మరింతగా ప్రజల ముంగిటకు తీసుకురానున్నట్లు పోస్టల్ ఎస్‌పి వి. వీరభద్రస్వామి తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద తపాలా వ్యవస్థగా భారతీయ తపాలా శాఖ గుర్తింపుపొందిందని 164972 పోస్టాఫీసులతో శాఖ పనిచేస్తుందని ఆయన తెలిపారు. తపాలా బీమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక సామాజిక రంగాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం మారుతున్న దశలో 141 సంవత్సరాల క్రితం తపాలా శాఖ జీవిత బీమాను ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక సంబంధమైనటువంటి సేవలు, సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పొదుపు పథకాల ద్వారా ప్రజల ఆర్థిక ఉన్నతికి సహకారం అందిస్తున్నామన్నారు. పోస్టాఫీసు ద్వారా అందిస్తున్న తపాలా జీవిత బీమా , సురక్ష, సంతోష్, సువిధ, సుమంగల్, యుగల్ సురక్ష, బాలజీవన్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వీరభద్రస్వామి కోరారు.

రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ వ్రాశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ లేఖలో ప్రధాన రహదారుల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణం, బ్రిడ్జిల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్ నిర్మాణం, నూతన జాతీయ రహదారుల నిర్మాణం, పాత బైపాస్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. జాతీయ రహదారుల నిర్మాణంతో పక్క రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. దేశంలోనే దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, గిరిజన సంప్రదాయానికి నిలువుటద్దమైన మేడారం జాతర (తెలంగాణ కుంభమేళా)కు దేశ నలుమూలల నుంచి పర్యాటకులు భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, వ్యవసాయోత్పత్తులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. పర్యాటక అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేంద్ర మంత్రితో పాటు రీజినల్ ఆఫీసర్, నేషనల్ హైవేస్ హైదరాబాద్‌కు కూడా మంత్రి తుమ్మల లేఖ వ్రాశారు.

ఖమ్మం నాయుడుపేట జంక్షన్ నుండి మున్నేరు బ్రిడ్జి వరకు నాలుగు లైన్ల రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయాలని కోరారు.

ఖమ్మం, అశ్వారావుపేట రోడ్డులో కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట నాలుగు పట్టణాల్లో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సైడ్ కాలువలు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయాలన్నారు.

వైరా వద్ద కట్టలేరు వాగుపై, సత్తుపల్లి వద్ద తమ్మిలేరు వాగుపై బ్రిడ్జిలను విస్తరించి నూతనంగా విస్తరించాలని కోరారు.

నూతనంగా 365ఎ జాతీయ రహదారి కోదాడ ఖమ్మం మధ్య నిర్మించడం జరిగిందని గతంలో నిర్మించిన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కోదాడ ఖమ్మం రోడ్డులో వెంకటగిరి నుంచి వెంకటాపురం వరకు రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు. సారపాక నుంచి ఏటూరునాగారం వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని, జగ్గయ్య పేట నుంచి కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ మీదుగా నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని, సారపాక నుంచి రేచర్ల (ఆంధ్రప్రదేశ్) వయా బూర్గంపాడు, వెంకటాపురం, ముల్కలపల్లి, దమ్మపేట, మందలపల్లి, ఆళ్లపల్లి వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని కోరారు. వీటి వల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడి అభివృద్ధి జరుగుతుందని లేఖలో పేర్కొన్నారు.

'త్రిష బ్యాటింగ్' అదుర్స్!

విశ్వవేదికపై భద్రాచలం యువతి రికార్డు

ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచలం పట్టణానికి చెందిన యువతీ తన బ్యాటింగ్‌తో విశ్వ వేదికపై ఒక కొత్త రికార్డును సృష్టించింది. 53 బంతుల్లో 1 10 పరుగులు సాధించి సరి కొత్త రికార్డును నెలకొల్పింది. మహిళా టి 20 అండర్ 19 వరల్డ్ కప్‌లో ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న మహిళ ల అండర్ 19 టి 20 వరల్డ్ కప్‌లో భాగంగా భారత్, స్కాట్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో త్రిష పరుగుల వర్షం కురిపించింది. 53 బంతులను ఎదుర్కొన్న త్రిష 110 పరుగులు చేయగా ఇందులో నాలుగు సిక్స్‌లు, 13 ఫోర్లు ఉన్నాయి. భద్రాచలంకు చెందిన ఈ తెలుగమ్మాయి వరల్డ్ రికార్డు సాధించడంతో యావత్ దేశం హర్షాతిరేఖలు వ్యక్తం చేసింది. స్వగ్రామం భద్రాచలంలో సంబురాలు మిన్నంటాయి. చిన్ననాటి నుండి క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్న త్రిష తండ్రి రామిరెడ్డి వద్ద క్రికెట్ ఓనమాలు నేర్చుకుంది. స్కూల్ దశలోనే క్రికెట్ టోర్నమెంట్స్‌లో పాల్గొంటూ ప్రతిభ చూపుతూ అండర్ 19కు ఎంపికైంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మేటి క్రికెటర్‌గా ఎదుగుతుంది. త్రిష ప్రపంచ రికార్డు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. భద్రాచలంలో క్రికెట్ అభిమానులు భారీ మోటార్ సైకిల్ రాయ్‌లీ నిర్వహించారు. జయహో భారత్ త్రిష సూపరంటూ ర్యాలీ సాగింది. జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు త్రిషను అభినందించారు.

గద్దర్‌ను విమర్శించడమంటే.. తెలంగాణ ఉద్యమాన్ని కించపరచడమే

ప్రజాపక్షం/అశ్వాపురం:కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజ య్ ప్రజా యుద్ధ నౌక గద్దర్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండల ముఖ్య కార్యకర్త సమావేశంలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాహి త్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధ నౌక గద్దర్‌పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడటంసిగ్గు చేటు అన్నారు. బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్‌కు అవార్డ్ ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. అందుకే బండి సంజయ్ బహిరంగ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధ చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అక్కెనపల్లి నాగేంద్రబాబు, కళ్యాణ్, సురేష్, రమేష్, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంజిల్లాలో 20 గ్రామాలకు అందిన పథకాలు

ఆ గ్రామాల్లో నాలుగు పథకాలు పూర్తి

ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు సంబంధించి రైతు భరోసా ఆ గ్రామాలకు సంబంధించిన రైతుల ఖాతాల్లో జమైంది. ఖమ్మంజిల్లాలోని 20 మండలాల్లో మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి అక్కడ నాలుగు పథకాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అమలు ప్రారంభమైంది. కూసుమంచి మండలంలోని ధర్మతండా, రూరల్ మండలంలో ఆరెంపుల, నేలకొండపల్లి మండలంలోని కొంగర, తిరుమలాయపాలెం మండలంలోని ఎలువారిగూడెం, రఘునాథపాలెం మండలంలోని మల్లేపల్లి గ్రామాల్లో పథకాలు అమలు జరుగుతున్నాయి. బోనకల్ మండలంలోని గార్లపాడు, ఎర్రుపాలెం మండలంలోని రాజు దేవరపాడు, చింతకాని మండలంలోని రేపల్లేవాడ, మధిర మండలంలోని చిలుకూరు, ముదిగొండ మండలంలోని ఖానాపురం, ఏన్కూరు మండలంలో రేపల్లేవాడ, కొణిజర్ల మండలంలో చిన్నగోపతి, వైరా మండలంలో పుణ్యపురం, సింగరేణి మండలంలో కొత్తతండా, కామేపల్లి మండలంలో పొన్నెకల్లు, వేంసూరు మండలంలో చిన్నమల్లెల గ్రామాల్లో పథకాలు ప్రారంభమైంది. పెనుబల్లి మండలం రామచంద్రాపురం, కల్లూరు మండలం తూర్పులోకారం, సత్తుపల్లి మండలం కొత్తూరు, తల్లాడ మండలం కొడమటిమెట్టలో ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి మండలం కొత్తూరులో అత్యధికంగా 135 ఇండ్లను కేటాయించగా అతి స్వల్పంగా కొంగర గ్రామంలో 28 ఇండ్లను కేటాయించారు. నూతన రేషన్ కార్డులకు సంబంధించి అత్యధికంగా చిన్నగోపతి గ్రామంలో 114 కేటాయించగా అత్యల్పంగా గార్లపాడు కేలం 16 రేషన్‌కార్డులను మాత్రమే అందజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి అత్యధికంగా ఆరెంపుల గ్రామంలో 135 మందికి వర్తింపజేయగా తూర్పులోకారంలో కేవలం నలుగురికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించారు. రైతుభరోసాకు సంబంధించి అత్యధికంగా రాజుదేవరపాడులో 2,188 ఎకరాలకు రైతు భరోసా అందించగా అతిస్వల్పంగా తూర్పులోకారంలో 85 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అందించారు.

డిఇఒ అక్రమాలపై విచారణ జరిపించాలి

టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు

ప్రజాపక్షం/నేలకొండపల్లి:జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమాల పై విచారణ జరిపించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల బదీలీల కౌన్సిలింగ్ లో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. డీఈవో తీరు పై రాష్ట్ర, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కు 36 మంది స్పాజ్ ఉపాధ్యాయులు 45 మంది పరస్పర బదిలీలలో జిల్లా కు వస్తే నేటికి వారికి నియామకపు ఉత్తర్వులు ఇవ్వలేదని ఆరోపించారు. గత బదిలీలలో కూడ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. డీఈవో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వర్క్ అడ్జస్మెంట్ పేరుతో వందలాది మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పెట్టి నిబంధనలకు నీళ్లు వదిలారని అన్నారు. డిప్యూటేషన్లు పెట్టిన ఉపాధ్యాయుల స్థానంలో కొత్త ఉపాధ్యాయుల నియామకం జరిగినా వారిని రిలీవ్ చేయకుండా నిమ్మకునీరెత్తిన్నట్లు గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కుంటున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయు బదిలీల కౌన్సిలింగ్ లో నిబంధనలు పాటించాలని కోరారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రామారావు, చీనా, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైరా మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు స్వాధీనం

98 సర్వే నెంబర్ వద్ద సూచికల బోర్డులు ఏర్పాటు
గుట్ట రిజిస్ట్రేషన్ రద్దుకు రెవెన్యూ అధికారులు సిద్ధం
కదిలించిన'ప్రజాపక్షం' వరుస కథనాలు

275.55 గజాల స్థలం 705.55 గజాలు ఎలా అయింది..?

ప్రజాపక్షం/వైరా:వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సర్వే నెంబర్ 98లో ఉన్న గుట్ట అక్రమణపై అధికారులు ఇప్పటికైనా సిగ్గు శిలుస్తారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో సర్వే నెంబర్98లో ఉన్న ప్రభుత్వ గుట్టను కొంతమంది వ్యక్తుల వారు అక్రమణకు గురిచేసుకోవడం జరిగింది. ప్రభుత్వ గుట్ట స్థలం అని ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీని కూడా హుహాయం చేశారు. అప్పటి రిజిస్ట్రార్ శ్రీప్రియ్య ఎలా ప్రభుత్వ గుట్టను రిజిస్ట్రేషన్ చేశారు. రిజిస్టర్‌కి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోలేదు. 275.55 గజాలుఉన్న స్థలాన్ని 709.55 గజాలుగా రిజిస్ట్రేషన్ చేశారు. అంటే 434 గజాల భూమి ఎక్కడ నుండి వచ్చింది. ఎక్కడైనా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో ఉన్న భూమి ఉన్న దానికంటే రెండింతలు పెరుగుతుందా. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చింది. దాని కన్నా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించారు. కిడా కలెక్టర్ పి.గౌతమ్ ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమించుకుంటే వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు ఏర్పాటు చేయాలని అన్నారు. భూములు ఆక్రమణ పట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సూచికల బోర్డులు ఏర్పాటు చేశారు. సాయిబాబా గుడికి వెళ్లే రోడ్డు మూల మీద గుట్ట ప్రక్కన వేసిన రేకుల షెడ్డుపై కూడా అధికారులు చర్యలు ప్రారంభించారు.

రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు....ప్రభుత్వ గుట్టను రిజిస్ట్రేషన్ చేయడం పట్ల

మార్కెట్ డైరెక్టర్‌గా మాదాసి సునీల్

ప్రజాపక్షం/వీణవంకః నూతనంగా జమ్మికుంట మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తగా అహర్నిశలు పార్టీకోసం పనిచేసి పార్టీ జెండాను మోసిన వీణవంకకు చెందిన మాదాసి సునీల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ మేరకు ఆయన మంగళవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా మాదాసి సునీల్ మాట్లాడుతూ అహర్నిశలు పార్టీకి కృషి చేస్తూనే పాటు రైతుల కష్టనష్టాలను ప్రభుత్వం, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి గిట్టుబాటు ధరతో పాటు అన్ని విధాల తోడ్పడతానన్నారు. తనకు సహకరించిన మంత్రులు, కాంగ్రెస్ హుజురాబాద్ నియోకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, సీనియర్ నాయకులు కొమ్మిడి రాకేష్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పోడు రైతులకు పట్టాలివ్వాలి

ప్రజాపక్షం / కోనరావుపేట ః రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కొండ చెరువు అటవీ ప్రాంతంలో సర్వే నెంబర్ 13,14లో 80 ఎకరాలు పోడు భూమిని సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని, వారిపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ కడారి రాములు డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుండి 80 ఎకరాలు సాగు చేస్తున్న దానిని ప్రభుత్వం పరిశీలన చేసి రైతులకు పట్టాలు ఇవ్వాలని వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరారు. రైతుల మీద పెట్టిన అక్రమ కేసులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గాజుల పోశెట్టి, కడకుంట్ల రాయనర్సు, జింక రాజవ్వ, కడకుంట్ల అర్జున్, పోకలకార్ సత్తి బాయ్, జ్యోతిలక్ష్మి , జింక రాములు, రాజవ్వ, మార్వాడి లింగవ్వ రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రత

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ః జిల్లాలోనే బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం సెంటర్‌లో వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని అదనపు ఎస్పీ డి. చంద్రయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు ఎస్పీ డి. చంద్రయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ డి. చంద్రయ్య మాట్లాడుతూ బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమమని అన్నారు. బ్యాంక్ బ్రాంచీ, ఏటిఎం కేంద్రాలు నిర్దేశిత భద్రతప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వద్ద ఎలక్ట్రానిక్ అలారం సిస్టం అందుబాటులో ఉండాలని, బ్యాంక్ కార్యాలయాలు, ఏటిఎం సెంటర్ వద్ద తప్పనిసరిగా పని చేసే సిసి కెమెరాలు ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. ఏటిఎం సెంటర్ లోపల మాత్రమే కాకుండా బయట కూడా సిసి కెమెరాలు ఉండాలని అన్నారు. ఏటిఎం సెంటర్ వద్ద సెక్యూరిటి గార్డులను అప్రమత్తంగా ఉండాలని చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున్, బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

1437మంది రైతు ఖాతాల్లో సొమ్ము

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా పథకం ద్వారా మండలంలోని ఇటిక్యాల రెవిన్యూ గ్రామ పరిధిలోని 1437 మంది రైతులకు రైతు భరోసా నిధులు సోమ, మంగళవారం జమైనట్లు మండల వ్యవసాయాధికారి వసంతరావు తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో రూ. 1.84కోట్లు జమ అయినట్లు తెలిపారు. ఇటిక్యాల రెవిన్యూ పరిధిలోని కొత్తపేట, లింగారెడ్డి పల్లి గ్రామాల రైతుల ఖాతాల్లో డబ్బులు జమైనట్లు తెలిపారు. కాగా మొదటగా మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి రైతు భరోసా నిధులు జమ చేయగా, మిగిన అన్ని గ్రామాల రైతులకు త్వరలోనే రైతు భరోసా డబ్బులు జమ కానున్నట్లు పేర్కొన్నారు.

యుపిఎస్ వద్దు... పాత పెన్షన్ విధానమే ముద్దు

ప్రజాపక్షం / ధర్మపురి ః యూపిఎస్ విధానం వద్దు పాత పెన్షన్ విధానమే ముద్దంటూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ పెన్షన్ విదానంపై జారీ చేసిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తు మండలంలోని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూపిఎస్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఎస్‌సిపిఎస్‌ఈయూ జిల్లా కార్యదర్శి బండారి సతీష్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని దశాబ్ద కాలాలుగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్పోరేట్ శక్తులకు తలొగ్గి యూపిఎస్ విధానం అమలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని అందుకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాన పవన్ కుమార్, శాందారి రాజేష్, చల్ల కృష్ణ, చుంచు కాల శ్వేతరాణి, స్వప్న, రేణుక, మమత తదితరులు ఉన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ః 59 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్‌లో లబ్దిదారులకు జగిత్యాల ఎంఎల్ఏ డా.సంజయ్‌కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. జగిత్యాల పట్టణానికి చెందిన 202 లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన 2 కోట్ల 2 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో రామ్మోహన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అదువాల జ్యోతిలక్ష్మణ్, గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ ఖాదర్, ముజాహిద్, బాలే శంకర్, మాజీ కౌన్సిలర్‌లు, కో అప్షన్ సభ్యులు, పట్టణ ,వార్డు నాయకులు , మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అతిపెద్ద విద్యుత్‌ప్లాంట్‌గా రామగుండం

అభిప్రాయాలు నమోదు
పెద్దపల్లికలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి ః ఎన్టిపిసి విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పై ప్రజలు అందించిన అభిప్రాయాలను స్వీకరించామని ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని నమోదు చేసి సంబంధిత శాఖకు పంపుతామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్టిపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణంపై నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి పాల్గొన్నారు.ప్రజాభిప్రాయ సేకరణకి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అన్ని సంఘాల ప్రతినిధులకు, వివిధ వర్గాల ప్రజలకు ఎన్టిపిసి విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పై అభిప్రాయాలు తెలిపే అవకాశం కల్గింది. సుమారు 49 మందికి పైగా తెలిపిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ నమోదు చేసుకున్నారు. కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా ఎన్టీపీసీ ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్‌ప్లాంట్‌తెలంగాణప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 1600 మెగా వాట్ల సంబంధించి విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసుకొని సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం రెండవ దశలో మిగిలిన 2400 మెగావాట్ల (800 మెగావాట్ల ×3 యూనిట్ల) ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ తీసుకున్నామన్నారు. ఎన్టిపిసి రెండవ ఫేస్ విద్యు త్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ప్లాంట్‌గా మన రామగుండం ఆవిర్భవిస్తుందన్నారు. ఎన్టిపిసి రెండవ ఫేస్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం వల్ల జరిగే పర్యావరణ మార్పుల పై స్టడీ చేసి నివేదిక తయారు చేసారని అన్నారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ అధికారి బిక్షపతి, రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, సెంట్రల్ ఎన్.బి.సి సభ్యులు బాబర్ సలీం పాషా, తెలంగాణ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ప్రతినిధులు పర్యావరణవేత్తలు సామాజిక వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సమీప గ్రామాలలోని ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో 100%ఉత్తీర్ణతకు నిర్దేశనం

సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : జిల్లా లో పదవతరగతి పరీక్ష ల్లోవందశాతం ఉత్తీర్ణత సాధించేలావిద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విసన్నద్ధం చేయాలని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌లు, కెజివిబి ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నెలన్నర సమయం మాత్రమే ఉందని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత తీసుకరావాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాల,కెజివిబిలో 10,815 విద్యార్థులుచదువుతున్నారని వివరించారు.

ఆహ్లాదభరితంగా ప్రకృతివనాలు తీర్చిదిద్దుతాం

జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి: గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల్లో వివిధ రకాల పండ్లు, పూల మొక్కలను పెంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.బృహత్ పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం డంపింగ్ యార్డ్ కంపోస్టు ఎరువులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు.మంగళవారం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనం పనులను, వైకుంఠధామం కంపోస్ట్ ఎరువుల డంపింగ్ యార్డును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బృహత్ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. వైకుంఠధామం పరిశీలించి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని నీటి సదుపాయంలో ఇబ్బంది లేకుండా చూడాలని, స్థానాల గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రహరీ గోడ వరకు పూర్తిస్థాయిలో పిచ్చి మొక్కలు తొలగించి మంచి పూల మొక్కలను పెట్టాలని సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. డంపింగ్ యార్డ్ చుట్టూ పరిశీలుస్తూ చెత్త వ్యర్థాలను పడేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో నర్సరీని, అలాగే జామ తోటను పరిశీలించి, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. ఇంకా రకరకాల పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిపిఓ మదన్మోహన్, ఎండపల్లి ఎమ్మార్వో రవికాంత్, వెల్గటూరు ఎమ్మార్వో శేఖర్,ఎంపీడీవోలు, ఎంపీవోలు, అధికారులు పాల్గొన్నారు.

నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సోషల్ సైన్స్ ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన ''ఫెరియో ఫెస్టా '' కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభు త్వ మహిళా కళాశాలలో 2700 మంది విద్యార్థినులు అభ్యసించడం గొప్ప విషయమన్నారు. వీరంతా విజయం సాధించి వివిధ రంగాల్లో స్థిరపడాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆర్థికంగా బాగుంటేనే మంచి చదు వు చదవగలమని భావనను విడనాడాలన్నారు. ప్రభుత్వరంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కళాశాలకు సహకారం అందిస్తామన్నారు. ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించేలా చూడాలని బాలికల అభివృద్ధి అధికారి కృపారాణిని ఆదేశించారు. అనంతరం కళాశాలలో డిపార్ట్‌మెంట్ వారీగా ఏర్పాటు చేసిన తరగతి గదులను, ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్‌సిసి విద్యార్థులు కలెక్టర్‌కు గౌరవ వందనం చేశారు. అడిషినల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ప్రిన్సిపాల్ టి.భాగ్యలక్ష్మి, ఎన్‌సిసి డాక్టర్ లెఫ్టినెంట్ అయేషా షేక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆల్ఫోర్స్'కు జాతీయస్థాయి ర్యాంకులు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు చింతన ప్రకాశన్ మ్యాథ్స్, సైన్స్, చిత్రలేఖనం ఒలంపియాడ్‌ల పోటీలలో జాతీయస్థాయి ర్యాంకులు సాధించారు. పాఠశాలలో అభినందన సభలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి ప్రధానంగా గణితం, సైన్స్‌లోని విషయాలను సమగ్రంగా తెలియపరుస్తూనే సృజనాత్మకతను పెంపొందించడానికి చిత్రలేఖనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గణితం, సైన్స్‌లోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా బోధించడమే కాకుండా వాటిలోని విషయాలను ప్రయోగాత్మకంగా వినూత్నంగా తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో కర్ణాటకకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ చింతన ప్రకాశన్ వారు నిర్వహించినటువంటి మ్యాథ్స్, సైన్స్, చిత్రలేఖనం ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించాయి. చిత్రలేఖనం ఒలంపియాడ్‌లో టి.భవిష్య (4వ), ఎ.సమీక్ష (8వ), మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్‌లో ఇ.సుహాస్(7వ), జి.సాయి సంహిత (8వ), సైన్స్ ఒలంపియాడ్‌లో యన్.వినాయక్ (7వ) తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభను కనబర్చి జాతీయస్థాయిలో ప్రశంసనీయమైన ర్యాంకులు సాధించి పాఠశాల కీర్తిని చాటారని ప్రశంసించారు.

పైలట్ గ్రామ పంచాయతీగా 'వీరాపూర్'

ప్రజాపక్షం/బెజ్జంకి: కాంగ్రెస్‌ప్రభుత్వప్రజా పాలనలో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా వంటి తదితర పథకాల అమలు కార్యక్రమానికి వీరాపూర్‌ను పైలట్ గ్రామంగా ఎంపిక చేయడంతో సర్వత్రా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో మంగళవారం పంచాయితీ కార్యాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఎడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,మానకొండూర్ ఎంఎల్ఏ డా.వకవంపల్లి సత్యనారాయణ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.మిట్టపల్లి చెన్నారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజిరెడ్డి,హరీస్,సమీకృత్, శ్రీకాంత్, ప్రశాంత్, రాహుల్, కను కయ్య, సురేష్, శంకర్, శేఖర్, కుమార్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధిగా తాను పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని, రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు గేసి గెలిపించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా తనకు మద్దతు తెలపాలని కోరారు. తాను ఎమ్మెల్సీ గెలిస్తే విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషి చేస్తానని వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మండలిలో గళమెత్తుతానని వెల్లడించారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు వారికి హెల్త్‌కార్డులు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేట్ జూనియర్ డిగ్రీ, పిజి కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల గ్రంథాలయాలను సందర్శించి చాలా చోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని, కొన్ని చోట్ల దూర ప్రాంతాల నుంచి గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛందంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్‌సు అందించినట్లు వెల్లడించారు. ప్రైవేట్ విద్యారంగం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు, రాజకీయ రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తానన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వీడ్కోలు సమావేశంలోనూ రసాభాస

కార్పొరేషన్ ఎదుట ఆందోళన
మేయర్ సునీల్‌రావు వైఖరిపై నిరసన

ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధిః కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గ వీడ్కోలు సమావేశం రసాభాసగా మారింది. ఆఖరి రోజు ఆత్మీయ వీడ్కోలు సంధర్భంలోనూ బిఆర్ఎస్ కార్పోరేటర్లు నిరసన వ్యక్తం చేసి సమావేశాన్ని బహిష్కరించారు. గత నాలుగు రోజులుగా ఇరు రాజకీయ పక్షాల మధ్యమాటలయుద్ధం నడిచిన నేపథ్యంలో మేయర్ బిజెపిలో చేరడంపై గుర్రుమంటూ బిఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కలెక్టర్‌ను కలిసిన సంగతి తెలిసిందే. పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. వీడ్కోలు సమావేశ మందిరంలోకి కేవలం కార్పొరేటర్లను మాత్రమే అనుమతించడంపై బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. మహిళా కార్పొరేటర్లు భర్తలను పోలీసులు అడ్డుకుని లోనికి అనుమతించక పోవడంతో సమావేశాన్ని బహిష్కరిస్తున్నామంటూ బయటకు వచ్చి నిరసన తెలిపారు. ప్రతిసారి కార్పొరేటర్లు దంపతులను సన్మానించే సంస్కృతి కరీంనగర్ నగరపాలక సంస్థలో ఉండేది. ఇప్పుడు దానికి చరమగీతం పాడడం సరికాదని విమర్శించారు. చివరికి సమావేశంలోకి కార్పొరేటర్లు భర్తలను అనుమతించడంతో సద్దుమణిగింది. అదే విధంగా మేయర్ ఆఫ్రాన్ ధరించకుండా కాషాయ కండువాకప్పుకోవడంసరైన చర్య కాదంటూ వ్యాఖ్యానించారు. చివరి సమావేశాన్నితాము బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. కాగా ఐదేళ్ల పాటు బాధ్యతలో ఉన్నప్పుడు విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం సహజమే అయినా సమావేశం చివరి రోజు న ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పదవీకాలం ముగిసిన రోజున కలిసి పోతుంటారు. తమ పదవీకాలంలో జరిగిన అనుభవాలను నెమరేసుకోవడం సహ జం, కానీ కరీంనగర్ కార్పోరేషన్‌లో చివరి సమావేశంలోనూ రచ్చ సాగడం విశేషం.

బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్లకు సన్మానం

అనంతరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ చాహాత్ బాజ్‌పాయ్, కౌన్సిల్ అధ్యక్షులు మేయర్ సునీల్‌రావుతో పాటు పాలకవర్గ సభ్యులైన వివిధ డివిజన్లకు చెందిన బిజెపి, కాంగ్రెస్, ఎంఐఎం కార్పోరేటర్లతో పాటు మేయర్ సునీల్‌రావును ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేశారు. సభ్యులందరినీ శాలువాతో సత్కరించి షీల్డు ప్రధానం చేశారు. అనంతరం పాలకవర్గ సభ్యులు కమిషనర్ చాహాత్ బాజ్‌పాయ్‌కు షీల్డుతో పాటు శాలువా కప్పి సన్మానించారు. ఆమె మాట్లాడుతూ పాలకవర్గం పని తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రజలకు అందించిన సేవల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నుంచి కరీంనగర్ కార్పోరేషన్ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యహరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, స్వరూపారాణి, ఎస్ఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో మరో నిందితుడు అరెస్టు

ప్రజాపక్షం / ధర్మపురి ః జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామ శివారు అటవీ ప్రాంతంలో డిసెంబర్ 13న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సూర్య ప్రకాష్ సింగ్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా నేరేళ్ల గ్రామానికి చెందిన మెరుగు లస్మయ్యకు ప్రమేయం ఉందని నిర్ధారణతో మంగళవారం అతడిని అదుపులోకి తీసుకుని జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు ధర్మపురి సిఐ ఎలపాటి రాం నర్సింహ రెడ్డి తెలిపారు. సుఫారీ నేపథ్యంలో యూపి వ్యక్తి హత్యకు గురికాగా నిందితులు మృతదేహాన్ని అటవీ ప్రాంతంలో కాల్చి బూడిద చేశారు. అనంతరం వ్యక్తి హత్య ఘటన వెలుగులోకి రాగా ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సైలు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపారు. హత్యకు పాల్పడ్డ నేరేళ్ల గోపాల్, గండికోట శేఖర్‌లను అప్పుడే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా నేరేళ్ల గ్రామస్థుడైన మరో నిందితుడు మెరుగు లస్మయ్యను అరెస్టు చేసి రిమాండ్‌

మహిళ

ఫోకస్

యంగ్ అచీవర్స్..

అనుకుంది.. సాధించింది.. కర్నాటకకు చెందిన సమైరా సుల్లూర్ వయసు కేవలం 18 సంవత్సరాలు. చిన్నతనం నుంచే పైలట్ కావాలని అనుకునేది. కేవలం అనుకోవడంతో ఆగలేదు. అనుకున్నది సాధించడానికి కృషి చేసింది. టీనేజీలోనే పైలట్ లైసెన్స్ పొందింది. కేవలం కలల్లో బతకకుండా, కష్టపడి గమ్యాన్ని చేరాలని ఆమె విజయగాథ చెప్పకనే చెప్తున్నది.

మృత్యువుకు ఎదురెళ్లిన రోజా షానినా

శాస్త్ర, సాంకేతి రంగాలు అభివృద్ధి చెంది, అన్ని రకాలుగా రాజ్యం అండ ఉన్నప్పటికీ, నేటికీ గూఢచర్యంలో మహిళల సంఖ్య చాలా తక్కువ. 80 ఏళ్ల క్రితం పరిస్థితి ఎలా ఉండేదో ఊహించడం కష్టం కాదు. కానీ, తల్లిదండ్రులు వారించినా, ప్రమాదాలపై సన్నిహితులు హెచ్చరించినా పట్టించుకోని రోజా జార్జియేవ్నా షానినా, తాను ఎంచుకున్న మార్గంలోనే నడిచింది. రష్యా స్నిపర్స్ వింగ్‌లో చేరింది. 1924, ఏప్రిల్ 3న జన్మించిన రోజా తండ్రి ఓ మాజీ సైనికుడు. యుద్ధంలో గాయపడి పదవీ విరమణ పొందాడు. ప్రముఖ మార్క్సిస్టు నేత, విప్లవకారుడు రోజా లక్సెంబర్గ్‌ను అభిమానించే అతను, తన కుమార్తెకు అతని పేరే పెట్టాడు. అందుకు తగినట్టుగానే రోజా చిన్నతనం నుంచే ధైర్యసాహసాలు ప్రదర్శించేది. 1941లో తన సోదరుడు మరణించిన తర్వాత, సైన్యంలో స్వచ్ఛందంగా పని చేసింది. ఆర్మీలో చేరడమేకాదు... పురుషులు సైతం భయపడే స్నిపర్ వింగ్‌ను ఎంచుకుంది. శత్రు శిబిరాల్లోకి వెళ్లి, వారితో కలిసి, ఎవరికీ అనుమానం రాకుండా మట్టుపెట్టడమే స్నిపర్స్ కర్తవ్యం. ఏ చిన్నపొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. ఒక రకంగా చావుతో స్నేహం చేయడమే. దేశం కోసం ప్రాణాలు పోయినా ఫరవాలేదనుకున్న రోజా, తనను తాను గొప్ప స్నిపర్‌గా తీర్చిదిద్దుకుంది. షార్ప్ షూటర్‌గా పేరు సంపాదించింది. లక్ష్యాన్ని గురిచూసి కాల్చడంలో ఆమెను మించిన వారు అప్పట్లో లేరు. 'డబుల్'లోనూ ఆమె ప్రావీణ్యం సంపాదించింది. వరుసగా రెండు తుపాకీ గుళ్లతో, రెండు వేరువేరు లక్ష్యాలను ఛేదించడాన్ని 'డబుల్'గా పేర్కొంటారు. రెండో ప్రపంచ యుద్ధం కాలంలో ఆమె సోవియట్ స్నిపర్‌గా పని చేసి, 50 మందికిపైగా శత్రువులను చంపేసింది. కెనడా మీడియా ఆమెను 'కనిపించని బీభత్సం'గా అభివర్ణించింది. ఆర్డర్ ఆఫ్ గ్లోరీ అవార్డును అందుకున్న తొలి మహిళగా గుర్తింపు పొందిన ఆమె, ప్రస్తుతం తూరు ప్రష్యా (ప్రస్తుత జర్మనీ) లోని రీచౌ సమీపంలో, తీవ్రంగా గాయపడిన ఆర్టిలరీ యూనిట్ కమాండర్‌ను రక్షించే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయింది. అప్పటికి ఆమె యవసు కేవలం 20 సంవత్సరాలు. యుద్ధాల నుంచి స్నిపర్లను తప్పించాలన్న సోవియట్ యూనియన్ నిర్ణయంతో విభేదించి, దేశభక్తిని చాటుకుంది. పద్నాలుగేళ్ల వయసులోనే, తల్లిదండ్రులను ఎదిరించి, 200 కిలోమీటర్లు నడిచి రైలు స్టేషన్‌కు వెళ్లి, అక్కడి నుంచి అర్ఖంగెల్స్‌కు చేరుకొని కళాశాలలో చేరింది. అనుకున్నది సాధించాలన్న ఆమె తపనకు ఇదో ఉదాహరణ. పగలు కిండర్ గార్టెన్‌లో పని చేస్తూ, సాయంత్రం చదువుకొని, పట్టభద్రురాలైంది. ఆతర్వాత సైన్యంలో చేరి, స్నిపర్‌గా కొనసాగింది. 1944 డిసెంబర్ 12న ప్రత్యర్థి పేల్చిన తుపాకీ గుండు ఆమె కుడు భుజంలోకి దిగబడింది. కానీ, ఆ ఘటన తనను ఏమాత్రం భయపెట్టలేక

పోయిందని రోజా తన డైరీలో రాసుకుంది. 1945 జనవరి 8న ఆమెను స్నిపర్‌గా డ్యూటీకి పంపుతున్నట్టు రష్యా మార్షల్ నికోలాయ్ క్రిలోవ్ ప్రకటించాడు. యుద్ధం తీవ్రతరమవుతున్నదని, తాను 78 మందితో కలిసి ఉండగా, ఇప్పుడు 72 మందిని కోల్పోయామని జనవరి 16వ తేదీ నాటి డైరీలో రాసుకుంది. సురక్షిత స్థావరాన్ని వెతుక్కుంటున్నట్టు పేర్కొంది. కానీ, జనవరి 27న, ఆర్మీ కమాండర్‌ను కాపాడే ప్రయత్నంలో రోజా తీవ్రంగా గాయపడింది. మరుసటి రోజు, జనవరి 28న తుదిశ్వాస తీసుకుంది. రెండు పదుల వయసులోనే ఎవరూ ఊహించని విజయాలు సాధించి, అత్యున్నత శిఖరాలకు చేరుకున్న రోజా చిరస్మరణీయురాలు.

మహిళా హక్కులు.. ఎండమావులు!

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ చూసినా పురుషాధిక్య సమాజమే... ఏ మూలన వెతికినా మహిళల అణచివేతలే. ఈ ధోరణి అన్ని దేశాల్లోనూ ఉన్నప్పటికీ, ఆఫ్రికన్ దేశాల్లో మరింత ఎక్కువ. పేదరికం, మతమౌఢ్యం, సామాజిక రుగ్మతలు, అవిద్య, తరతరాల అణచివేత వంటి ఎన్నో అంశాలు ఆఫ్రికా ప్రజలను బానిసలు చేశాయి. అత్యధిక శాతం మంది ప్రజలు, ఒకప్పుడు శారీరకంగా... ఇప్పుడు మానసికంగా వారు బానిసలుగానే బతుకుతున్నారు. ఇక మహిళల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సింది లేదు. మొత్తం 54 ఆఫ్రికన్ దేశాలు ఉండగా, అభివృద్ధి చెందుతున్న దేశాలు పట్టుమని పది కూడా లేవు. మిగతావన్నీ పేద దేశాలే. పితృస్వామ్యం వేళ్లూనుకున్న సమాజంలో, మహిళా హక్కులు ఎండమావులే. ఈ వివక్షకు వ్యతిరేకంగా 1960, 1970 దశకాల్లో ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. కానీ, ప్రభుత్వాల నుంచి వాగ్దానాలు... నాయకుల నుంచి హామీలు మినహా ఆఫ్రికన్ దేశాల్లో మహిళలకు లభించింది ఏమీ లేదు. నేడు, ఐదున్నర దశాబ్దాలు దాటిన తర్వాత కూడా, దాదాపు అవే పరిస్థితులు. నల్లజాతి మహిళల అణచివేత నిరాటంకంగా కొనసాగుతున్నది. బ్లాక్ కమ్యూనిటీలోని సెక్సిజం, స్త్రీద్వేషంలో మార్పులు లేవు. నల్లజాతి సమాజంలోని స్త్రీలను ప్రభావితం చేసే అంశాలు కోకొల్లలు. అయితే, నిరక్షరాస్యత, పితృస్వామ్య వ్యవస్థ, మత విశ్వాసాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మానసిక, సామాజిక ఒత్తిళ్ల మధ్య నల్లజాతి మహిళల జీవితాలు ప్రారంభమవుతున్నాయి... కొనసాగుతున్నాయి... ముగుస్తున్నాయి... అత్యధిక శాతం ఆఫ్రికన్ దేశాల్లో మహిళలపై అత్యాచారాలు... హత్యాచారాలకు లెక్కేలేదు. రాజకీయ అస్థిరత, అంతర్యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, విదేశీదాడులు అదనం. పశుత్వాన్ని ప్రదర్శించాలన్నా.. అధికార బలం చూపించాలన్నా... అందరికీ ఆడదే లోకువ. 1970 దశకం చివరి వరకూ, సుమారు రెండు దశాబ్దాలపాటు అణచివేతకు, హక్కుల హననానికి వ్యతిరేకంగా మహిళలు చేసిన ఉద్యమం కొంత వరకూ మెరుగైన ఫలితాన్ని ఇచ్చినట్టే కనిపించింది. కానీ, నాయకత్వ లోపం కారణంగా ఈ ఉద్యమాన్ని పాలకవర్గం నిర్దాక్షిణ్యంగా అణచివేసింది. సెక్సిజం, వివక్ష అతదిర అంశాలపై జరిగిన చర్చలు, తీసుకున్న నిర్ణయాలు, చేసిన తీర్మానాలు కాగితాలకే పరిమితమయ్యాయి. నాటి 'బ్లాక్‌లైవ్స్ మేటర్' ఉద్యమాన్ని డిజిటల్ యుగంలో మళ్లీ కొత్త మొదలుపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో పురోగతి ఆశించిన స్థాయిలో లేదు. ఉద్యమ స్పృహ ఇప్పటికీ అక్కడి మహిళల్లో రగులుతున్నప్పటికీ, పెచ్చుమీరిన హింస, అశాంతి వారి ప్రయత్నాలను అడ్డుకుంటున్నాయి. అణచివేత చరిత్ర కొనసాగుతునే ఉంది. ఈ వ్యవస్థకు మద్దతు నిచ్చే సామాజిక నిర్మాణాలు మరింత బలాన్ని పుంజుకుంటున్నాయి. స్త్రీవాదాన్ని వినిపించడం, స్త్రీద్వేషం గురించి మాట్లాడటం క్షమార్హంకాని నేరాలుగా మారుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న స్త్రీ విముక్తి పోరాటాలతో నల్లజాతి స్త్రీలకు సంబంధం లేదని, అవి వారి కోసం కాదని ఒక బలమైన అభిప్రాయాన్ని నాటడంలో పితృస్వామ్య పరిరక్షక బృందాలు సఫలమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆఫ్రికన్ దేశాల మహిళలు తమ హక్కుల కోసం తామే ఉద్యమించాలి. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల సాయం తీసుకోవాలి. తరతరాలుగా మెదళ్ల నిండా నింపుకొన్న మూఢనమ్మకాలను వదిలించుకోవాలి. సాంప్రదాయాల పేరిట పితృస్వామ్య సమాజం తగిలించిన సంకెళ్లను తెంచుకోవాలి. అప్పుడే అణచివేత నుంచి బయటపడగలుతారు. హక్కులను సాధించగలుగుతారు.

సమస్యలపై యుద్ధం

సమస్యలకు భయపడి పారిపోయే రకం కాదు రోజర్ ఆర్లిన్ యంగ్. అందుకే, సమస్య ఎదురైన ప్రతిసారీ స్థిరంగా నిల్చుంది. గట్టిగా పోరాడింది. తనదైన మార్గంలో ముందుకు సాగిపోయింది. అమెరికాలో మహిళలకు, ప్రత్యేకించి నల్లజాతీయులకు ఎలాంటి ప్రాధాన్యం లేకపోగా, అణచివేత కొనసాగే రోజుల్లోనే ఆమె చదువుపై దృష్టి కేంద్రీకరించింది. 1899లో వర్జీనియాలో జన్మించిన ఆమె పెన్సిల్వేనియాలోని బర్గెట్స్‌టౌన్‌లో పెరిగింది. విద్యాభ్యాసం కొనసాగించడానికి ఎన్నో అడ్డంకులు ఎదురైనప్పటికీ, దృఢ సంకల్పంతో ప్రస్థానాన్ని సాగించింది. 1923లో హోవార్డ్ యూనివర్శిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీని సంపాదించిన యంగ్, 1926లో చికాగో విశ్వవిద్యాలయం నుంచి జువాలజీలో మాస్టర్స్ డిగ్రీ సాధించింది. అనంతరం జువాలజీలో పరిశోధనను కొనసాగించింది. 1940లో పెన్సిల్వేనియా విశ్వవిద్యాలం నుంచి జువాలజీలో పిహెచ్‌డి పొందింది. జువాలజీలో డాక్టరేట్ పొందిన తొలి అమెరికన్–ఆఫ్రికన్ మహిళగా రికార్డు పుటల్లో తన పేరును లిఖించుకుంది. డాక్టరేట్ సంపాదించిన అనంతరం ఆమె అనేక కళాశాలల్లో ఉపాధ్యాయురాలిగా సేవలు అందించింది. 1964లో తుదిశ్వాస విడిచిన యంగ్ ఎంతో మంది మహిళలకు, ముఖ్యంగా అణచివేతకు, అవమానాలకు గురవుతున్న నల్లజాతి వారికి మార్గదర్శకురాలైంది.

నేడు హనుమకొండలో సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాలు

ఏర్పాట్లు పరిశీలించిన సిపిఐ నాయకులు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండలో వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తెలిపారు. మంగళవారం హనుమకొండలో వార్షికోత్సవ సభ ఏర్పాట్లను ఆయన సిపిఐ జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ 29న బుధవారం ఉదయం 11:30 గంటలకు ఏకశిలా పార్కు నుండి ప్రదర్శన ప్రారంభం అవుతుందని, అనంతరం కాకతీయ హరిత హోటల్ లో వార్షికోత్సవ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభా పక్ష నాయకులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు ఈ వార్షికోత్సవ సభ, ప్రదర్శనకు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్,రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, నిమ్మల మనోహర్, ఎదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, కామెర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

యుజిసి గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాధాళ్ల శరత్

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వున్న యుజిసి గైడ్‌లైన్స్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాధాళ్ల శరత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖిలా వరంగల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శివనగర్ తమ్మెర భవన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శరత్ మాట్లాడుతూ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని విఘాతం కలిగిస్తున్న యుజిసి గైడ్‌లైన్స్‌ను వెంట నే వెనిక్కి తీసుకోవాలని, రాష్ట్ర యూనివర్సిటీల విసిల నియామకాల్లో రాష్ట్రాలకు స్వేచ్ఛనివ్వాలని, రాజకీయాలకు అతీతంగా విద్యారంగానికి సంబంధించిన వారినే యూనివర్సిటీలకు విసిలుగా నియమించాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ వ్యక్తులను ప్రొఫెసర్‌లుగా నియమించడానికే యుజిసి నూతన మార్గదర్శకాలు ఇచ్చారని, విద్యారంగంలో మత చందాసవాదం ప్రభావం చూపుతుందని దీని వల్ల విద్యా వ్యవస్థకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న విశ్వ విద్యాలయాలు అశాంతికి నియా లుగా మారే ప్రమాదం ఉందని, యూనివర్సిటీలపై సంఘ్ పరివార్ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్న యుజిసిని వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరీష్, శివ, శరత్, సందీప్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మ అవార్డులు... బిజెపి అవార్డులు కావు

● గద్దర్‌పై వ్యాఖ్యలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి ● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి: పద్మ అవార్డులు బిజెపి అవార్డులు కావని, అవి జాతీయ అవార్డులని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మ అవార్డులలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని, అవార్డుల ప్రకటనలో ఫెడరల్ స్ఫూర్తి లోపించిందన్నారు. జాతీయ అవార్డులైన పద్మ అవార్డులను దేశంలో వివిధ రంగాలలో సేవ చేసిన వారికి అవకాశం కల్పించాలని, కానీ రాజకీయంగా చూడకూడదన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చూపిన విధంగానే పద్మ అవార్డుల ప్రకటనలో కూడా వివక్ష చూపిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జానపద కళలు, సాహిత్య రంగంలో చేసిన సేవలకు గుర్తుగా గద్దర్‌కు పద్మ అవార్డును ప్రకటించాల్సి ఉండెదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పాటలు ప్రజలను ఉర్రూతలూగించాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా పద్మ అవార్డుల విషయంలో తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, నిమ్మల మనోహర్, ఎదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలోనే పేదలకు భూములు

యాసా శ్రీను వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం

ప్రజాపక్షం/కొణిజర్ల : ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడి హంతకుల దాడిలో హత్యకు గురైన యాసా శ్రీను ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడని సిపిఐ జాతీయసమితి సభ్యులు బాగం హేమంతురావు అన్నారు. మండల పరిదిలోని రామనర్సయ్యనగర్‌లో కంపసాటి వెంకన్న అధ్యక్షతన మంగళవారం జరిగిన యాసా శ్రీను 19వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాలకు వేలాది ఎకరాలు భూమిని పంపిణీ చేసిన ఘనత నాటి కమ్యూనిస్టు యోధులకు దక్కిందని తెలిపారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్‌కార్డు

కూడా ఇవ్వలేదని, పక్కా ఇండ్లు, పెన్షన్‌లు అర్హులందరికి ఇవ్వకుండా మౌళిక సదుపాయాలలో తెలంగాణ వెనుకబడిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అర్హులైన వారందరికి పథకాలు వర్తింపచేయాలనిపేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు వారికి తగిన రీతిలో బుద్ధిచెపుతారని అన్నారు. పేదల సమస్య ల పరిష్కారానికి కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడు ముందువరుసలో ఉంటుందన్నారు. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్ర జెండా మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మి శెట్టి వెంకటేశ్వర్లు, వ్య వసాయకార్మికసంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, మహిళాసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ కనుసన్నల్లో చేనేత జౌళి అధికారులు : పంతం రవి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదునాం చేసే విధంగా చేనేత జౌళి శాఖ అధికారులు అవలంభిస్తున్నారని చేనేత పవర్‌లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి అరోపించారు. మంగళవారం సుభాష్ నగర్ కార్మిక భవనంలో ఎఐటియుసి అనుబంధ చేనేత పవర్‌లూం కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు మార్కెట్‌లోని నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో కార్మికుల ఆసాముల వేతనాలు తగ్గించి ఇవ్వడం పట్ల ఇక్కడికి కార్మికుల ఆసాములు ఆందోళన చెందుతున్నారు. మహిళా శక్తి చీరలను ఉత్పత్తి చేసే పరిస్థితులు లేవని ఇప్పటికైనా చేనేత జౌళి శాఖ అధికారులు వారి తీరు మార్చుకుని గతంలో కంటే మెరుగైన వేతనాలు ఇచ్చే విధంగా ప్రక

టన చేయాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ కనుసన్నల్లోనే చేనేత జౌళి శాఖ అధికారులు ఉన్నారని విమర్శించారు. దానిలో భాగంగానే ప్రభుత్వం ప్రకటించిన మహిళా శక్తి చీరలకు వేతనాలు తగ్గించారన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమల సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని సిరిసిల్లలోని కార్మికులు ఆసాములు వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అన్ని వర్గాల ప్రజలు గత 14మాసాలుగా అనేక ఆందోళనలు పోరాటలు చేస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇక్కడి వస్త్ర పరిశ్రమను కాపాడాలని దానిపై ఆధారపడిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో స్పందించి స్వయంగా గత నాలుగు మాసాల క్రితం తెలంగాణ రాష్ట్రంలోని స్వశక్తి మహిళా సంఘాలలో ఉన్న మహిళలందరికి ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున ఇస్తామని వాటిని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ద్వారానే ఉత్పత్తి చేయించుకుంటామని ప్రకటించినప్పటికి నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా ఇవ్వాలని లేని ఎడల ఇక్కడి వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అన్ని వర్గాల వారిని కలుపుకుని ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, సంఘం అధ్యక్షులు అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చడమే

ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాయుద్ధ నౌక గద్దర్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లాఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంయుక్తంగా మాట్లాడుతూ సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్యపరుస్తూ పోరాడిన యుద్ధనౌక గద్దర్‌పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిజెపి నేతలను హత్యచేయించిన గద్దర్‌కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి చరిత్ర దేశ ప్రజలకు, స్పష్టంగా తెలుసన్నారు. గాంధీని చంపిన గాడ్సేది బిజెపి ఆర్ఎస్ఎస్ కాదా? అని వారు ప్రశ్నించారు. వాస్తవానికి బిజెపిది హత్యారాజకీయాల చరిత్ర అని వారు ఎద్దేవా చేశారు. దేశంలో హిందూత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో మారణహోమం చేసిన బిజెపి ఈ దేశానికి ప్రమాదమని వారు ఉద్ఘాటించారు. దేశంలో జరిగిన ఏ పోరాటంలో బిజెపి పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బిజెపి నీచ రాజకీయాలు చేస్తూ దేశంలో మత అజెండాతో అవలంబిస్తున్నారన్నారు. అందుకే బండి సంజయ్ బహిరంగంగా తన మాటలను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, రాష్ట్ర సమితి సభ్యులు బోనగిరి మహేందర్, ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్, నాయకులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాపక్షం/కాజీపేట : కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎడిఆర్ఎం గోపాల్‌తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య స్థలాన్ని పరిశీలించారు. ముందుగా అధికారులతో కలిసి మ్యాప్ ద్వారా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ...వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో సమస్యలను గౌరవ సిఎం రేవంత్ రెడ్డి పాలనలో పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలియజేశారు. కాజీపేట నూతన బస్టాండ్ ఏర్పాటు కోసం మంగళవారం అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించామని వెల్లడించారు. ఏడాదిలోపు కాజీపేట నూతన బస్టాండును ప్రారంభించకపోతున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్‌లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అని పేర్కొన్నారు. బస్టాండు

ఏర్పాటుతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. పార్లమెంట్ లో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది నాయకులు, ప్రజలు కాజీపేట బస్‌స్టేషన్ నిర్మాణం కావాలని పోరాటాలు చేశారు. గతంలో తాను కూడా ధర్నాలు రాస్తారో కో చేశాన గుర్తు చేశారు. కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు, కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు కోసం ఎంపి, మేయర్, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు అందరూ కలి సి రైల్వే అధికారులను కలవడం జరిగిందని, రాష్ట్ర ప్ర భుత్వ ప్రత్యేక దృష్టితో ఈ రోజు రైల్వే అధికారులు మొద టి అడుగు వేశారని తెలిపారు. రానున్న అతికొద్ది రోజుల్లోనే రైల్వే బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి అవుతుందని, త దనంతరం కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు వస్తాయని రైల్వే అధికారులు సహకారాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కాజీపేట బస్ స్టేషన్ పేరిట్ ఎందరో నాయకులు తమ సొంత లాభాలకు వాడుకున్నారని, నా కల బస్ స్టేషన్ నిర్మించడమని అన్నారు. రానున్న రోజుల్లో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాజీపేట నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, త్వరలో కాజీపేటలో డిగ్రీ కళాశాల, మెరుగైన వైద్యం కోసం దవాఖాన ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న కుడి వైపున కానీ ఎడమ వైపున కానీ బస్ స్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఉన్నాయని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య రైల్వే అధికారు లు చూపించిన మ్యాప్ న పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ త్వరగా ఫైల్ తయారు చేయాలని అధికారు లకు సూచించారు.

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల బృందం

ప్రజాపక్షం / వరంగల్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల బృందం మంగళవారం కలిసి జిల్లా అభివృద్ధిపై సిఎం తో చర్చించినట్లు, ఎమ్మెల్యేల వినతిపై సానుకూలంగా ముఖ్యమంత్రి స్పందించినట్లు ఉమ్మడి జిల్లా ఎంఎల్ఎలు తెలిపారు. జిల్లాతో పాటు వరంగల్ నగర అభివృద్ధికి స్పష్టమైన హామీ ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేలలు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా అభివృద్ధిపై హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , గండ్ర సత్యనారాయణ రావు , కేఆర్ నాగరాజు , రాంచంద్రు నాయక్ , మామిడాల యశస్వని రెడ్డి , పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులను వేగవంతం చేసి వీలైనంత తొందరలో హాస్పిటల్‌ను ప్రారంభించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రాంపూర్ మడికొండ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, త్రాగునీరు కలుషితం అవుతుందని విపరీతమైన పొగ ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్కడినుండి తరలించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరానికి మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి డి పి ఆర్ తయారుచేసి త్వరితగతిన పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ తొందరగా తయారుచేసి పనులు ప్రారంభించాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వారు తెలిపారు. జనవరి 31 నాడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అడిగిన వెంటనే వరంగల్ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా ప్రకటించినందుకు అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజెసి శాలువాతో సత్కరించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించి, డిఎలు ప్రకటించాలి

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి

ప్రజాపక్షం/కమలాపూర్ : ఈ కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్నీ వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలు ప్రకటించాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎం. పర్వత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపురం మండలంలోని మోడల్ స్కూల్, కెజిబివి, జెడ్‌పిహెచ్‌ఎస్ కమలాపురం పాఠశాలల్లో పర్యటించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ, మెడికల్ బిల్లులు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉండటం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన డిఎలు ప్రకటించాలని కోరారు.ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు చెల్లించే విధంగా ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. ఎస్‌టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రాంబాబు, ఎంఎస్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు విఠల్, ఎస్‌టియూ జిల్లా ఆర్థిక కార్యదర్శి విద్యా సాగర్, కమలాపురం మండల అధ్యక్షుడు వీర బ్రహ్మేంద్ర చారి పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడి మృతి

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో తాటి చెట్టు పైనుంచి పడి కొక్కిస రాజు (35) అనే యువకుడు మృతిచెందాడు. ములుకనూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ శివారులో మంగళవారం రోజులాగే కల్లు గీసేందుకు తాటిచెట్టుపైకి ఎక్కాడు. కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాళ్లకు ఉన్న గుది జారిపోవడంతో పైనుంచి కిందపడ్డాడు. ముక్కులోంచి రక్తం కుడికాలు, కుడి చేయికి బలమైన గాయాలయ్యాయి. తాటిచెట్టు పైనుంచి పడి గాయాలతో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు రాజు భార్య స్వప్న ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

గోపాల్‌పూర్‌లో దారుణం

ప్రియుడిపై తండ్రి దాడితో బాలిక ఆత్మహత్య

ప్రజాపక్షం/హనుమకొండ : హన్మకొండ జిల్లాలోని గోపాల్ పూర్ వెంకటేశ్వరా కాలనీలో మంగళవారం సాయంత్రం దారుణం చోటు చేసుకున్నది. తన ఇంట్లో బాలికతో ఉండగా రెడ్ హ్యాండెడ్‌గా బాలిక తండ్రి పట్టుకుని ప్రియుడిపై తండ్రి దాడితో బాలిక ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. వెంకటేశ్వర కాలనీలో ఇంటర్ చదివే బాలిక సహస్ర రెడ్డి, బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలుడు భరత్ బాలిక ఇంట్లో కలిసి ఉండడంతో అది చూసి ఆగ్రహించిన బాలిక తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో అవమానంతో మైనర్ బాలిక సహస్ర రెడ్డి (17) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.బాలిక ఆత్మహత్య తట్టుకోలేక భరత్ అనే యువకుడి గొంతును బాలిక తండ్రి కోసినట్లు చెబుతున్నారు. భరత్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఆయనను మాక్స్ కేర్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వాస్తవాలకు ప్రతిరూపంగా ఉండాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిజం వాస్తవాలకు ప్రతి రూపంగా ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ 2025 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి ముందుండాలని అన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, కార్యదర్శి శరత్, ఉపాధ్యక్షుడు పోరిక సునీల్, ఐజేయు నాయకులు దాదుల కమిటీ చైర్మన్ జాలిగం శ్రీనివాస్, ఆవుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విమలాదేవికి మంత్రి కొండా సురేఖ నివాళి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: రంగశాయిపేటకు చెందిన మాజీ కార్పోరేటర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొలగొడ్డు సారయ్య సతీమణి బొలుగొడ్డు విమలాదేవి మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్‌రావు రంగశాయిపేటలోని వారి నివాసానికి వెళ్లి విమలాదేవి మృతదేహం వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం సారయ్య కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్లు క్రీడల పద్మ జనార్దన్, కత్తెరశాల వేణుగోపాల్, కాంగ్రెస్ అర్బన్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, సోషల్ మీడియా కన్వీనర్ సోమలక్ష్మి , డి

విజన్ అధ్యక్షుడు ఎలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బొలుగొడ్డు అనిల్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పోశాల మల్లికార్జున్, జింక రమేశ్, వనం వేణు, శంకేసి అనిల్, మజ్జిగ తిరుమల్, బండ ప్రవీణ్, వడ్డె శిరీష్, విసాగరం రమేశ్, బొల్లికొండ విజయలక్ష్మి , బక్కి కల్పన, వనం లావణ్య, చిట్ల హేమలత తదితరులు పాల్గొన్నారు.

10లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణతను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని కెజిబివి పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆయన పదో తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిక్షించి వారిలో ఆత్మవిశ్వాసం పెంచారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కలెక్టర్ విద్యార్థులతో భోజనం చేశారు. అదే మండల పరిధిలోగల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పర్యవేక్షించారు. రికార్డు రూంను తనిఖీ చేసి ధరణి

పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిసిడిఒ గౌసి యా బేగం, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఆర్ఐ రాజు, సంబంధిత సిబ్బంది,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మనందరి బాధ్యత

ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: రోడ్డు భద్రత మనందరి బాధ్యతని మహబూబాబాద్ జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు పురస్కరించుకుని జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ ఎస్‌పి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుంచి మాసోత్సవాలుగా నిర్వహిస్తోందన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల కారణంగా నష్టపోతున్న వారిలో 60 నుంచి70 శాతం యువతే ఉన్నారన్నారు. కాబట్టి రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్‌పి సూచించారు. జిల్లాను యాక్సిడెంట్స్ ఫ్రీగా మార్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి తిరుపతి రావు, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సరవయ్య, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ చంద్రమౌళి, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, బయ్యారం సిఐ రవి, సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, ఇన్స్‌పెక్టర్ శంకర్, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదు

ఎస్‌పి కిరణ్ ఖరే

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో ని ర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళలకు వ్యతిరేకం గా జరిగే నేరాలను అదుపుచేస్తూ, సత్వరమే స్పందించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నే రస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా

చూడాలని ఎస్‌పి పేర్కొన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు, కాటారం డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్‌పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రజాపక్షం / వరంగల్ : ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినం వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు ఎఎస్‌పి , ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేర స్థల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రౌడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది సమన్వయంతో పనిచేసి కొద్ది వరకు నేరాలను నియంత్రించగలిగామని, ఇదే స్ఫూర్తితో గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని మరింత మెరుగైన పనితీరు ప్రదర్శిద్దామని, బాధ్యాయుతంగా పనిచేయాలని, నేరాలను కట్టడి కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పని చేయాలని, మహిళలకు సంబందించే వచ్చే కేసుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని, మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా, రవీందర్, ఏ. ఎస్పీ చేతన్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

పారిశ్రామిక జిల్లాగా వరంగల్ పురోగతి

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: వరంగల్ పారిశ్రామిక జిల్లాగా ఎదుగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మమునూర్ ఎయిర్ పోర్ట్‌పై మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గుంటూరు పల్లె రైతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్‌ఫోర్ట్ వలన జిల్లా ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా వరంగల్లు పారిశ్రామిక జిల్లాగా ఎదుగుతుందన్నారు. ఈ సందర్భంగా రోడ్డు కనెక్టివిటీ కావలసిందిగా గుంటూరుపల్లి రైతులు కోరగా ఆ విషయంపై ఆర్‌అండ్‌బి ఈ ఇ జితేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులైన ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరావును పరిశీలించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఒ విజయలక్ష్మి , ఆర్‌డిఒ సత్యపాల్‌రెడ్డి సంబంధిత అధికారులు గుంటూరు పల్లె రైతులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం లారీ పట్టివేత

అప్పలరాజుపల్లి శ్రీరాజరాజేశ్వరి మిల్లులో అక్రమ నిల్వ

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అప్పలరాజుపల్లి రాజరాజేశ్వరి రైస్ మిల్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 430క్వింటాల రేషన్ బియ్యం సివిల్ సప్లయి అధికారులు పట్టుకున్నారు. సివిల్ సప్లియి ఓఎస్‌డి ప్రభాకర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అప్పలరాజుపల్లిలోని శ్రీరాజరాజేశ్వరి రైస్ మిల్లులో రేషన్ బియ్యం దందా కొనసాగుతోందని, లారీ ద్వారా బియ్యం ఎగుమతి అవుతున్నాయని హైదరాబాద్‌కు విశ్వసనీయ సమాచారం అందిందని, ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్‌ను అప్రమత్తం చేసి వెంటనే అర్ధరాత్రి అప్పలరాజుపల్లి మిల్లుకు చేరుకోవడంతో మిల్లులో లారీలోడ్‌తో పాటు పిడిఎఫ్ బియ్యం లభించినట్లు తెలిపారు. ఈ విషయం డిఎస్‌ఓ విచారణ జరుపుతుండగానే గూడూరు ప్రాంతానికిచెందిన ఇద్దరు వ్యక్తులు రెండు టివిఎస్ మోపెడ్లపై 140, 150 కిలోల రేషన్ బియ్యం మిల్లుకు తెచ్చారన్నారు. వారిని విచారించగాతాము ప్రజల నుంచి రూ.10కి కిలో చొప్పున రేషన్ బియ్యం కొని మిల్లుకు తెచ్చి రూ.16కి అమ్ముతున్నట్లు చెప్పారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని వాహనాలను పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. అ

నంతరం మంగళవారం ఉదయం తాము హైదరాబాద్ నుంచి ఇక్కడికి చేరుకుని విచారణ జరపగా రాజరాజేవ్వరి మిల్లు గతంలోనే సీజ్‌చేయడం వల్ల మిల్లులో ఎలాంటి కార్యకలాపాలు లేకుండా బియ్యం లభించడంతో పూర్తి విచారణ చేపట్టామని ఆయన చెప్పారు. ప్రాథమికంగా తమకు అందిన సమాచారం మేరకు వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం శివరామ్ రైస్ ఇండ్రస్ట్రీస్‌కు రాజరాజేశ్వరి మిల్లు నుండి రేషన్ బియ్యం రీసైక్లింగ్‌జరుగుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. లారీలో లోడ్ చేసిన 430క్వింటాల బియ్యం స్వాధీనం చేసుకుని ఈ రేషన్ బియ్యం నిల్వ అక్రమ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఓఎస్‌డి వివరించారు.

మినీ ట్యాంక్‌బండ్‌గా అందోల్ చెరువుకట్ట

మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీని జిల్లాలోనే తలమానికంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవార అందోల్ జోగిపేట మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోల్ మున్సిపల్ పరిధిలోని అందోల్ జోగిపేట పట్టణాల అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకురానున్నట్లు మంత్రి ప్రకటించారు. అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి బోటింగ్ సౌకర్యం, ఇతర వినోద కార్యక్రమాల కల్పనకు ఏర్పాట్ల చేయనున్నట్లు తెలిపారు. అందోల్ చెరువు కట్టపై పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని పర్యాటన శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. అందోల్ ట్యాంక్ బండ్ పర్యటకుల కోసం బోటింగ్ సౌకర్యం, రిస్టారెంట్ ఏర్పాటు, ట్యాంక్‌బండ్ బ్యూటిఫికేషన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణంపై అధికారులతో మంత్రి చర్చించారు. పట్టణంలో నిర్మిస్తున్న ఆధునిక లైబ్రరీ, మున్సిపల్ కార్యాలయం పనుల పురోగతిపై చర్చించారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో ఉన్న గాంధీ పార్క్ ఆధునీకరణ పనులు పూర్తయ్యేలా చూడాలని, దీనికి రూ.30 కోట్ల 20 లక్షల రూపాయాలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై మంత్రి చర్చించారు. మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం అందోల్ చెరువు కట్టను పరిశీలించారు. అందోల్‌లో నిర్మిస్తున్న ప్రతిపాదిత ఏం ఫార్మసీ కళాశాల ఇతర విద్యసంస్థల ఏర్పాటుకు స్థలాన్ని స్థానిక ఆర్డీఓ రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్య సంస్థల ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ బ్యాంకును సమకూర్చాలని మంత్రి రెవెన్యూ అధికారులను సూచించారు. కార్యక్రమంలో అందోల్ ఆర్డీఓ పాండు నాయక్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తిరుపతి కుమార్ అందోల్ జోగిపేట, మున్సిపల్ కమీషనర్ తిరుపతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హక్కుల కోసమే యువత పోరాటం

ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్

ప్రజాపక్షం/బెల్లంపల్లి : యువత హక్కుల కోసమే ఎఐవైఎఫ్ పోరాటం చేస్తుందని సమాఖ్య జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో 2025 నూతన క్యాలెండర్ ను ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ యువత విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా పోరాడి సాధించుకోవాలని, పోరాడకుండా ఏ హక్కులను ఇంతవరకు సాధించుకున్న సందర్భం లేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి సత్యం, కార్యవర్గ సభ్యులు రవీందర్, నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి : ఎఐటియుసి

ప్రజాపక్షం/బాన్సువాడ : బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ శానిటేషన్ పేషంట్ కేర్ కార్మికులకు నాలుగు నెలల బకాయి వేతనాలను చెల్లించాలని కోరుతూ మంగళవారం ఎఐటియుసి ఆద్వర్యంలో మాతా శిశు ఆసుపత్రి ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ కార్మికులకు సకాలంలో వేతనాలు అందక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికులకు పని ఒత్తిడి తగ్గించి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు దశరథ్, రేణుక, సురేఖ, కమర్ అలీ, జైలొసింగ్, సంగీత, గంగారాం, సుశీల, కాశీరాం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో పీహెచ్‌సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని వైద్య విభాగాలను ఆయన పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

భావితరాలకు గిరిజన సంస్కృతి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ప్రజాపక్షం/కెరమెరి: ఆదివాసుల సంస్కృతిని కాపాడుకోవాలని, భావితరాలకు గిరిజన సంస్కృతిని అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద కరంజీవాడ గ్రామంలో పుష్య మాస అమావాస్య సందర్భంగా ఆసిఫాబాద్ మాజీ ఎంఎల్ఎ ఆత్రం సక్కుతో కలసి నాగోబా ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఎంఎల్ఎ బొజ్జు, మాజీ ఎంఎల్ఎ ఆత్రం సక్కును సంప్రదాయ డోలు వాయిద్యాల నడుమస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఇతరుల కంటే భిన్నంగా ఉంటాయని, ప్రకృతినే దైవంగా భావించి పూజలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారమని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి సంప్రదాయాలను మరిచి, కొత్త సంస్కృతి అవలంబించడం సరైనది కాదని, ఆదివాసీ ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, మార్లవాయి సర్మెడి జుగ్నాక్ దేవురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రం షేక్, గ్రామ పటేల్ కుమ్ర భీంరావు, పెద్దలు మెస్రం అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే లక్ష్మి

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని ఎంఎల్ఎ కోవ లక్ష్మి అన్నారు. మాజీ జెడ్పిటిసి, ఎంపిపిలు అరిగెల నాగేశ్వరరావు, మల్లికార్జున యాదవ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ఎంపిపి కప్ క్రీడా పోటీలను ఎంఎల్ఎ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. సొంతగా క్రీడలు నిర్వహించడంతో అరిగెల బ్రదర్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధం శ్రీనివాస్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ బాబు, ఎంఇఒ సుభాష్, గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి, నాయకులు ప్రహ్లాద, శ్రీనివాస్, ప్రసాద్ గౌడ్, ముషీర్, బలరాం, మల్లేష్, పెంటయ్య, నిసార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సుభాష్, హేమంత్, సదాశివ్, ఉషన్న, తుకారం వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా

చదివితే రాణిస్తారు

ప్రేరణ,శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ, బీసీ వసతి గృహల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ, శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవితే రాణిస్తారన్నారు. పదవ తరగతి విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. పరీక్షలకు రానున్న రెండు నెలలు కీలకమని, సమయం వృధా చేయకుండ మీ కలలను నిజం చేసుకోవడానికి కృషి చేయాలనీ కోరారు. ఇప్పటికే సిలబస్ పూర్తయినందున ప్రత్యేక తరగతులకు వందశాతం విద్యార్థులు హాజరు కావాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీకు అండగా ఉంటారని, చదువులో క్రమశిక్షణను పాటిస్తూ నిబద్ధతతో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని మానసిక శక్తిని కాపాడుకోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ప్రోత్సాహకాలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్‌గౌడ్, వార్డెన్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని కట్టడాలపై చర్యలు

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో అనుమతి లేని కట్టడాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావులతో కలిసి అనుమతి లేని గృహ, వాణిజ్య నిర్మాణాలపై పోలీస్, ఫైర్, రెవెన్యూ, రోడ్లుభవనాలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో సరైన అనుమతులు లేకుండా భవనాలు నిర్మించడంపై అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులు వారి రిజిస్టర్లలో వివరాలు నమోదు చేసుకొని, ఆ నిర్మాణాలపై తీసుకున్న చర్యల గురించి నివేదికలు సమర్పించాలని తెలిపారు. బహుళ అంతస్తులు, వాణిజ్యపరమైన భవనాలు, అపార్ట్మెంట్ల యజమానులు నిర్మాణ పనులు ప్రారంభించడానికి ముందే అవసరమైన అనుమతులు పొంది ఉండాలని, సరైన అనుమతి పొందిన తరువాత మాత్రమే పనులు ప్రారంభించాలని, నిర్మాణ సమయంలో అన్ని ప్రభుత్వ నియమాలు, రక్షణ పరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేని వెంచర్లు, లే అవుట్ల విషయమై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని, అనుమతులు కొరకు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, రోడ్లు భవనాల అధికారి సురేష్, పంచాయితీ రాజ్ ఇఇ ప్రభాకర్, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

రహదారి భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి రామచందర్ అధ్యక్షతన రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎఎస్‌పి ప్రభాకర్‌రావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ఒక్కోసారి అది పెద్ద ప్రమాదాన్ని తీసుకువస్తుందని దీనితో కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళ్యాణి, డిసిఆర్‌బి డిఎస్‌పి కరుణాకర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి, జిల్లా ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారి సజీవన్, స్థానిక సిఐ రవీందర్, కళాశాల ప్రిన్సిపల్ రాందాస్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మెదక్ ఎంపి రఘునందన్ రావు

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని మెదక్ ఎంపి రఘునందన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం, డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పాతపెన్షన్ విధానం అమలు కోసం, ఆదాయపు పన్ను పరిమితి పెంపు కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో గళం విప్పి నా వంతు ప్రయత్నిస్తానన్నారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఉద్యోగుల చేయుతతోనే జిల్లా అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో టీఎన్జీవో కీలక పాత్ర పోషించిందని గత ప్రభుత్వంలో ఉద్యోగులకు అన్నిరకాల న్యాయం జరుగుతుం దన్నారు. శాసనమండలి సభ్యులు శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి అందజేసిందన్నారు. టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే కాకుండా ప్రజల ఆశయాల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ , జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, పూర్వపు మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నూతన మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫణి రాజ్, ఫజలుద్దీన్, ఎంకెటి అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు, పోతురాజు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు మరియా, సతీష్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

'మెనూ' పాటించాల్సిందే

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

ప్రజాపక్షం /నందిపేట్ : నందిపేట్ మండలంలోని నూత్‌పల్లి, తొండాకూర్ గ్రామాలలోప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూత్‌పల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులాన్ని సందర్శించి విద్యార్తుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. బియ్యం నాసిరకంగా ఉండడం, బస్తాలకు ట్యాగ్‌లు లేకుండా చిరిగిపోయి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టోర్‌రూంలో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యాబోదన తీరును గమనించారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సిలబస్ పూర్తిచేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్తానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనికీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిపేట్ తహసీల్దార్ ఆనంద్, ఎంపిఒ లక్ష్మి ప్రసాద్ తదితరులున్నారు.

వసంత పంచమి ఏర్పాట్లపై చర్చ

జిల్లా ఇంచార్జి మంత్రితో ఎమ్మెల్యే సమావేశం

ప్రజాపక్షం/బైంసా: జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో హైదరాబాదులో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కలిశారు.బాసర వసంత పంచమి ఏర్పాట్లపై చర్చించారు.తక్షణమే రెగ్యులర్ ఈవో ను నియమించాలని కోరారు.గతం కంటే పెద్ద మొత్తంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూండా ఏర్పాట్లు చేయాలన్నారు.వసంత పంచమికి రావాలని మంత్రిని ఆహ్వానించారు.అదేవిధంగా ప్రభుత్వం బాసర ఆలయ పునర్నిర్మాణానికి వెచ్చించిన 42 కోట్ల నిధులకు సంబంధించిన పనులను ప్రారంభించాలన్నారు.నియోజకవర్గంలో పలు సమస్యలపై ఎమ్మెల్యే పటేల్ సమావేశమై మంత్రితో చర్చించారు.

31 ఛలో..కార్మిక భవన్

వీరబోయిన సత్యనారాయణ ముదిరాజ్

ప్రజాపక్షం/మనోహరాబాద్ : నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జనవరి 31న కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు కార్మికులంతా ఏకమై కదలి రావాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం పిలుపునిచ్చారు. మనోహరాబాద్ మండల నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వీరబోయిన సత్యనారాయణ ముదిరాజ్ కార్మిక సంఘం సభ్యులతో కలిసి మంగళవారం మండలంలోని కళ్ళకల్ గ్రామ హనుమాన్ దేవాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. చలో హైదరాబాద్ కార్మిక భవన్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పమాదవశాత్తు కార్మికుడు మరణించిన వారికి 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, అదే విధంగా ప్రతీ కార్మికునికి 55 సంవత్సరాలకే పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. భవనాల నిర్మాణ కార్మికుల కార్డు శాశ్వత కాలం పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలి కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఏషం వెంకటేష్ యాదవ్, కటికే కిషన్, వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి శ్రీనివాస్, కార్యదర్శి కర్రి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి నిరంజన్, కోశాధికారి ఎర్ర శ్రీనివాస్, సభ్యులు శ్రీరామ్ రెడ్డి, అంజద్, బిక్షపతి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాల నివారణ

ఎస్‌పి చెన్నూరి రూపేష్

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో మంగళవారం జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్‌కన్వెషన్నెన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టి అవగాహన కార్యక్రమానికి ఎస్‌పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ రూల్స్‌పై జహీరాబాద్ పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి, విద్యార్థులతో ఎస్‌పి చెన్నూరి రూపేష్ రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా డ్రైవిగ్ లైసెన్స్ తీసుకోవాలని, సూ చించారు. మైనర్లు వాహనం నడిపితే వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామన్నారు. నిర్లక్ష్యాల కారణం గానే పలువురు రోడ్డు ప్రమాదాల భారిన పడుతున్నార ని, ఒక కుటుంబ యజమాని కోల్పోతే ఆకుటుంబ ఇ బ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందన్నారు. మోటర్‌సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. మితిమీరిన వేగం ప్రాణాల మీదికి తెస్తుందని గుర్తించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదన్నారు. ప్రతివిద్యార్థి ట్రాఫిక్ నిబందనలు తెలుసుకొని మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం గురించి మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. సరదాలకు పోయి వ్యసనంగా మారే అవకాశ ఉందని మాదక ద్రవ్యాల వినియోగంలో జీవితాలు చిత్తు అవుతాయని గుర్తుంచాలన్నారు. మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ వారి ఆశ వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. సైబర్‌నేరాల గురించి మాట్లాడు తూ అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దన్నారు. మల్టీ లెవెల్ మార్కెంటింగ్, ఇన్వెస్ట్మెంట్ ప్రాడ్స్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి ఆ తరువాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబందిత పోలీసుస్టేషన్లో సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల యువత అవగాహన కలిగి ఉండి తమ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే గోల్డెన్ అవర్ 48 గంటలలోపు 1930 కు కాల్ చేసి ఎన్‌సిఆర్‌బి పోర్టలో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ రామ్‌మోహన్‌రెడ్డి, జహీరాబాద్, టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, ఎస్ఐలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడ

రప్పాడించిన వరుణ్ చక్రవర్తి..

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చరిత్ర సృష్టించాడు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌ల్లో 10 అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన తొలి భార త బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టీ20లో వరుణ్ చక్రవర్తి (5/24) ఐదు వికెట్ల ఘనతను అందుకోవడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. తొలి టీ20 లో 3 వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి రెండో టీ20లో 2 వికెట్లు పడగొట్టాడు.

సౌతాఫ్రికా పర్యటనలోనూ 4 టీ20ల్లో 12 వికెట్లు తీసుకున్నాడు. ఈ జాబి తాలో వరుణ్ చక్రవర్తి తర్వాత అశ్విన్, రవి బిష్ణోయ్ ఉన్నారు. శ్రీలంకతో 2016లో అశ్విన్ 9 వికెట్లు తీయగా.. రవి బిష్ణోయ్ 2023లో ఐర్లాండ్‌తో సిరీస్‌లో 9 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లోనూ వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. దాంతో అంతర్జాతీయ టీ20ల్లో రెండు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న మూడో భారత బౌలర్‌గా నిలిచాడు. వరుణ్ చక్రవర్తి కన్నా ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఫీట్ సాధించారు. యుజ్వేంద్ర చాహల్, దీపక్ చాహర్ చెరో సారి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 171 పరుగులు చేసింది. బెన్ డకెట్(28 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. లియామ్ లివింగ్‌స్టోన్(24 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 43) ధాటిగా ఆడాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తితో పాటు హార్దిక్ పాండ్యా(2/24) రెండు వికెట్లు పడగొట్టాడు. రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు.

చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ..
భారత్ ఘన విజయం!

అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్ 2025లో భారత జట్టు జోరు కొనసాగుతోంది. సూపర్ సిక్స్‌లో భాగంగా స్కాంట్లాండ్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 150 పరుగుల తేడాతో ఘన విజయాన్నందుకుంది. తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష(59 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్స్‌లతో 110 నాటౌట్) అజేయ శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. బ్యాటింగ్‌లో శతక్కొట్టిన త్రిష.. బౌలింగ్‌లోనూ మూడు వికెట్లు పడగొట్టింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోర్ చేసింది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమలిని(42 బంతుల్లో 9 ఫోర్లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. సనికా చాల్కే(20 బంతుల్లో 5 ఫోర్లతో 29 నాటౌట్) మెరుపులు మెరిపించింది. అనంతరం స్కాట్లాండ 14 ఓవర్లలో 58 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు పిప్పా(12), వాల్‌సింగమ్(12), పిప్పా స్పైల్(11) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్లు చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు.

ధోనీ రికార్డ్ బ్రేక్ చేసిన
దినేశ్ కార్తీక్.. !

టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ వికెట్ కీపర్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డ్‌ను దినేశ్ కార్తీక్ అధిగమించాడు. ఐపీఎల్ 2024 సీజన్ అనంతరం దినేశ్ కార్తీక్ అన్ని రకాల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే సౌతాఫ్రికా 20 లీగ్‌లో అతన్ని పార్ల్ రాయల్స్ కొనుగోలు చేయడంతో ఆ టోర్నీ ఆడుతున్నాడు. సౌతాఫ్రికా 20 ,2025 సీజన్‌లో పార్ల్ రాయల్స్ ప్రధాన వికెట్ కీపర్‌గా దినేశ్ కార్తీక్ బరిలోకి దిగాడు. దాంతో ఐపీఎల్ తర్వాత మేజర్ ఫ్రాంచైజీ టీ20 లీగ్‌లో భాగమైన భారత ప్లేయర్‌గా దినేశ్ కార్తీక్ నిలిచాడు.డర్బన్ సూపర్ జెయింట్స్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో దినేశ్ కార్తీక్ 15 బంతుల్లో 21 పరుగులు చేసి ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ఇన్నింగ్స్‌తోనే దినేశ్ కార్తీక్.. ధోనీ రికార్డ్‌ను అధిగమించాడు. ఇప్పటి వరకు దినేశ్ కార్తీక్ 409 టీ20 మ్యాచ్‌ల్లో 7451 పరుగులు చేశాడు. ధోనీ 391 టీ20ల్లో 7432 రన్స్ కొట్టాడు. సౌతాఫ్రికా20 లీగ్ ముందు ఈ రికార్డ్‌ను అధిగమించేందుకు దినేశ్ కార్తీక్‌కు 26 పరుగులు అవసరమవ్వగా.. అతను గత 8 మ్యాచ్‌ల్లో ఐదు సార్లు మాత్రమే బ్యాటింగ్ చేశాడు. గత 4 ఇన్నింగ్స్‌ల్లో అతను 19 పరుగులే నమోదు చేశాడు.

రీల్

సూపర్‌హీరోగా సూర్య?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ఇపుడు సాలిడ్ లైనప్ తో సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్ గా వచ్చిన కంగువా సినిమా డిజప్పాయింట్ చేసింది కానీ ఈ తర్వాత దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తో చేస్తున్న సాలిడ ప్రాజెక్ట్ రెట్రో పై భారీ హైప్ ఇపుడు నెలకొంది. ఇక ఈ చిత్రం తర్వాత మరిన్ని సినిమాలు ఉండగా వాటిలో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కి సూర్య ఓకే చెప్పినట్టుగా తెలుస్తుంది. మరి అది కూడా తాను ఒక సూపర్ హీరో సబ్జెక్టుకి ఓకే చెప్పినట్టుగా టాక్. భమన ఇండియన్ సినిమా దగ్గర ఉన్న అతి తక్కువ సూపర్ హీరో చిత్రాల్లో మళయాళ సినిమా నుంచి వచ్చిన ఫైనెస్ట్ సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళి కూడా ఒకటి. ఈ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అలాగే ప్రముఖ నటుడు బాసిల్ జోసెఫ్ తో ఓకే అయ్యినట్టుగా తెలుస్తుంది. మరి ప్రస్తుతం పలు రూమర్స్ ఇది కూడా సూపర్ హీరో సబ్జెక్టు అన్నట్టుగా టాక్ నడుస్తుంది కానీ ఇందులో ఎంతమేర నిజం ఉంది అనేది తెలియాల్సి ఉంది.

నీల్ సినిమాలో తారక్ పాత్ర ఏంటి?

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన రీసెంట్ హిట్ దేవర తర్వాత భారీ పాన్ ఇండియా సినిమా వార్ 2 లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా కాకుండా మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సినిమాపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రం కోసం అభిమానులు ఓ రేంజ్ లో ఎదురు చూస్తుండగా ఈ చిత్రంలో తారక్ రోల్ పై ఇంట్రెస్టింగ్ టాక్ వినిపిస్తుంది. దీనితో తారక్ పాత్ర ఈ సినిమాలో గ్రే షేడ్ లో ఉంటుందని తెలుస్తుంది. ఒక కనికరం లేని మొరటు హీరోగా తాను కనిపిస్తాడట. దీనితో సినిమాలో మాత్రం ఓ రేంజ్ లో తాను కనిపించనున్నాడని చెప్పాలి. ఇక ఈ చిత్రం షూటింగ్ మొదలు కావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ అలాగే ఎన్టీఆర్ ఆర్ట్స్ వారు భారీ బడ్జెట్ తో గ్రాండ లెవెల్లో నిర్మాణం వహిస్తున్నారు.

ఆద్యకు సలార్ విషెస్..

కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన పూర్తి మాస్ యాక్షన్ మూవీ 'సలార్' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విజయాన్ని అందుకుందో మనం చూశాం. మాస్ ఆడియెన్స్, యాక్షన్ లవర్స్‌కు ఫుల్ ట్రీట్ ఇస్తూ ఈ మూవీ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లకు అభిమానులు ఫిదా అయ్యారు. ఈ సినిమాలో అందాల భామ శ్రుతి హాసన్ హీరోయిన్‌గా నటించింది. తొలి భాగంలో ఆమె పాత్ర చుట్టూ కథ సాగుతుంది. ఇక ప్రేక్షకులందరూ 'సలార్ 2' మూవీ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆసక్తిగా చూస్తున్నారు. కాగా, జనవరి 28 పుట్టినరోజు సందర్భంగా శ్రుతి హాసన్‌కు సలార్ మేకర్స్ తాజాగా విషెస్ అందజేశారు. సలార్ చిత్రంలో ఆమె చేసిన ఆద్య పాత్రకు సంబంధించి ఓ పోస్టర్‌తో వారు ఈ విషెస్ అందజేశారు. ఆద్యకు బర్త్ డే విషెస్ చెప్పిన సలార్ టీమ్.. ఆమెను తిరిగి సెట్స్‌లో చూడాలని ఆతృతగా చూస్తున్నట్లు.. ఆమె త్వరగా రావాలంటూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇక సలార్2 చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు ఎప్పుడెప్పుడు తీసుకొస్తారా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : పర్యాటక పాలసీతీసుకు వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం పొద్దుటూరులో ఏర్పాటుచేసిప్రపంచస్థాయి ఎకో ఫ్రండ్లీ ఎక్స్రియం పార్కును సిఎం రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రముఖ సినీనటుడు చిరంజీవి,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెంపుల్, హెల్త్, ఎకో టూరిజం ఏర్పాటుతో రాష్ట్ర ఆదాయం పెంచడంతోపాటు గుర్తింపు గౌరవం పెరుగుతుందన్నారు. పరిశ్రమల స్థాపనతో రాష్ట్రానికి ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పెండ్లిలు చేయడానికి, అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి.మందిరాల దర్శనాల కోసంతమిళనాడు,ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం.అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు.ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం.పర్యాటక పాలసీతీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు.ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్ ను అభివృద్ధి చేస్తాన్నారు.వికారాబాద్ అనంతగిరి ప్రాణాంతకమైన కుష్టు వ్యాధిని నయం చేసే రుగ్మత మొక్కలతో కలిగిన వాతావరణం ఉందన్నారు.తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది.మొక్కలు నాటి సంరక్షించే విధానంలో మార్పులు తీసుకురావాలని చూస్తున్నామని... అందుకు చిన్న చిన్న మొక్కలను నాటడం తో వాటిని పెద్ద చేయడంలో కొన్ని మొక్కలు చనిపోతున్నాయని, అందుకు భిన్నంగా రెండు,మూడు సంవత్సరాల వయసు కలిగిన చెట్ల ను నాటినట్లయితే చనిపోయేటి శాతం తక్కువగా ఉంటుందని, ఆ విధంగా చట్టం పెంచే దాంట్లో మార్పు తీసుకొస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఎకో టూరిజం ఎక్స్ ప్రీమియంలో పార్క్ రామ్ దేవ్ 85 దేశాల నుంచి 25 వేల జాతు వృక్షాలు, చెట్లను దిగుమతి చేయడాన్ని ఆయన అభినందించారు.అనంతరం చిరంజీవి మాట్లాడుతూ పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు.మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. హైదరాబాద్ లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం.ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళా కారుడిగాక నిపించారు అని చిరంజీవి కొనియాడారు. ఈ సందర్భంగా వనజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్య దంపతులను,తన సోం త భూమి 70 ఎకరాలు స్థలాన్ని అటవీగా మార్చిన దుచ్చెర్ల సత్యనారాయణ లను సిఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించి,మేమంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి లు సిఎం రమేష్,అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు కాలే యాదయ్య,మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యూబాను టెర్రరిస్ట్ జాబితాను నుంచి తొలగించాలి

ఐప్సో సమన్వయ కార్యదర్శి కెవిఎల్ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : అమెరికా ప్రభుత్వం క్యూబాను టెర్రరిస్ట్ దేశాల జాబితా నుండి తక్షణమే తొలగించాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) రాష్ట్ర సమన్వయ కార్యదర్శి కెవిఎల్ డిమాండ్ చేశారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట్‌లోని ఎస్‌పిఆర్ కళాశాలలో 'ప్రపంచ శాంతి విద్యార్థుల పాత్ర' అనే అంశంపై సెమినార్ జరిగింది. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా కార్యదర్శి డి.జి నరేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా విచ్చేసిన కెవిఎల్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య ఒకవైపు యుద్ధం జరుతోందని, మరోవైపు పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకపక్ష దాడి జరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ క్యూబా దేశంపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని, టెర్రరిస్ట్ దేశాల జాబితా నుండి తొలగించాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయస్థాయిలోపోరాటం కొనసాగిస్తోందన్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు జోబైడెన్ క్యూబాను టెర్రరిస్ట్ దేశాల జాబితా నుండి తొలగించినప్పటికీ, దురుద్దేశపూర్వకంగా కొత్త అధ్యక్షులు ట్రంప్ మళ్లీ క్యూబాకు వ్యతిరేకంగా ఈ చర్యలను తీసుకోవడాన్ని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ప్రపంచంలో యుద్ధం, తీవ్రవాదం, టెర్రరిజం, హింసావాదం, మతోన్మాదం, ఆయుధ పోటీ చాలా ప్రమాదకరమైనవని కెవిఎల్ అన్నారు. యుద్ధాల మూలంగా వేలాదిమంది ప్రాణాలను కోల్పోవడమే కాకుండా అపారఆస్తి నష్టం చోటు చేసుకుంటున్నదని ఆయన తీవ్రఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి సంపద, పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, కర్మాగారాలు యుద్ధాలవల్ల దెబ్బ తినడమే కాకుండా ప్రపంచ నాగరికత సంస్కృతులు దాడికి గురవుతున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా శాంతి సంఘీభావ సంఘం జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశమంతటా పోరాటాలు నిర్వహిస్తున్నారని కెవిఎల్ తెలిపారు. మేడ్చల్ జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ప్రపంచ శాంతి సంఘీభావ సంఘానికి అనుబంధంగా ఉందని తెలియజేశారు. ఈ సంఘం ద్వారా సమాజంలో శాంతి స్థాపనకు కృషి జరుగుతోందన్నారు. ఐప్సో మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి.నరేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు శాంతియుతమైన పరిస్థితులు ఉండాలని, విద్యార్థుల మధ్య స్నేహభావం, సమన్వయం ఉండాలని, మాదకద్రవ్యాలు, మత్తు తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. రంగారెడ్డి జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి పోలగాని రవికిషోర్ మాట్లాడుతూ ఎఐపిఎస్ఓ జాతీయ అంతర్జాతీయ సమస్యలపై పోరాడిందన్నారు.ఈకార్యక్రమానికి ముందుగా వక్తలు మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిఎల్ రచించిన 'శాంతి ఉద్యమ పుస్తకాలను' విద్యార్థులకు బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతోపాటు కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీలంక నేవీ కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

మత్స్యకారులపైకి నౌకాదళం కాల్పులు జరిపింది. దీంతో ఐదుగురికి గాయాలయ్యాయి. మత్స్యకారులందరినీ అరెస్టు చేయడమే కాకుండా వారు వినియోగించిన ఓడను సీజ్ చేశారు. గాయపడిన ఐదుగురిలో పలువురు పుదుచ్చేరిలోని కరైకల్ వాస్తవ్యులు కాగా, మిగతావారు తమిళనాడుకు చెందినవారని అధికారులు తెలిపారు. ఐదుగురు మత్స్యకారులకు జాఫ్నాలోని ఒక బోధనాస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉందన్నారు. జాఫ్నాలోని భారత రాయబార కార్యాలయం అధికారులు ఆస్పత్రికి వెళ్లారు. భారతీయ మత్స్యకారులకు అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ఆ మత్స్యకారులకు, వారి కుటుంబాలకు అన్ని రకాల సాయం చేస్తామని తెలిపారు.

విదేశాంగ మంత్రికి పుదుచ్చేరి సీఎం లేఖ

శ్రీలంక నౌకాదళం అరెస్టు చేసిన భారత మత్స్యకారులను విడుదల చేయించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు పుదుచ్చేరి సిఎం ఎన్.రంగస్వామి లేఖ రాశారు. అరెస్టయిన మత్స్యకారుల్లో ఆరుగురు పుదుచ్చేరిలోని కరైకల్ వాస్తవ్యులని, ఏడుగురు తమిళనాడుకు చెందిన వారని లేఖలో ప్రస్తావించారు. ఈ వివరాలను పుదుచ్చేరి సీఎం కార్యాలయంలో ఓ ప్రకటనలో వెల్లడించింది.

రంగంలోకి భారత విదేశాంగ శాఖ

ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీలోని శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్‌కు భారత విదేశాంగ శాఖ సమన్లు పంపింది. 'భారత మత్స్యకారులపైకి సైనిక శక్తిని ప్రయోగించడం అనేది ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. మత్స్యకారులకు సంబంధించిన అంశాన్ని మానవీయ కోణంలోనే చూడాలి. వాళ్లు కేవలం జీవనోపాధి కోసమే సముద్రంలోకి వస్తారని మనం గుర్తుంచుకోవాలి' అని శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్కు ఎంఇఎ సూచించింది. కొలంబోలోని భారత హైకమిషన్ కూడా ఈ అంశంపై శ్రీలంక విదేశాంగ శాఖకు తన నిరసనను తెలియజేసింది.

భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

మూల సూత్రధారి అని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీకే ఓటు వెయ్యాలని, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని తమ పార్టీకే కట్టబెట్టాలని ఆయన ప్రజలను కోరారు. అవినీతి చర్యలకు పాల్పడి పత్‌పర్‌గంజ్ నియోజకవర్గం నుండి పారిపోయిన సిసోడియా స్థానంలో తమ పార్టీ అభ్యర్థి అనిల్ చౌధురిని గెలిపించాలని ప్రజలను కోరారు. కొత్త తరహా రాజకీయాలు ప్రారంభిస్తాననీ, కొత్త తరం రాజకీయాలకు ఊపిరిపోస్తానని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారనీ, కానీ ఆయన ఇప్పుడు ''షీష్ మహల్''లో జీవిస్తున్నారనీ అన్నారు. పేద ప్రజలకు అవసరమైనప్పుడు కేజ్రీవాల్ అందుబాటులో లేకుండాపోయారనీ, 2020 ఫిబ్రవరిలో ఢిల్లీలో హింసాకాండ జరిగినప్పుడు ఆయన ఎక్కడున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా బిజెపి పాలనను తీవ్రంగా విమర్శిస్తూ, రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా సమూలంగా మార్చేసే ఉద్దేశంతోనే 400 లోక్‌సభ స్థానాల్లో గెలిపించాలని సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రచారం చేసిందని విమర్శించారు. కొద్ది రోజుల క్రితం ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ రాజ్యాంగంపై చేసిన విమర్శలను ఆయన మరోసారి ప్రస్తావించారు. మోదీజీ అధికారంలోకి వచ్చిన తర్వాతే భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని మోహన్ భగవత్ చెప్పడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. 1947లో భారతదేశానికి వచ్చిన స్వాతంత్ర్యాన్ని భగవత్ అవమానించారని, ఆ విధంగా ఆయన భారత రాజ్యాంగాన్ని కించపరచారన్నారు. ఒక చేత్తో భారత రాజ్యాంగ ప్రతిని పుచ్చుకుని బహిరంగ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయోధ్యలో రామాలయాన్ని నిర్మించామని చెప్పుకుంటున్నారనీ, అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం భారత్‌కు వచ్చిందని వారు వాదిస్తున్నారని, కానీ రామాలయంలోకి ఆనాడు ఒక్క పేదవాడిని కూడా లోనికి ప్రవేశించనీయలేదని విమర్శించారు. రామాలయ ప్రారంభోత్సవానికి మోదీ వచ్చినప్పుడు దేశ గిరిజన రాష్ట్రపతిని అక్కడికి అనుమతించలేదనీ, అదేవిధంగా కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి కూడా రాష్ట్రపతిని అనుమతించలేదని, ఆమెను పిలవలేదని రాహుల్‌గాంధీ విమర్శించారు. దేశంలో బిజెపి–ఆర్ఎస్ఎస్ సిద్ధాంతానికీ, కాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తున్న లౌకిక బహుజన సిద్ధాంతానికి మధ్య ఈనాడు దేశంలో పెద్ద యుద్ధం జరుగుతోందని అన్నారు. ద్వేషంతో నిండిపోయిన భారతదేశాన్ని మనం కోరుకోవడంలేదని, ప్రేమాభిమానాలతో నిండిన భారతదేశాన్ని మనం కోరుకుంటున్నామని అన్నారు. దేశం ఈనాడు భయం, ద్వేషంతో నిండిపోయిందనీ, అలాంటి దేశబూన్ని మనం కోరుకోవడంలేదన్నారు. ''ద్వేషాన్ని ప్రతిఘటించేందుకు దేశంలో ప్రేమను వ్యాప్తిచేయాలి'' అని కోరారు. లక్షలకోట్లు సంపాదించిన సంపన్నులతో భారతదేశాన్ని నడిపించాలని మోదీ కోరుకుంటున్నారనీ, కానీ అదేసమయంలో భారత రాజ్యాంగం సమానత్వాన్ని బోధిస్తోందని, ఆ సమానత్వం ఎక్కడా కనిపించడంలేదని విమర్శించారు. దేశంలో పేదల నుండి డబ్బు గుంజుకుని సంపన్నులకు కట్టబెట్టేందుకే బిజెపి కృషి చేస్తోందన్నారు. దేశంలో ఉన్న 500 అగ్రశ్రేణి కంపెనీ యజమానులలో ఒక్క దళిత, గిరిజన, వెనుబడిన తరగతులకు చెందినవారు లేరనీ, దేశ బడ్జెట్ రూపకల్పనలో, కేటాయింపులలో కూడా ప్రభుత్వ యంత్రాంగంలో దళిత, గిరిజన,వెనుకబడిన తరగతులకు చెందిన ఉన్నతాధికారుల పాత్ర లేదని అన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న డిమాండ్‌కు స్పందించకుండా మోదీ మౌనం పాటిస్తున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు.

''ఎఐఎస్ఎఫ్ -2025''డైరీని ఆవిష్కరించిన ఆకునూరి మురళి

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్ ఎఐఎస్ఎఫ్ పోరాడాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సూచించారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన ''ఎఐఎస్ఎఫ్ 2025'' డైరీని హైదరాబాద్‌లోని విద్యా కమిషన్ కార్యాలయంలో ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యారంగంలోని పలు సమస్యలపై ఎఐఎస్ఎఫ్ నాయకులతో ఆకునూరి మురళి చర్చించారు. విద్యారంగం బలోపేతానికి పలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్ .విశ్వేశ్వర్ రావు, చారకొండ వెంకటేష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్టలక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బానోత్ రఘురాం,గ్యార క్రాంతి, గ్యార నరేష్,రెహమాన్, కాసోజు నాగజ్యోతి,రాజు,లెనిన్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com